

పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుని నైతిక బాధ్యత

జిల్లా జడ్జి శివకుమార్



2లో



కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 6, జూన్ 2026 16 పేజీలు

ప్రభాతవార్త, జగిత్యాల బ్యూరో : పెరుగుతున్న ధరలను నియంత్రించే నాధుడే కరువయ్యారు. ఏ ధరలు పెరిగిన చివరికి భారం ప్రజలపై పడక తప్పదు. ధరలు పెరుగుతుంటే ఎందుకని మౌనంగా కూర్చుంటే ప్రయోజనం లేదు. ధరల భారాన్ని మోస్తూ ముందుకు వెళ్లడం తప్ప మరో మార్గం కనిపించడం లేదు. ఇప్పటికే నిత్యవసర వస్తువులు, కూరగాయల ధరలు, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. ఆందోళనలు చేపట్టినప్పటికీ ధరలు పెరుగుతున్నాయే తప్ప తగ్గడం లేదు. పాలకవర్గాలు కూడా ఏమీ చేయలేక చేతులు దగ్గర పెట్టుకొని కూర్చున్నారు. చివరికి ధరల భారం ప్రజలు మోయక తప్పడం లేదు. ప్రధానంగా పేద, సామాన్య ప్రజానీకం జీవనం అస్తవ్యస్తంగా తయారైంది. చాలీచాలని వేతనాలు, నెలవారీగా వేతనాలు చెల్లించకపోవడం మరోవైపు ధరలు విపరీతంగా పెరుగుతూ పోవడం వారి జీవనాన్ని స్తంభింప చేస్తున్నా యి. కొన్ని సందర్భాల్లో పస్తులు ఉండాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి.


2లో

అన్నదాతపై ధరల పిడుగు

పెరగనున్న పెట్టుబడి పెంచిన కాంప్లెక్స్ ఎరువుల ధరలు

ధరల పెరుగుదల పై పశ్చిమాసియా ఉద్రిక్తతల ప్రభావం

ధరల పెరుగుదలను వ్యతిరేకిస్తున్న రాజకీయ పక్షాలు









ఎరువు.. బరువు

అన్నదాతపై ధరల పిడుగు

పెరగనున్న పెట్టుబడి పెంచిన కాంప్లెక్స్ ఎరువుల ధరలు

ధరల పెరుగుదల పై పశ్చిమాసియా ఉద్రిక్తతల ప్రభావం

వానాకాలం సాగుకు సిద్ధమవుతున్న రైతన్న

ధరల పెరుగుదలను వ్యతిరేకిస్తున్న రాజకీయ పక్షాలు

ప్రభాతవార్త, జగిత్యాల బ్యూరో : పెరుగుతున్న ధరలను నియంత్రించే నాధుడే కరువయ్యారు. ఏ ధరలు పెరిగిన చివరికి భారం ప్రజలపై పడక తప్పదు. ధరలు పెరుగుతుంటే ఎందుకని మౌనంగా కూర్చుంటే ప్రయోజనం లేదు. ధరల భారాన్ని మోస్తూ ముందుకు వెళ్లడం తప్ప మరో మార్గం కనిపించడం లేదు. ఇప్పటికే నిత్యవసర వస్తువులు, కూరగాయల ధరలు, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. ఆందోళనలు చేపట్టినప్పటికీ ధరలు పెరుగుతున్నాయే తప్ప తగ్గడం లేదు. పాలకవర్గాలు కూడా ఏమీ చేయలేక చేతులు దగ్గర పెట్టుకొని కూర్చున్నారు. చివరికి ధరల భారం ప్రజలు మోయక తప్పడం లేదు. ప్రధానంగా పేద, సామాన్య ప్రజానీకం జీవనం అస్తవ్యస్తంగా తయారైంది. చాలీచాలని వేతనాలు, నెలవారీగా వేతనాలు చెల్లించకపోవడం మరోవైపు ధరలు విపరీతంగా పెరుగుతూ పోవడం వారి జీవనాన్ని స్తంభింప చేస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో పస్తులు ఉండాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. పెరుగుతున్న ధరలను నియంత్రించడంలో పాలకులు విఫలమయ్యారు అనే విమర్శలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. పెరుగుతున్న ధరలతో జనం ఇబ్బందులు పడుతున్న క్రమంలో ఒక్కసారిగా కాంప్లెక్స్ ఎరువుల ధరలు పెంచడంతో అన్నదాత ఆందోళన చెందుతున్నారు. ఎరువుల ధరల పిడుగు ఒక్కసారిగా మీద పడడంతో పంటల సాగు ముందుకు సాగేనా అనే సందేహం వారిని వెంటాడుతుంది. ఇప్పటికే పెట్టుబడి పెరుగుతుంది. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలతో పెట్టుబడి పెరిగిందని ఆందోళన చెందుతున్న అన్నదాతకు కాంప్లెక్స్ ఎరువుల ధరల పెంపు మరింత పెట్టుబడి పెరిగేందుకు కారణమైంది. వ్యవసాయం చేయగలుగుతామా అనే ఆందోళన అన్నదాతను ప్రశ్నిస్తుంది. ప్రస్తుతం వానాకాలం వంటల సాగుకు సిద్ధమవుతున్నారు. వరి, పత్తి, కంది, మొక్కజొన్న, పెసర, వేరుశనగ పంటలను అధిక ఎకరాల్లో సాగు చేస్తారు. ఇప్పటికే జీలుగు విత్తనాలను కొనుగోలు చేసుకుని వ్యవసాయ భూముల్లో చల్లారు. ఈనెల 9న మృగశిర కార్తె ప్రవేశించనుంది. దేశంలోని కేరళ రాష్ట్రానికి నైరుతి రుతుపవనాలు తాగాయి. తెలంగాణ రాష్ట్రంలో కూడా అక్కడక్కడ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో రైతులు దుక్కులు దున్నడం ప్రారంభించారు. మరో నాలుగు రోజుల్లో తెలంగాణ రాష్ట్రాన్ని కూడా పూర్తిస్థాయిలో నైరుతి రుతుపవనాలు విస్తరించనున్నాయి. దీంతో రైతులు వానాకాలం పంటల సాగుకు సన్నద్ధమయ్యారు. ఈ క్రమంలో కాంప్లెక్స్ ఎరువుల ధరలను విపరీతంగా పెంచడంతో అన్నదాత అయోమయంలో పడ్డారు. పశ్చిమాసియా దేశాల్లో ఉద్రిక్తత ల నేపథ్యంలో కాంప్లెక్స్ ఎరువుల ధరలపై ప్రభావం చూపింది. కాంప్లెక్స్ ఎరువుల ధరలు 100 రూపాయల నుంచి 500 రూపాయల వరకు పెంచారు. మూడు పదార్థాల ధరలు, రవాణా ఖర్చులు పెరగడంతో కాంప్లెక్స్ ఎరువుల ధరలు కూడా పెంచినట్లు ఎరువుల కంపెనీలు పేర్కొంటున్నాయి. యుద్ధం నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్లో ముడి పదార్థాల ధరలు పెరిగాయి. దీంతో కాంప్లెక్స్ ఎరువుల ధరలు పెంచక తప్పలేదని ఎరువుల కంపెనీలు పేర్కొంటున్నాయి. పంటల సాగు ప్రారంభంలోనే కాంప్లెక్స్ ఎరువుల వినియోగం ఎక్కువగా ఉంటుంది. ఇప్పటికే పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలతో పాటు విత్తనాలు, కూలీల వేతనాలు, పురుగుమందుల ధరలు పెరగడంతో మరింత భారం రైతులపై పడుతుంది. పెట్టుబడి కూడా అధికమవుతుంది. యూరియా, డి ఏ పి ఎరువుల ధరలు మాత్రం ఎరువుల కంపెనీలు పెంచలేదు. దీంతో కొంతమేరకు రైతులకు ఉపశమనం కలిగింది. దేశంలో పాస్పేట్, పొటాషిక్ ఎరువుల తయారీకి అవసరమైన ముడి పదార్థాలు ఎక్కువ భాగం దిగుమతి చేసుకుంటారు. యుద్ధం కారణంగా ధరలు పెంచక తప్పలేదు. ఎరువుల వ్యాపారస్తులు, వ్యవసాయ శాఖ సమాచారం మేరకు 20:20:13,10:26:26, 17:17:17 కాంప్లెక్స్ ఎరువుల ధరలను బస్తాకు 100 నుంచి 500 రూపాయల వరకు పెంచారు. 20:20:13 ఎరువు 50 కేజీల బస్తా ఇంతకుముందు 1600 రూపాయలు ఉండగా ప్రస్తుతం 1,800 నుంచి 2,100 రూపాయలకు పెంచారు.10:26:26 ఎరువు 50 కేజీల బస్తా పాత ధర 1,850 రూపాయలు ఉండగా ప్రస్తుతం 1,950 నుంచి 2,250 రూపాయలకు పెంచారు.17:17:17 ఎరువు 50 కేజీల బస్తా పాత ధర 1,700 రూపాయలు ఉండగా 1,900 నుంచి 2,150 రూపాయలకు పెంచారు. యూరియా 266.50 లకు, డి ఏ పి 1,350 రూపాయలకు ఇస్తున్నారు. యూరియా, డిఏపి ధరలో ఎలాంటి పెంపుదలలేదు. పాత ధరలే అమలు చేస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు వానాకాలం పంటల సాగు ప్రణాళికను రూపొందిస్తున్నారు. ఏ ఏ ఏ పంటలు ఎన్ని ఎకరాలలో సాగు చేస్తారు అంచనా వేస్తున్నారు. వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో వానాకాలం సీజన్లో లక్షల టన్నుల కాంప్లెక్స్ ఎరువులు వినియోగిస్తారు. ఒక్కొక్క ఎకరానికి మూడు బస్తాల కాంప్లెక్స్ ఎరువులు వాడితే పెంచిన ధరల ప్రకారం రైతులపై 1500 రూపాయల భారం పడుతుంది. దీంతో పెట్టుబడి కూడా పెరుగుతుంది. పంటల సాగు తో పాటు కూరగాయల తోటల సాగుకు కూడా కాంప్లెక్స్ ఎరువులు వినియోగిస్తారు. దీంతో కూరగాయల తోటల సాగు చేసే రైతులపై కూడా అదనపు పెట్టుబడి భారం పడనుంది. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయం రైతులకు భారంగా పరిణమించింది. ప్రతి సంవత్సరం పంట చేతికి వచ్చే సమయానికి ఏదో ఒక ప్రతిభంధకం ఏర్పడి రైతులు నష్టపోతున్నారు. వాతావరణంలో మార్పుతో తెగుళ్లు సోకి పంట దిగుబడి తగ్గుతుంది. అకాల వర్షాలు, తుఫానులకు పంట నష్టం వాటిల్లుతుంది. దీనికి తోడు ధరల పెరుగుదల మరింత భారాన్ని మోపుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు రైతులు వ్యవసాయ భూములను కౌలుకు ఇచ్చి పట్టణాలకు వలస వెళ్తున్నారు. వ్యవసాయం చేయలేక ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువ శాతం మంది పెద్ద రైతులు వ్యవసాయ భూములను కౌలుకి ఇస్తున్నారు. ఫార్మర్ రిజిస్ట్రీ పనుల్లో బిజీగా ఉన్న వ్యవసాయ శాఖ అధికారులు ఇక వానాకాలం పంటల సాగు ప్రణాళిక రూపొందించే పనిలో నిమగ్నమయ్యారు. ప్రతి సంవత్సరం వానాకాలం, యాసంగి పంటల సాగు ప్రణాళికలను రూపొందించి ప్రకటిస్తారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత

మొక్కల పెంపకం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందిద్దాం

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

అర్బన్ ఫారెస్ట్ పార్క్ పై రీల్స్ పోటీలు పెట్టి విస్తృత ప్రచారం కల్పించాలని సూచన

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని, భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన వాతావరణం అందించేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు . ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా, ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట మండలం పోతిరెడ్డిపల్లె ఫారెస్ట్ రిజర్వ్ బ్లాక్ లోని అర్బన్ ఫారెస్ట్ పార్క్ లో ఏక్ పెడ్ మా కే నామ్ పేరుతో ఎక్కువ సాంద్రత కలిగిన మొక్కలను నాటే కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా కలెక్టర్ మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని మహిళలు, విద్యార్థులతో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో పర్యావరణ పరిరక్షణ అంశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ప్రతీ ఇంటి ఆవరణలో మొక్కలు నాటడానికి గ్రామంలోని నర్సరీ ద్వారా మొక్కలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అందరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. అడవుల శాతం ఎక్కువగా ఉంటేనే వర్షాలు సమృద్ధిగా కురుస్తాయనే విషయాన్ని అందరూ గమనించి మొక్కలను పెంచాలని అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నియంత్రించడానికి కృషి చేయాలని, ఎల్లారెడ్డిపేట మండలంలోని అన్ని గ్రామాల్లో స్టీల్ బ్యాంకులు ఏర్పాటు చేసేలా క్షేత్ర స్థాయిలో అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలని కోరారు. హరిదాస్ నగర్ గ్రామంలో స్టీల్ బ్యాంకు ఏర్పాటు చేసినందుకు గ్రామ సర్పంచ్ ను కలెక్టర్ అభినందించారు. కాలుష్య నియంత్రణ మండలి వారి ఆధ్వర్యంలో ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా పేపర్ ప్లేటు, గ్లాసుల వినియోగంపై ఏర్పాటు చేసిన స్టాల్ ను సందర్శించారు. అనంతరం అర్బన్ ఫారెస్ట్ పార్క్ లో పిల్లలు ఆడుకునే స్థలం, యోగా షెడ్, వాకింగ్ ట్రాక్, గజెబో, బెంచీలు, హెర్బల్ గార్డెన్, బుద్ధ విగ్రహం, నీటి మధ్యలో ఉండే బ్రిడ్జ్ ను కలెక్టర్ పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.

రీల్స్ పోటీలు నిర్వహించి.. విస్తృత ప్రచారం చేయాలి

అర్బన్ ఫారెస్ట్ పార్క్‌లో పచ్చదనం, సందర్శకుల సౌకర్యార్థం కల్పించిన మౌలిక సదుపాయాలు, అటవీ సంపదపై విస్తృత ప్రచారం కల్పించి, సందర్శకులు వచ్చేలా సామాజిక మాధ్యమాల వేదికగా రీల్స్ పోటీలు నిర్వహించి విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. అందరినీ ఆకర్షించేలా పార్క్‌పై రీల్స్ పోటీలను నిర్వహించాలని, పార్క్‌లోని విశేషాలు అందరికీ తెలిసేలా సృజనాత్మకంగా రీల్స్ రూపొందించి, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం చేయడం ద్వారా ప్రజల్లో అవగాహన పెంపొందు తుందన్నారు. రీల్స్ పోటీలలో అత్యుత్తమంగా రీల్స్ రూపొందించిన వారికి నగదు ప్రోత్సాహకాలను అందజేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం, డీఎస్పీ నాగేంద్రచారి, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, డీఏఓ అష్టల్ బేగం, హార్టికల్చర్ అధికారి శరత్, డీవైఎస్ఓ రాందాస్, ఏడీ మైన్స్ క్రాంతి, ఎఫ్ఆర్ఓ నాగేశ్వర్ రావు, హరిదాస్ నగర్, పదిర సర్పంచులు నాగరాజు, మణెమ్మ, తహసీల్దార్ సుజాత, ఎంపీడీఓ సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.





పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుని నైతిక బాధ్యత

జిల్లా జడ్జి శివకుమార్

కరీంనగర్ లీగల్, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశానుసారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఇంచార్జ్ న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి రాణి ఆధ్వర్యంలో జిల్లా అటవీ శాఖ సంయుక్తంగా జిల్లా ప్రధాన న్యాయస్థాన పరిసరాలలో పర్యావరణ దినోత్సవ వేడుకలు శుక్రవారం జరిగాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.శివకుమార్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఇన్చార్జి సీనియర్ సివిల్ జడ్జ్ రాణిలు పాల్గొని మొక్కలను నాటారు.జిల్లా ప్రధాన న్యాయమూర్తి శివకుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుని నైతిక బాధ్యత కూడా అని తెలిపారు.చెట్లను నాటడం, నీటి వనరులను సంరక్షించడం కాలుష్యాన్ని తగ్గించడం భావితరాలకు ఆరోగ్యకరమైన భూమిని అందించగమన్నారు. పచ్చని పర్యావరణ పరిరక్షణ కోసం సంకల్పంతో ముందుకు సాగుదాం,పర్యావరణాన్ని రక్షిస్తే పర్యావరణం మనల్ని రక్షిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్, జనరల్ సెక్రెటరీ సిహెచ్ కిరణ్ కుమార్, లీగల్ ఎడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్, అటవీశాఖ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్, న్యాయవాదులు పాల్గొన్నారు.

భక్తుల సహకారంతోనే క్షేత్రం అభివృద్ధి

భూ నిర్వాసితులకు నష్టపరిహారాన్ని ప్రభుత్వం చెల్లిస్తుంది.

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్.

ధర్మపురి,ప్రభాతవార్త. ధర్మపురి క్షేత్ర అభివృద్ధి కోసం భక్తులు సహకరించాలని, అందరి సహకారంతోనే దేవాలయం తోపాటు ధర్మపురి క్షేతం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి క్షేత్ర అభివృద్ధి, పుష్కరాల ఏర్పాట్ల కోసం స్థానిక లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి భూ నిర్వాసితులు,అధికారులతో శుక్రవారం మంత్రి లక్ష్మణ్ కుమార్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేవస్థానం అభివృద్ధిలో భాగంగా భూ నిర్వాసితుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటామని అన్నారు. భూ నిర్వాసితులకు 20172018 భూ సేకరణ చట్ట ప్రకారం ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించడానికి సిద్ధంగా ఉందని వివరించారు. ధర్మపురి క్షేత్రానికి తరలి వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతుందని, వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఉద్దేశంతో దేవస్థానం అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని అన్నారు.క్షేతాభివృద్ధి విషయంలో ఏ ఒక్కరు రాజకీయాలు చేయకూడదని సూచించారు. అభివృద్ధిలో భాగంగా ఇండ్లు కోల్పోతున్న వారి మనోభావాలను తాము అర్థం చేసుకుంటామని, భూ నిర్వాసితులు హుందాగా భావించి అభివృద్ధికి సహకరించాలని కోరారు.2027 సం.లో నిర్వహించనున్న పుష్కరాల ఏర్పాట్ల కోసం ప్రభుత్వం రూ.117 కోట్లు కేటాయించిందని, పుష్కరాల కోసం లక్షలాదిమంది భక్తులు తరలివస్తారని, వారికి మెరుగైన సౌకర్యాలను కల్పించేందుకు అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మధుసూదన్, జిల్లా అదనపు కలెక్టర్ రాజా గౌడ్,మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, తహసిల్దార్ శ్రీనివాస్, దేవస్థానం ఈవో శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చిలుముల లావణ్య, ఎంపీడీవో రవీందర్, దేవస్థానం మాజీ చైర్మన్ జక్కు రవీందర్, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



మహిళ కార్మికులను హీనంగా చూస్తున్న ఆర్టీసీ డిఎం

ఆర్టీసీ డిఎం పై చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల డిమాండ్

మంథని రూరల్ ప్రభాతవార్త:

మంథని ఆర్టీసీలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులుగా పని చేస్తున్న దళిత మహిళ కార్మికుల పట్ల ఆర్టీసి డీఎం అనుసరిస్తున్న నియంత వైఖరిని నిరసిస్తూ శుక్రవారం మంథని బస్టాండ్ గేటు ముందు స్వీపింగ్ కార్మికులు చిప్ప చేత పట్టుకొని ధర్నా నిర్వహించారు. వీరికి ప్రజా సంఘాల నాయకులు మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండ్ లో పనిచేస్తున్న దళిత మహిళ కార్మికుల పట్ల వివక్షత చూపుతూ డీఎం నియంతల వ్యవరిస్తున్నాడని అన్నారు.కార్మికులను ఇష్టాను రీతిలో తొలగిస్తూ ఇష్టాను రీతిలో తీసుకుంటున్నాడని విమర్శించారు. అంత్య పుష్కరాల సందర్భంగా ఒక కార్మికురాలును విధుల్లోకి తీసుకొని పారిశుద్ధ్య పనులు చేయించుకొని పుష్కరాలు పూర్తికాగానే విధుల నుండి తొలగించారని విమర్శించారు. కార్మికులను ఎందుకు తొలగించారని అడిగితే డిఎం కాంట్రాక్టర్ ఒకరి మీద ఒకరు నెట్టి వేసుకొని కార్మికుల మధ్యన చిచ్చురేపి కార్మికుల గొడవలకు కారణమవుతున్నారని విమర్శించారు. దళిత మహిళా కార్మికులు తమ గోడు వెళ్ళబుచుకుందామని డిఎం వద్దకు వెళితే కనీసం కలవనీయకుండా తమ సిబ్బందితో దళిత మహిళా కార్మికులను గేటు బయటకు గెంటేశాడని అన్నారు. బస్టాండ్ అభివృద్ధి పేరిట లక్షలాది రూపాయలను ఖర్చు



పెడుతున్న ప్రభుత్వం అదే బస్టాండ్ లో పని చేస్తున్న పారిశుద్ధ కార్మికులను తొలగించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు మంత్రి ఇలాక లో దళిత మహిళా కార్మికులు అరణ్య రోదన ఎదురుకోవడం దౌర్భాగ్యం అని అన్నారు. మంథని ఆర్టీసీ డిపోలో అనేక అవినీతి ఆక్రమాలు చోటు చేసుకుంటున్నాయని విమర్శించారు మంత్రి వెంటనే స్పందించి సమస్యకు పరిష్కార మార్గం చూపాలని ఆర్టీసీ ఉన్నతాధికారులు డిపోలో జరుగుతున్న పరిణామాలపై సమగ్రమైన విచారణ జరిపి ఆర్టీసీ డిఎం పై చర్యలు తీసుకొని తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గొరైంకల సురేష్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎల్పుల సురేష్ కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మంథని లింగయ్య పాల్గొన్నారు.

పెళ్లింట వెలుగులు నింపిన తంజీమ్ సభ్యులు

గోదావరిఖని,ప్రభాత వార్త:

నిరుపేద కుటుంబానికి చెందిన యువతి వివాహానికి అవసరమైన సామగ్రిని అందజేసి రామగుండం ముస్లిం ఫ్రెండ్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ (తంజీమ్) సభ్యులు తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారు. గోదావరిఖని తిరుమలనగర్‌లోని మక్కా మస్జీదు సమీపంలో నివసిస్తున్న ఓ పేద కుటుంబంలో యువతి వివాహం జరగనున్న విషయం తెలుసుకున్న తంజీమ్ సభ్యులు వెంటనే స్పందించారు.యువతి బంధువుల విజ్ఞప్తి మేరకు ఆమె ఇంటికి వెళ్లిన సంస్థ ప్రతినిధులు వివాహానికి అవసరమైన స్టీల్, వెండి పాత్రలు, ఇతర గృహోపకరణాలను అందజేశారు. ఈ సందర్భంగా తంజీమ్ అధ్యక్షుడు మొహమ్మద్ హఫీజుద్దీన్, ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ గౌస్ పాషా మాట్లాడుతూ ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం సంస్థ ప్రధాన లక్ష్యమన్నారు. సమాజంలోని దాతల సహకారంతో పేద కుటుంబాల అవసరాలను తీర్చేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని



తెలిపారు.ఆర్థిక ఇబ్బందులతో వైద్య సేవలు పొందలేని నిరుపేదలు కూడా సంస్థను సంప్రదించవచ్చని, తమ వంతు సహకారం అందించేందుకు సిద్ధంగా ఉంటామని పేర్కొన్నారు. సమాజ సేవకు అంకితభావంతో పనిచేస్తున్న తంజీమ్‌కు ప్రజలు మరింతగా సహకరించాలని మోలానా హబీబ్ ఉర్ రెహమాన్ కోరారు.కార్యక్రమంలో మక్కా మస్జీదు అధ్యక్షుడు షేక్ అలీ, ఇమామ్ మోలానా హబీబ్ ఉర్ రెహమాన్, హఫీజ్ అబ్దుల్ హఫీజ్, ఖమ్రుద్దీన్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

నేరాలు-దారుణాలు

కళ్లముందే కాలిపోయిన కోటి రూపాయల కల

కన్నీరుమున్నీరవుతున్న రైతు

3.12 ఎకరాల టేకు వనం పూర్తిగా దగ్ధం

పరిహారం కోసం ఎదురుచూపులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ఎన్నో ఏళ్ల భవిష్యత్తుకు భరోసా ఇస్తుందనుకున్న టేకు తోట ఒక్కసారిగా మంటల్లో కలిసిపోవడంతో ఒక రైతు జీవితం అతలాకుతలమైంది. పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన రైతు కొండి కొమరయ్యకు చెందిన 3.12 ఎకరాల టేకు వనం గురువారం రాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటన ఆ గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. బాధిత కుటుంబం 16 సంవత్సరాల క్రితం ఎంతో శ్రమించి సుమారు 40 లక్షల రూపాయల భారీ పెట్టుబడితో 2,300 టేకు మొక్కలను నాటింది. నాటి నుండి నేటి వరకు ప్రతిరోజూ ఎంతో సంరక్షిస్తూ పెంచుకున్న ఈ వనం అకస్మాత్తుగా అంటుకున్న మంటల వల్ల క్షణాల్లో బూడిదకుప్పగా మారింది. ఈ ఘోర ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలు ఇంకా తెలియ రాలేదు. ఈ ప్రమాదం వల్ల సుమారు 1 కోటి రూపాయల మేర నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. తన జీవితకాల కష్టం కళ్లముందే బూడిదైపోవడంతో ఆ రైతు కుటుంబం కన్నీరుమున్నీరుగా విలపిస్తోంది. ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి నష్టపోయిన తోటను పరిశీలించాలని, బాధిత రైతుకు తగిన ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు, స్థానిక రైతులు ప్రభుత్వాన్ని దీనంగా వేడుకుంటున్నారు.

సింగరేణి కాంట్రాక్టు కార్మికుడు ఆత్మహత్య

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



జీవితంపై విరక్తితో సింగరేణి కాంట్రాక్టు కార్మికుడు ఆత్మహత్య చేసుకున్నాడని గోదావరిఖని వన్‌టౌన్ ఎసఐ కె.అనూష తెలిపారు. సింగరేణిలో కాంట్రాక్టు పనిచేస్తున్న ఆషాడపు రాయమల్లు (55) గురువారం సంతోష్ నగర్‌లోని తన ఇంట్లో గల వరండాలోని రేకుల షెడ్డు ఇనుపరాడ్‌కు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గత కొద్ది కాలముగా తాగుడుకు బానిసై ఆరోగ్యం చెడిపోవడంతో హాస్పిటల్ మట్టూ తిరుగుతున్న ఆరోగ్య సమస్యలు తగ్గకపోవడంతో జీవితంపై విరక్తి చెంది రాత్రి 11 గంటల సమయంలో ఇంట్లో భార్య పద్మ, కొడుకు శివకుమార్ పడుకొని ఉండడం చూసి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కొడుకు ఆషాడపు శివకుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు.

అనారోగ్య సమస్యలతో వృద్ధుడి ఆత్మహత్య

గొల్లపల్లి, ప్రభాతవార్త :

అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వృద్ధుడు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గొల్లపల్లి మండలంలోని వేణుగుమట్ల గ్రామంలో చోటుచేసుకుంది. మండలంలోని వేణుగుమట్ల గ్రామానికి చెందిన ఐతరవేణి పోచయ్య (70) గత నాలుగు సంవత్సరాలుగా మానసిక, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందినా ఆరోగ్యం మెరుగుపడకపోవడంతో జీవితంపై విరక్తి చెందిన ఆయన శుక్రవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి ముందు ఉన్న రేకుల షెడ్డు వాసానికి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.మృతుడి భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కృష్ణసాగర్ రెడ్డి తెలిపారు.



హరిత భవిష్యత్తుకు ఎన్టీపీసీ సంకల్పం

ఎన్టీపీసీ ప్రభాతవార్త:



ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్టీపీసీ రామగుండం, తెలంగాణ ప్రాజెక్టులు పలు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలను నాటారు.ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, జీఈఎం విద్యార్థులు, కాంట్రాక్ట్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని పర్యావరణ పరిరక్షణకు తమ మద్దతు తెలిపారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించడంతో పాటు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించే లక్ష్యంతో స్థానిక వ్యాపారులకు వస్త్ర సంచులను పంపిణీ చేశారు. జీఈఎం విద్యార్థుల చిత్రలేఖన పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు.టౌన్‌షిప్‌లో 200 మొక్కలు, తెలంగాణ బొగ్గు నిర్వహణ కేంద్రం ప్రాంగణంలో 100 మొక్కలు నాటగా, తెలంగాణ బూడిద నిల్వ ప్రాంతంలో మియావాకి విధానంలో 1,000 మొక్కలను నాటారు. ఈ కార్యక్రమాల్లో ఉద్యోగులు, కార్మికులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఉరి వేసుకుని రైతు మృతి

ముస్తాబాద్ ప్రభాత వార్త:



ఉరి వేసుకుని రైతు మృతి చెందిన సంఘటన ముస్తాబాద్ మండలం గూడెం గ్రామములో చోటు చేసుకుంది.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గూడెం గ్రామానికి చెందిన అవునూరీ దేవానందం అప్పుల బాధ భరించలేక మనస్తాపానికి గురై శుక్రవారం తన పొలం వద్ద వున్న చెట్టుకు ఉరి వేసుకుని మృతి చెందినట్టు వివరాలు వెల్లడించారు. ఇంకా మృతి పై పూర్తి వివరాలు తెలియాల్సి వుంది.

ఏసిబి వలలో అవినీతి సర్వేయర్

రూ.10 వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా..!



సైదాపూర్, ప్రభాత వార్త:

భూమి సర్వే కోసం లంచం డిమాండ్ చేసి, రైతును ఇబ్బందులకు గురి చేస్తున్న ఒక అవినీతి అధికారి ఏసిబి అధికారుల వలలో చిక్కాడు. సైదాపూర్ మండల సర్వేయర్ యెక్కలదేవి కుమారస్వామి రూ.10 వేలు లంచం తీసుకుంటుండగా శుక్రవారం మధ్యాహ్నం సోమారం గ్రామ చౌరస్తా వద్ద ఏసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఆయనతో పాటు లంచం వసూళ్లకు సహకరించిన ఇద్దరు ప్రైవేట్ అసిస్టెంట్లను కూడా అధికారులు అరెస్ట్ చేశారు. ఏసిబి డీఎస్పీ విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం...

భూమి సర్వే కోసం రూ. 25 వేల డిమాండ్

హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మాణిక్యాపూర్ గ్రామానికి చెందిన రైతు చుంచు మహేందర్ కు చెందిన 3 ఎకరాల భూమి సైదాపూర్ మండలం అమ్మనగుర్తి గ్రామ శివారులో ఉంది. ఈ భూమిని సర్వే చేయాల్సిందిగా ఆయన మే 17వ తేదీన తహశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. అయితే సర్వే చేయడానికి మండల సర్వేయర్ కుమారస్వామి రూ. 25 వేల లంచం డిమాండ్ చేశారు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో రైతు మహేందర్.. మే 23న కుమారస్వామి మొదటి అసిస్టెంట్ రాజేష్‌కు రూ. 5 వేలు, ఆ తర్వాత రెండో అసిస్టెంట్ విహిత్ రెడ్డికి రూ. 10 వేలు ముట్టజెప్పారు.

వ్యూహాత్మకంగా పట్టుకున్న ఏసిబి బృందం

మిగిలిన రూ. 10 వేల నగదును శుక్రవారం మధ్యాహ్నం కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం సోమారం గ్రామ చౌరస్తా వద్ద బాధితుడు మహేందర్ నుంచి సర్వేయర్ కుమారస్వామి స్వయంగా తీసుకుంటుండగా, అప్పటికే వ్యూహాత్మకంగా నిఘా ఉంచిన ఏసిబి అధికారులు ఆయనను రంగులతో సహా పట్టుకున్నారు. లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నారు. సర్వేయర్ కుమారస్వామితో పాటు లంచం వసూళ్లలో భాగస్వాములైన అసిస్టెంట్లు రాజేష్, విహిత్ రెడ్డిలను కూడా అరెస్ట్ చేశారు. వీరిని ఎస్పీఈ, ఏసిబి కేసుల ప్రత్యేక న్యాయమూర్తి ముందు హాజరుపరచనున్నట్లు డీఎస్పీ తెలిపారు.

వార్త CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, Smt. Muthyala Prameela, W/o Sri Muthyala Malla Reddy, R/o Karimnagar, hereby declare that my name shall henceforth be known as Muthyala Aruna. Muthyala Prameela and Muthyala Aruna are one and the same person. Sd/- Muthyala Aruna. (Ro.No.9193)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

ఎమ్మెల్యే సత్యమన్న జన్మదినం సందర్భంగా ఆసుపత్రిలో పండ్ల పంపిణీ

మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ ఆధ్వర్యంలో

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి శాసనసభ్యులు డా. మేడిపల్లి సత్యమన్న జన్మదినాన్ని పురస్కరించుకొని చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. శుక్రవారం ఆసుపత్రిని సందర్శించిన చైర్మన్ కొత్తూరి మహేష్,నాయకులు వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు.రోగుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కొత్తూరి మహేష్ మాట్లాడుతూ, నియోజకవర్గ అభివృద్ధి కోసం అనునిత్యం కష్టపడుతున్న ఎమ్మెల్యే సత్యమన్న ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఆయన జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగల రాజేందర్, డైరెక్టర్లు వీర్ల స్వామి,పెరుమండ్ల రవి గౌడ్, 5వ వార్డు కౌన్సిలర్ వడ్నూరి అనూష శ్యాంసుందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు చిలుముల స్వప్న, భూపాలపట్నం మాజీ సర్పంచ్ మునిగాల సుధాకర్ గౌడ్, సోషల్ మీడియా ఇన్చార్జ్ కళ్యాణపు శ్రీనివాస్, కోటి, అఖిల్, శ్రావణ్, కార్తీక్, సాయి, స్థానిక నాయకులు, ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కొండగట్టు అంజన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం


మల్యాల /ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారిని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తన జన్మదిన సందర్భంగా శుక్రవారం తన అనుచరులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కు ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు.అనంతరం స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని మొక్కుకున్నారు,. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆలయ ప్రధాన అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వచనం అందించి, శేషవస్త్రం కప్పి, తీర్థ ప్రసాదాలు, లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ,జన్మదిన సందర్భంగా స్వామి వారి దర్శనం చేసుకోవడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో ఆలయ సూపరిండెంట్ సునీల్ ,చంద్రశేఖర్ ,టెంపుల్ ఇన్స్పెక్టర్ అశోక్ ,ప్రధాన అర్చకులు రామకృష్ణ, జితేందర్ ,ఉప ప్రధాన అర్చకులు చిరంజీవి,మారుతి ప్రసాద్ ,ముఖ్య అర్చకులు లక్ష్మణ్ ప్రసాద్ , అభిలాష్ తో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కొండగట్టులో ఎమ్మెల్యే సత్యం కు బర్త్డే శుభాకాంక్షలు


మల్యాల/ ప్రభాతవార్త



చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తన జన్మదిన్ని సందర్భంగా శుక్రవారం ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి దర్శనానికి వచ్చి స్వామివారిని దర్శించుకున్న అనంతరం ఆయన కు అధికారులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బర్త్డే శుభాకాంక్షలు తెలిపేందుకు పోటీపడ్డారు, అనేకమంది ఎమ్మెల్యే సత్యంకు పూల బొకే అందించి శాలువాలు కప్పి ఫోటోలు దిగేందుకు అడుగడుగునా ఎమ్మెల్యే ను వెంబడించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే పై ఉన్న తమ అభిమానాన్ని చాటు కున్నారు , దీంతో కొండగట్టులో జన్మదిన పండుగ వేడుక సంతరించింది, ... బైక్ ర్యాలీ కేక్ కత్తిరింపు ఎమ్మెల్యే బర్త్డే సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అంగడి బజార్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు, అనంతరం సోనియమ్మ గుడి వద్ద బర్త్డే కేకు కత్తిరించి స్వీట్లు పంచి టపాసులు పేల్చి సంబరాలను నిర్వహించారు, మండలంలోని కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు,

యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం...

రామడుగు, ప్రభాత వార్త :



చొప్పదండి శాసనసభ్యులు, డీసీసీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం జన్మదిన సందర్భంగా రామడుగు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అనుపురం పరుశురాం గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రం లో శుక్రవారం నాడు రెడ్ క్రాస్ సొసైటీ సంస్థ వారి సహకారం తో మహా రక్త దానం శిబిరం ను స్థానిక జెడ్పి హెచ్ ఎస్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో దాదాపు 30 మందికి పైగా 30 యూనిట్ల రక్త దానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి శ్యామ్ సుందర్ రెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు జవ్వాజి హరీష్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు సత్యాప్రసన్న . యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణ రెడ్డి,కాంగ్రెస్ జిల్లా సెక్రటరీ పంజాల శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపిపి పురెళ్ళ గోపాల్,యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్చార్జి కృష్ణ రెడ్డి ,శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానం డైరెక్టర్ మామిడి దిలీప్ కుమార్,యువజన కాంగ్రెస్ రామడుగు మండల సోషల్ మీడియా కన్వీనర్ బసరవేణి అజయ్,,సీనియర్ నాయకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, రామడుగు మండల పరిధిలోని సర్పంచులు , యువత ,గ్రామస్తులు పాల్గొన్నారు

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

మల్యాల /ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని, ఇందుకోసం ప్రతి ఇంటిలో మొక్కను నాటి భావి తరాలకు పర్యావరణాన్ని అందించాలని మల్యాల మండలం మద్దుట్ల గ్రామ సర్పంచ్ సంకుర్తి తిరుపతి పిలుపునిచ్చారు, ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం గ్రామపంచాయతీ ఆవరణలో ఆయన మొక్కలను నాటారు, కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పోతాని రవి, పంచాయతీ కార్యదర్శి అజేందర్ రెడ్డి, గ్రామ పరిపాలన అధికారి శంకర్, తదితరులు పాల్గొన్నారు,

ఘనంగా ఎమ్మెల్యే సత్యం జన్మదిన వేడుకలు...

రామడుగు, ప్రభాతవార్త:

చొప్పదండి ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు మేడిపల్లి సత్యం జన్మదినాన్ని పురస్కరించుకొని రామడుగు మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జవ్వాజి హరీష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ సత్యమన్న నిండు నూరేళ్లు ఆరోగ్యంగా జీవిస్తూ, మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్ రావు పేట ఏఎంసీ చైర్మన్ బొమ్మరవేణి తిరుమల తిరుపతి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కోల రమేష్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న వెంకటరామిరెడ్డి, మాజీ ఎంపీపీ పూరెల్ల గోపాల్, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఉచిత వైద్య శిబిరం....

రామడుగు, ప్రభాతవార్త.



చొప్పదండి నియోజక వర్గ శాసనసభ్యులు డా. మేడిపల్లి సత్యం జన్మదినం పురస్కరించుకొని రామడుగు మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో జన్మదిన వేడుకలు ఉపసర్పంచ్ కటుకమ్ మనీష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి, అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. తరువాత మెడికవర్ హస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ వైద్య శిబిరంలో సుమారు 100 మందికి పైగా వివిధ వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేల్పుల మల్లేశం ఉప సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు కటుకం మనీష్,డాక్టర్ ఫేరోజ్, వార్డు సభ్యులు మంగరాపు లక్ష్మణ్, కొండ వెంకమ్మ, గ్రామ శాఖ అధ్యక్షులు సాయిని సాయి, జంగిలి శ్రీను, ఆంజనేయుల, జగన్, వర్దన్, అంజి, మధు,మీల్కి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలు

గంగాధర,ప్రభాత వార్త :



చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలను గంగాధర మండలం మధురానగర్ లో చౌరస్తా లో గంగాధర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంత్రి మహేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు మధురానగర్ లోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి , అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేశారు. పేదలకు పండ్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంత్రి మహేందర్ మాట్లాడుతూ... ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేందుకు నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ నియోజకవర్గ రూపురేఖలను మారుస్తున్నారని పేర్కొన్నారు.చొప్పదండి నియోజకవర్గాన్ని విద్యావరంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా డిగ్రీ కళాశాల,ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల మంజూరు చేయించారని,రైతు సంక్షేమమే లక్ష్యంగా సకాలంలో సాగునీరు అందిస్తూ,సరైన సమయానికి ధాన్యం కొనుగోలు పూర్తి చేయడంలో ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ చొప్పదండి ని మోడల్ నియోజకవర్గంగా తీర్చి దిద్దాలనే లక్ష్యంతో పని చేస్తున్న ఎమ్మెల్యేకు దేవుడు ఆయురారోగ్యాలు ,ఉన్నత పదవులు ప్రసాదించాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు ముద్దం నగేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుబ్బాసి బుచ్చయ్య,సర్పంచ్ లు వేముల భాస్కర్,రామిడి రాజిరెడ్డి, రేండ్ల శ్రీనివాస్,చిందం ఆంజనేయులు,మాజీ జెడ్పిటిసి సత్తు కనకయ్య, పడాల రాజన్న,రేండ్ల రాజిరెడ్డి, సాగి అజయ్ రావు,గుజ్జుల బాపురెడ్డి,రొమాల రమేష్,రాచమల్ల భాస్కర్,కడారి కనకయ్య,నాయకులు తదితరులు పాల్గొన్నారు

మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలి

మల్యాల/ ప్రభాత వార్త :

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం కొండగట్టు అర్బన్ పార్కు లో అటవీశాఖ అధికారులు మొక్కలు నాటారు, అడవులను ప్రతి ఒక్కరు రక్షించుకోవడంతోపాటు భావితరాలకు మొక్కలు నాటి వాటిని సంరక్షించి పర్యావరణానికి పాటుపడాలని డివ్యూటీ రేంజ్ అధికారి శ్రీనివాస్ అన్నారు, కార్యక్రమంలో దేవి దాస్ సుబ్బారావు శ్రీకాంత్ ఫారెస్ట్ బీట్ అధికారులు అశ్విని ప్రవీణ్ కుమార్ ఫిరోజ్ రాజేశం గోపాల్ పాల్గొన్నారు,,

ప్రకృతి విపత్తుల సమయంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

-కలెక్టర్ కె.హరిత

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 5, ప్రభాతవార్త :



ప్రకృతి విపత్తుల సమయంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా ఎస్పి నితికా పంత్, అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరదలు, విపత్తులు సంభవించినప్పుడు అధికారులు అప్రమత్తంగా ఉండి అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని తెలిపారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో వర్షాకాలం ప్రారంభానికి ముందే మరమ్మత్తులు పూర్తి చేయాలని, అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో వరదల నుండి ప్రజలను రక్షించడానికి బోట్లు, లైఫ్ జాకెట్లు, అవసరమైన పరికరాలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. శిక్షణ పొందిన సిబ్బందిని సహాయక చర్యలకు అందుబాటులో ఉంచాలని, పంచాయతీ రాజ్, ఇంజనీరింగ్, రహదారులు భవనాల శాఖల ఆధ్వర్యంలో రహదారులు, కల్వర్టులు, లోలెవెల్ వంతెనల మరమ్మత్తులు చేపట్టాలని, కల్వర్టులలో పైపులలో ఉన్న చెత్తను తొలగించాలని తెలిపారు. మిషన్ భగీరథ శాఖల అధికారులు తమ పరిధిలోని ట్యాంకులు, పైప్ లైన్ల మరమ్మతులు చేయాలని, వర్షాకాలంలో నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో లోతట్టు ప్రాంతాలను గుర్తించి అవసరమైన రక్షణ చర్యలు తీసుకోవాలని, నాలా లలోని పూడికను తొలగించాలని, మురుగు కాలువలను శుభ్రం చేయాలని, అవసరమైన బ్లీచింగ్ పౌడర్, దోమల మందులు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో చెరువులు, కాలువల మరమ్మత్తులు, ప్రాజెక్టుల గేట్ల మరమ్మత్తులు చేయాలని, ప్రాజెక్టులోనికి వచ్చే వరదలపై సమీక్షించుకోవాలని, ప్రాజెక్టు క్రింద ఉన్న గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. మత్స్య శాఖ ఆధ్వర్యంలో గజ ఈతగాళ్లను గుర్తించి సిద్ధం చేయాలని, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నెలలు నిండిన గర్భిణులను వరదలు సంభవించే ప్రాంతాల నుండి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, డయాలసిస్, ఆస్తమా రోగులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవసరమైన విత్తనాలు, ఎరువులను సిద్ధం చేయాలని, వరదల కారణంగా పంటలు మునిగే ప్రాంతాలను ముందుగానే గుర్తించి ఆయా గ్రామాల జాబితాను సిద్ధం చేయాలని తెలిపారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో వంగిన విద్యుత్ స్తంభాలు, వదులుగా ఉన్న విద్యుత్ తీగలను వెంటనే మరమ్మత్తు చేయాలని తెలిపారు. పోలీస్, రెవెన్యూ అధికారులు సమన్వయంతో వ్యవహరించి వరదలు, విపత్తులు సంభవించినప్పుడు జనజీవనానికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వామ్యం కావాలి

కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి: జూన్ 05, ప్రభాతవార్త:



ప్తర్యావరణ వారోత్సవాలు ఘనంగా నిర్వహణ పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని జిల్లా పిలుపునిచ్చారు. "ప్రజా పాలనప్రగతి ప్రణాళిక"లో భాగంగా శుక్రవారం మామడ మండలం ఆరేపల్లి గ్రామంలో పర్యావరణ వారోత్సవాలు, అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి హాజరైన అధికారులకు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణ కాలుష్యం వల్ల వాతావరణంలో ప్రమాదకర మార్పులు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పచ్చదనం పెంచాలని, పుట్టినరోజున మొక్క నాటి సంరక్షించాలని సూచించారు. రైతులు పంట వ్యర్థాలు కాల్చవద్దని, ప్లాస్టిక్ వాడకానికి ప్రత్యామ్నాయాలు పాటించాలని కోరారు. ప్లాస్టిక్ వల్ల కాలుష్యంతో పాటు అనారోగ్య సమస్యలు వస్తాయని హెచ్చరించారు.జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ఇంటి నుంచే మొదలుకావాలని అన్నారు. ప్రమాదవశాత్తు అడవులు దగ్ధమవడం వల్ల పర్యావరణానికి నష్టం జరుగుతోందని, ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. ప్లాస్టిక్‌ను పూర్తిగా నిర్మూలించాలని పిలుపునిచ్చారు. అనంతరం అధికారులతో కలిసి పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేశారు. కళాజాత బృందాలు పర్యావరణంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాయి. కలెక్టర్, ఎస్పీ, అటవీ అధికారి సుశాంత్ సుఖదేవ్ బోబడే, సీనియర్ సివిల్ జడ్జి రవీందర్, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఎఫ్డిఓ నాగిని బాను, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు మొక్కలు నాటారు.అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 202526 ఆర్థిక సంవత్సరం నాల్గవ త్రైమాసిక డిసిసి, డిఎల్ఆర్సి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ, బ్యాంకుల సహకారంతోనే ప్రజల ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను అర్హులైన పేదలకు చేరవేయాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉందని స్పష్టం చేశారు.

పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య

లక్షెట్టిపేట, జూన్ 5, ప్రభాతవార్త:



పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా శుక్రవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలం వెంకట్రావుపేట గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన గ్రామసభ కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు రావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారి, ఎపిఓ, పంచాయతీ కార్యదర్శి, గ్రామ సర్పంచ్, అధికారులతో కలిసి హాజరై స్వచ్ఛ గ్రామం సురక్షి త జలవాయు పథకంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, ప్రత్యామ్నాయమైన పర్యావరణహిత వస్తువులను వినియోగించడం ద్వారా ప్రకృతిని కాపాడుకోవాలని తెలిపారు. చెట్లు నాటడమే కాకుండా నీటిని పొదుపుగా వినియోగించాలని, ప్రతి వర్షపు నీటి బొట్టును భూమిలో ఇంకేలా కృషి చేయాలని, ప్లాస్టిక్ కవర్లు, సంచులు, బాటిళ్లు వినియోగించడం వలన పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని, ప్లాస్టిక్ వస్తువులను నిషేధించాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణలో భాగంగా పొడి, తడి, శానిటరీ, ప్రత్యేక సంరక్షణ వ్యర్థాలుగా వేరు చేయడం ద్వారా పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పవచ్చని, కాలువల శుభ్రత, నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలని, దోమల వ్యాప్తిని అరికట్టేందుకు పరిశుభ్రత పాటించాలని తెలిపారు. రైతులు శాస్త్రీయ పద్ధతిలో సేంద్రియ వ్యవసాయ సాగు చేయాలని, ఒకే రకమైన పంట కాకుండా పంట మార్పిడి విధానాన్ని అవలంబించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, ఆధునిక సాగు పద్ధతులను అనుసరించాలని తెలిపారు. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని తెలిపారు. రహదారి భద్రత, ట్రాఫిక్ నియమాల పాటింపు ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమం ప్రాముఖ్యత, ఓటరు జాబితా సవీకరణలో ప్రజల భాగస్వామ్యం అవసరాన్ని వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

ఆర్ఎఫ్సీఎల్‌లో మొక్కల నాటే కార్యక్రమం

గోదావరిఖని,ప్రభాతవార్త:



ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్ఎఫ్సీఎల్ లో శుక్రవారం మొక్కల నాటే కార్యక్రమం నిర్వహించారు. సంస్థ సీఈఓ సంజీవ్ గులాటి, యూనిట్ హెడ్ ఎస్.కె. జిందాల్, జీఎం (ఓ అండ్ ఎం) ప్రేమ్ కుమార్తో పాటు విభాగాధిపతులు, ఉద్యోగులు పాల్గొని మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

ఎన్టీపీసీ ధన్వంతరి ఆసుపత్రికి రాష్ట్ర పురస్కారం

ఎన్టీపీసీ,ప్రభాతవార్త:



ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రామగుండం ఎన్టీపీసీ ధన్వంతరి ఆసుపత్రికి తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి పురస్కారం లభించింది. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణ, వ్యర్థాల నిర్వహణ, హరిత కార్యక్రమాల అమలులో విశేష కృషి చేసినందుకు ఈ గౌరవం దక్కింది.రాష్ట్ర మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా ఈ అవార్డును డాక్టర్ ఐ.ఆర్. లాహిరి స్వీకరించారు.

పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే

కాల్వశ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండలం లోని గంగారం గ్రామంలో శుక్రవారం పెద్దమ్మ తల్లి బోనాల మహోత్సవం సందర్భంగా స్థానిక నాయకులతో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి ఆశీర్వాదాలతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు చేసినట్లు ఆయన తెలిపారు అనంతరం ఎమ్మెల్యే విజయ రమణారావు శాలువాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు గోపగాని సారయ్య గౌడ్ గ్రామ సర్పంచ్ రేకుల జ్యోతి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గజనవేన సదయ్య, ఉప సర్పంచ్ మేడి అశోక్ ,కాల్వశ్రీరాంపూర్ సర్పంచ్ బంగారి రమేష్, స్థానికముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలి

ఓదెల,ప్రభాతవార్త:

ఓదెల మండల కేంద్రంలోని ప్రభుత్వరంగ సంస్థల ప్రధానోపాధ్యాయులతో ఓదెల గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కనికి రెడ్డి సతీష్ మాట్లాడుతూ ఈ విద్యాసంవత్సరం మొదలు కాబోతున్న సందర్భంగా స్కూల్స్ కాలేజీ ల పరిస్థితులు తెలుసుకొని మన గ్రామం లోని అన్ని విద్యాసంస్థలలో విద్యార్థుల పై శ్రద్ధ తీసుకోవాలని చదువులో వెనుకబడిన విద్యార్థులను ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని గ్రామాల్లోని ప్రజలు దాదాపుగా వ్యవసాయం కూలీ పనులు చేసుకుంటారని కావున పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని గ్రామానికి మంచి పేరు తీసుకు రావాలని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించడానికి అందరూ సహకరించాలని అలాగే ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపల్ లు మరియు కాలేజీ ప్రిన్సిపల్ లకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అమరేందర్ జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు పద్మ ప్రిన్సిపాల్ సిద్దయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకట లక్ష్మణ్, రవి,శ్రీనివాస్,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

జూనియర్ సివిల్ జడ్జి వినుకొండ మాధవి





మెట్ పల్లి కల్చరల్, ప్రభాతవార్త: మన చుట్టూ ఉన్న గాలి, నీరు, నేల, చెట్లు , వన్య ప్రాణులను సంరక్షించ డమే పర్యావరణ రక్షణ అని, ఇది మన అందరి బాధ్యత అని మెట్ పల్లి జూనియర్ సివిల్ జడ్జి వినుకొండ మాధవి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆమె మెట్ పల్లి కోర్టు ఆవరణలో అటవీశాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పర్యావరణ సమతౌల్యాన్ని కాపాడటానికి, మొక్కలు నాటడంతో పాటూ కాలుష్య నివారణకు భారత ప్రభుత్వం ఖిపర్యావరణ పరిరక్షణ చట్టం 1986 తీసుకువచ్చిందన్నారు. మానవ మనుగడకు, ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం పర్యావరణ రక్షణ అత్యంత ఆవశ్యకమని అన్నారు. నేడు కాలుష్యం, అడవుల నరికివేత వల్ల ప్రకృతి సమతౌల్యం దెబ్బతింటోందని దీనిని నివారించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమం లో అటవీ శాఖ అధికారులు అరుణ్ కుమార్, మోనిక, చైతన్యశ్రీ, ప్రదీప్, మధుసూదన్, సాయిరాం, నవీన్ కుమార్, గణేష్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి రామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్, న్యాయవాదులు జిల్లా వెంకటేశ్వర్లు, మగ్గిడి వెంకట నర్సయ్య, కుమారం శ్రీనివాస్, గంద్ర ప్రవీణ్ రావు, గడ్డం శంకర్ రెడ్డి, పోలకొండ దయాకర్ వర్మ, బోడ లక్ష్మణ్, బద్దం లక్ష్మారెడ్డి, ఒజ్జెల శ్రీనివాస్, పసునూరి సుదర్శన్, నేరెళ్ల శ్రీధర్, మన్నె గంగాధర్, బిగుల్లా శంకర్, నీరటి రమణ, తలారి రాజశేఖర్, ఆకుల సురక్ష, మామిడిపల్లి విజయలక్ష్మి, కాజీపేట స్రవంతి, మాలేపు సంధ్యారాణి, మరియు కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో చెట్లే కీలక పాత్ర

వనమహోత్సవంలో కమిషనర్ డి. శ్రీనివాస్ గౌడ్



మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త: పర్యావరణ సమతుల్యాన్ని కాపాడడంలో చెట్లే కీలక పాత్ర పోషిస్తాయని మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మెట్‌పల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రెవెన్యూ డివిజనల్ కార్యాలయ ఆవరణలో వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి మొక్కలు నాటారు ఈ సందర్భంగా కమిషనర్ డి. శ్రీనివాస్ మాట్లాడుతూ చెట్లు మానవ జీవితానికి అత్యంత అవసరమని పేర్కొన్నారు. చెట్లు ప్రాణ వాయువును అందించడంతో పాటు వాయు కాలుష్యాన్ని తగ్గించి, భూగర్భ జలాల సంరక్షణకు దోహదపడతాయని తెలిపారు. అంతేకాకుండా ఉష్ణోగ్రతలను నియంత్రించి పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.వర్షపాతం పెరగడానికి, జీవ వైవిధ్య పరిరక్షణకు చెట్లు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్న ఆయన, భావితరాలకు స్వచ్ఛమైన మరియు హరిత వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఒంకారి నవీన్, వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, డీఈ నాగేశ్వరరావు, ఇన్‌చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ సి.హెచ్. రాజ్‌కుమార్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ విష్ణు, జూనియర్ అసిస్టెంట్ విజయ్, ఇన్‌చార్జి శానిటేషన్ జువాన్ ముజీబ్, మెప్మా ఆర్పీలు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ఎంపిపో ప్రదీప్ కుమార్.



మెట్‌పల్లి, ప్రభాతవార్త: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని, మొక్కల సంరక్షణకు ప్రతీ ఒక్కరూ పాటుపడాలని మండల పంచాయతీ అధికారి ప్రదీప్ కుమార్ అన్నారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవం సంద ర్భంగా మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో శుక్రవారం సర్పంచ్ చిట్యాల రాజారామ్ ఆధ్వర్యంలో జరిగిన గ్రామ సభకు ఎంపిపో ప్రదీప్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈసందర్భంగా గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించగా..ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎంపిపో ను గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సన్మానించారు.ఈసంద్భర్భగా ఎంపిపో మాట్లా డుతూ..గ్రామంలో పరిసరాల పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలని, ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలు పెంచాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ కసాడి తిరుపతి, పంచాయతీ కార్యదర్శి మహేష్ రెడ్డి,నాయకులు కేసిరెడ్డి నవీన్ రెడ్డి, ఉమ్మడి సుధాకర్, సుక్క సాగర్, దుద్దుల తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల పక్షపాతి పొలాస శకుంతల

ఆమె మృతి తీరని లోటు

ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు ఎండి మోలానా



మల్లాపూర్ ప్రభాతవార్త మల్లాపూర్ మండల కేంద్రంలోని ఇటీవల మృతి చెందిన పొలాస శకుంతల కార్మికుల పక్షపాతి అని ఏఐటియుసి రాష్ట్ర నాయకులు ఎండి మోలానా శుక్రవారం ఆమె మృతికి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక కార్మిక కార్యాలయంలో నిర్వహించి మాట్లాడుతూ కార్మికుల గురించి గల్లి నుంచి ఢిల్లీ దాకా ఉద్యమాలు చేసిందని ఆమె అందరికీ ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు ఎండి ఆలీ, కుటుంబ సభ్యులు పొలాస చంద్రయ్య ,పొలాస రాజశేఖర్, పొలాస రాజేశ్వర్, బీడీ టేకేదారులు కిష్టయ్య, రాజేష్ ,సతీష్ ,శంకర్ ,రమేష్, శ్రీనివాస్ ,మనోజ్, వివేక్, మహేష్ మరియు చైకర్స్ ప్యాకర్లు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ స్కాలర్షిప్‌కు ఎంపికైన విద్యాని

మెట్‌పల్లి,ప్రభాతవార్త:

మండలంలోని సత్తక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తోగిటి విద్యాని అనే విద్యార్థిని కేంద్ర ప్రభుత్వం అందించే మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ కు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.మెట్పల్లి మండలం నుంచి ఎంపికైనటువంటి ఏకైక విద్యార్థి తోగిటి విద్యానిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, సర్పంచ్ మిట్టపల్లి మహేందర్ ,ఉపాధ్యా యులు, గ్రామ ప్రజలు అభి నందించినారు. ప్రభుత్వం అందించి నటువంటి సదుపాయాలు స్కాలర్షిప్లను పేద విద్యార్థులు అందుకొని వారు భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగడానికి ప్రభుత్వ పాఠశాల లోనే విద్యార్థులను చదివించాలని సూచించారు.



మెట్‌పల్లి వార్త

బాశెట్టి హరీష్‌కు ఉత్తమ పాత్రికేయ పురస్కారం

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త:



జాతీయ తెలుగు సారస్వత పరిషత్, తెలుగు భాషా చైతన్య సమితి సంయుక్త ఆధ్వర్యంలో శ్రీకాళహస్తిలో నిర్వహించిన వార్షిక ఉత్తమ పాత్రికేయ పురస్కార ప్రదానోత్సవంలో ప్రముఖ జర్నలిస్ట్ బాశెట్టి హరీష్‌కు ఉత్తమ పాత్రికేయ పురస్కారం అందజేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన సలహాదారు మహమ్మద్ అహ్మద్ షరీఫ్, శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, తిరుపతి పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమ వెన్నం పురస్కారాన్ని ప్రదానం చేసి సత్కరించారు. ఈ సందర్భంగా జాతీయ తెలుగు సారస్వత పరిషత్ అధ్యక్షుడు కేశిరాజు రాంప్రసాద్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పాత్రికేయుల సేవలు కీలకమని పేర్కొన్నారు. సమాజ చైతన్యానికి తోడ్పడుతున్న జర్నలిస్టులను గౌరవించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జ్యోతి దినపత్రిక సంపాదకులు నాంపల్లి శ్రీనివాస్‌తో పాటు పలువురు ప్రముఖులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

మాజీ మావోయిస్టు నేత దేవ్ జీని పరామర్శించిన కల్వకుంట్ల కవిత

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త:



అనారోగ్యంతో బాధపడుతున్న మావోయిస్టు పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్ జీని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత శుక్రవారం పరామర్శించారు. కొంపల్లిలోని ఆర్క్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న దేవ్ జీని కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దేవ్ జీకి అందుతున్న వైద్య సేవల గురించి ఆస్పత్రి వైద్యులు డాక్టర్ హేమ-రఘును అడిగి వివరాలు తెలుసుకున్నారు. వైద్యులు అందించిన సమాచారాన్ని తెలుసుకున్న కవిత, ఆయన ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. దీర్ఘకాలంగా ప్రజా ఉద్యమాలతో అనుబంధం కలిగిన దేవ్ జీ అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్న నేపథ్యంలో కవిత ఆస్పత్రికి వెళ్లి పరామర్శించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా దేవ్ జీ కుటుంబ సభ్యులతో కూడా మాట్లాడి ధైర్యం చెప్పారు. ఆయనకు అవసరమైన అన్ని రకాల వైద్య సహాయం అందించాలని వైద్యులను కోరినట్లు తెలిసింది.

ఘనంగా టిఆర్ఎస్ జెండా ఆవిష్కరణ

గంభీరావుపేట, ప్రభాతవార్త:

తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ జెండా ఆవిష్కరణ శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగింది. టిఆర్ఎస్ రాష్ట్ర మరియు జిల్లా నాయకులు ముందుగా అంబేద్కర్, గాంధీ, తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాలలు వేసి అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. టిఆర్ఎస్ మండల ఇంచార్జ్ కూర సురేష్ పటేల్ ఆధ్వర్యంలో జెండా పండుగ నిర్వహించగా ముఖ్య అతిథులుగా టిఆర్ఎస్ రాష్ట్ర అబ్జర్వర్ ధరణి రాణి. జిల్లా ఇన్చార్జిలు వరద సతీష్. సుధాకర్, సుమలత శర్మ. మజీద్. సంపత్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జెండా పండుగ వైభవంగా కొనసాగుతుందని అన్నారు. తెలంగాణ ప్రజల హక్కులు, ఆత్మగౌరవ పరిరక్షణ కోసం తెలంగాణ రక్షణ సేన పార్టీ ఏర్పాటైందని తెలిపారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాటికి ఉద్యమకారులు, అమరుల కుటుంబాలకు గతంలో ఇచ్చిన



హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెన్షన్లు, ఇళ్ల స్థలాలు, గుర్తింపు కార్డులు ప్రకటించాలని కోరారు. ప్రభుత్వం అమలు చేయని పక్షంలో తెలంగాణ ఉద్యమ తరహాలో ప్రభుత్వంపై ఉద్యమించడం జరుగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు భూస వేణు. ఎర్ర నరసయ్య, సుధాకర్, శివమాల, పాపారావు. పల్లె బాలయ్య లతోపాటు వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు

డివైడర్ మధ్యలో మొక్కలు నాటండి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) జంక్షన్ సుందరీకరణ పనుల్లో భాగంగా ఏర్పాటు చేసిన డివైడర్ల మధ్యలో మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) జంక్షన్ లో సిరిసిల్ల మున్సిపల్ ఆధ్వర్యంలో జంక్షన్ సుందరీకరణ, జోట, వస్త్ర పరిశ్రమలో వస్త్ర ఉత్పత్తితో వివిధ దశలకు సంబంధించిన విగ్రహాలు, గ్రీనరీ, మొక్కల ఏర్పాటు పనులు కొనసాగుతుండగా, శుక్రవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. వస్త్ర పరిశ్రమలో వస్త్ర ఉత్పత్తిలో వివిధ దశలకు చెందిన విగ్రహాలు ఏర్పాటు చేయగా. వాటిని క్షేత్రస్థాయిలో



పరిశీలించి, అధికారులను అభినందించారు. జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన డివైడర్ల మధ్యలో మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ సూచించారు. త్వరితగతిన అన్ని సుందరీకరణ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పరిశీలనలో మున్సిపల్ కమీషనర్ ఖదీర్ పాషా, సిరిసిల్ల తహసీల్దార్ మహేష్, డీఈ వాణి, తదితరులు ఉన్నారు.

త్వరిత గతిన ధాన్యం తరలించాలి

జిల్లా అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములో రైతుల నుంచి సేకరించిన వరి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్ నిర్వాహకులకు సూచించారు. మండలములోని కంది కట్కూరు, వంతడుపుల కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఆయన పరిశీలించారు.కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి సంబంధించి ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు.కొనుగోలు కేంద్రాల్లో ఉన్న కొద్దిపాటి ధాన్యాన్ని త్వరగా తూకం వేసి తరలించాలని, రైతులకు క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు.తూకం వేసిన ధాన్యం లోడింగ్ చేయడం,లారీలు, ట్రాక్టర్ ల ద్వారా మిల్లులకు తరలించే ఏర్పాట్లు చేయాలనీ సూచించారు.కొనుగోళ్ల ప్రక్రియ త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు.అనంతరం సిబ్బందితో మండల కేంద్రములో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏ పి ఎం కుమారస్వామి,సీ సీ లు,నిర్వాహకులు,రైతులు ఉన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు మొక్కలు పెంచి పర్యావరణాన్ని పరిరక్షిస్తేనే మానవ మనుగడ సాధ్యమని బీజేపీ నియోజక వర్గ జాయింట్ కన్వీనర్ స్వామి సూచించారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండలములోని రహీంఖాన్ పేటలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలోబత్తిని సాయి గౌడు,బొల్లం రాజు,జెట్టి హరికృష్ణ, జెట్టి రాజు,జెట్టి రామస్వామి,చక్రాల దుర్గయ్య,తాడూరి కనకయ్య,తొత్తల ఎల్లయ్య,కంఠం అజయ్ పాల్గొన్నారు.



కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో ఉపకార వేతనాల పంపిణి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని బి సి యు పరిదిలో కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో27మంది పాడి రైతుల పిల్లలకు 21 వేల 600 రూపాయలను శుక్రవారం అందించారు.ఈ కార్యక్రమానికి అగ్రహారం మేనేజర్ జి రవీందర్ అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పాడి రైతుల అభ్యున్నతికి కరీంనగర్ డైరీ పని చేస్తుందని సూచించారు.ఇందులో భాగంగా విద్యార్థులకు ఉపకార వేతనాలు నగతు ప్రోత్సాకాలు అందజేశామన్నారు.ఈ కార్యక్రమంలో ఎం సి సి అసిస్టెంట్ మేనేజర్ రాజిరెడ్డి,రూట్ సూపర్ వైజర్ సి హెచ్ వెంకట్ రాంరెడ్డి,వెటర్నరీ అసిస్టెంట్లు ఎం డి ఆరీఫ్,ఎం వంశీ పాడి రైతులు పాల్గొన్నారు.

బి ఆర్ ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు చేయాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



: పార్టీ సభ్యత్వ నమోదును ప్రతి కార్యకర్త అధిక సంఖ్యలో నమోదు చేయించాలని నియోజకవర్గ ఇన్చార్జ్ తుల ఉమా అన్నారు. పట్టణంలోని 6 వ,21 వ ,25 వ,32 వ,36 వ వార్డులో శుక్రవారం పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియ సమీక్ష సమావేశంలో ముఖ్య అతిథులుగా నియోజకవర్గ సభ్యత్వ నమోదు ఇంచార్జ్ తుల ఉమా గారు, పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇన్చార్జి మాట్లాడుతూ పార్టీ బలోపేతంకు ప్రతి ఒక్కరు సభ్యత నమోదును అధిక సంఖ్యలో నమోదు చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ , బిఆర్ఎస్ పార్టీ పట్టణ కార్యదర్శి మ్యాన రవి , కౌన్సిలర్ సభ్యులు దూడం రజిని శ్రీనివాస్ , ఎలుక వెంకటేశం , బింగి రాంబాబు , కల్లూరి రేణుక రాజు, సయ్యద్ అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త

సాంకేతిక ఆధునీకరణకు టీజీఎన్పీడీసీఎల్ పెద్దపీట.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.



.విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయమైన సేవలు అందించడంతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేయడమే టీజీఎన్పీడీసీఎల్ ప్రధాన లక్ష్యమని సంస్థ సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి పునరుద్ఘాటించారు.శుక్రవారం తంగళ్లపల్లి మండలంలోని రాంచంద్రాపూర్ 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రంలో ఫీడర్ల వారిగా ఏర్పాటు చేసిన బ్రేకర్ లను ప్రారంభించారు. దీని వలన పరిశ్రమలకు, గృహాలకు,వ్యవసాయానికి ప్రత్యేక ఫీడర్లు అందుబాటులోకి వచ్చాయని తద్వారా విద్యుత్ అంతరాయాలు గణనీయంగా తగ్గుతాయని చెప్పారు.అనంతరం నేరెళ్ల విద్యుత్ ఉపకేంద్ర పరిధిలో ఏర్పాటు చేయనున్న 1.4 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్రాజెక్టు స్థలాన్ని పరిశీలించి, పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని చెప్పారు . ఈ కార్యక్రమంలో డి ఈ అంజయ్య, ఏడీఈ గోపీనాథ్,కో ఏ డి ఈ రాజలింగు,ఏఈ మధుకర్ విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

గౌడ సంఘం నూతన కార్యవర్గానికి కాంగ్రెస్ నేత సత్కారం



.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త

..తంగళపల్లి మండలం గోపాల్ రావు పల్లె గ్రామ గౌడ సంఘం నూతన కార్యవర్గానికి కాంగ్రెస్ నాయకులు మిరాల శ్రీనివాస్ యాదవ్ సత్కారం చేసి శుభాకాంక్షలు తెలిపారు.గౌడ సంఘం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన బోలుగం లచ్చయ్య గౌడ్, ఉపాధ్యక్షులు బోలుగం రాజు గౌడ్ లను శ్రీనివాస్ యాదవ్ శాలువాలతో సన్మానం చేశారు.ఈ సందర్భంగా గౌడ సంఘానికి ఎలాంటి సమస్యలు ఉన్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు జలగం ప్రవీణ్ టోనీలకు దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధికి కృషి చేస్తానని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ కోడి శ్రీకాంత్,మాజీ వార్డ్ మెంబర్ కొండేవేని పర్శయ్య యాదవ్,బోలుగం సందీప్ గౌడ్,రంగు మని గౌడ్,బోలుగం అరుణ్ గౌడ్, హేమత్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్,దూది రామచేంద్రం,గంగాధర మహిపాల్ తదితరులు పాల్గున్నారు

ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి హామీ

టీజీ అండ్ పి డి సి ఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తానని టీజీ ఎన్ పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి హామీ ఇచ్చారు. జిల్లాలో శుక్రవారం పర్యటించిన సందర్భంగా విద్యుత్ ఉద్యోగులు తమ ఇబ్బందులను సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు . రెగ్యులర్ యం.డి లేనందున్న వార్షిక వేతన పెరుగుదల, ఏ జి ఐ ఇంక్రిమెంట్,ఆర్జిత సెలవుల అప్పగింత, పిల్లల సంరక్షణ సెలవు ల సమస్యలు తెలపగా సీఎండీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు .

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

గన్ పార్క్‌లో మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జగిత్యాల పట్టణ కేంద్రంలోని గన్ పార్క్‌లో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన మరియు హరిత వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కలెక్టర్ సూచించారు. పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో చెట్ల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్న కలెక్టర్, మొక్కల పెంపకం ద్వారా కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు జీవ వైవిధ్యాన్ని పరిరక్షి ంచవచ్చని తెలిపారు. జిల్లాలో హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజలు భాగస్వాములు కావాలని



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) బి. రాజ గౌడ్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జగిత్యాల మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతతోనే గ్రామీణాభివృద్ధి

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా మండల,గ్రామ మహిళా సమాఖ్యల ప్రతినిధులు బాధ్యతాయుతంగా కృషి చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి యం.రఘువరణ్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని జిల్లా మహిళా సమాఖ్య సమావేశ మందిరంలో నిర్వహించిన మండల సమాఖ్యల ప్రథమ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.గ్రామీణ ప్రాంతాల ఆర్థిక పురోభివృద్ధిలో మహిళా సంఘాల పాత్ర ఎంతో కీలకమైనదని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా డిఆర్‌డిఓ మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుత సీజన్‌లో ఏర్పాటు చేసిన 141 ఐకేపీ కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 13.50 లక్షల క్వింటాళ్ల ధాన్యాన్ని విజయవంతంగా కొనుగోలు చేసినట్లు వెల్లడించారు.ఈ కొనుగోలు ప్రక్రియను అప్రతిహతంగా సాగించి విజయవంతం చేసిన ఏపీఎంలు,సీసీలు,కమిటీ సభ్యులు,వీఓఏలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద 342 గ్రామ సమాఖ్య భవనాలు మంజూరయ్యాయని,సమాఖ్య సభ్యులు స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఈ భవన నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.గ్రామీణ మహిళల సాధికారత కోసం ఇంకా సంఘాల్లో చేరని వారిని గుర్తించి, వారిని సభ్యులుగా చేర్పిస్తూ కొత్తగా ఖిస్నేహ సంఘాలుఖి ఏర్పాటు చేయాలన్నారు.మహిళా సమాఖ్యల రవాణా సౌకర్యార్థం ప్రతి మండల సమాఖ్యకు ఆర్టీసీ బస్సులు కేటాయించామని,వీటికి సంబంధించిన నెలవారీ అద్దెను ప్రభుత్వమే భరిస్తోందని పేర్కొన్నారు.జెండర్ రిసోర్స్ సెంటర్స్,సీఎంటీసీ కేంద్రాల బలోపేతంతో పాటు స్త్రీనిధి రుణాల మంజూరు,బకాయిల వసూళ్లపై నిరంతరం సమీక్షి ంచుకోవాలని సూచించారు.అనంతరం జిల్లా అదనపు ప్రాజెక్టు అధికారి పి.సునీత మాట్లాడుతూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి గానూ జిల్లాకు 793.74 కోట్ల బ్యాంక్ లింకేజీ లక్ష్యాన్ని నిర్దేశించడం జరిగిందని,ఈ టార్గెట్‌ను వంద శాతం అధిగమించేలా మండల సమాఖ్యలు,సిబ్బంది సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఇందిరా మహిళా శక్తిఖి పథకం ద్వారా మహిళలు వినూత్న ఆదాయాభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఆకాంక్షించారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సమావేశంలో పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక అవగాహన కల్పించారు. నాలుగు రకాల చెత్త సేకరణ విధానంపై ప్రజల్లో చైతన్యం తేవడానికి రూపొందించిన ప్రత్యేక పోస్టర్లు,కరపత్రాలను ఈ సందర్భంగా అధికారులు,ప్రతినిధులు ఆవిష్కరించారు.ఈ సమాలోచనల సదస్సులో జిల్లా డీపీఎంలు నారాయణ,నాగేశ్వర్ రావు,స్త్రీనిధి ఆర్ఎం నారాయణ,స్వచ్ఛ భారత్ మిషన్ జిల్లా కోఆర్డినేటర్ హరిణి,ఏపీఎంలు వి.గంగాధర్, త్రివేణి,హుస్సేన్,చక్రవర్తి,జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు డి.సరోజ,కార్యదర్శి ఆమనీ,పద్దెనిమిది మండలాల సమాఖ్య అధ్యక్షురాళ్లు,జిల్లా కార్యాలయ సిబ్బంది ఆర్.భాగ్య,జి.రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

తాళ్ల ధర్మారం ట్రాక్టర్ యూనియన్ నూతన అధ్యక్షుడిగా నల్ల గంగా రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

బీర్ పూర్ ప్రభాత వార్త.

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తాళ్ల ధర్మారం గ్రామ ట్రాక్టర్ యాజమాన్యాలు, కార్మికుల సంక్షేమం కోసం పనిచేసే తాళ్ల ధర్మారం ట్రాక్టర్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఘనంగా ఎన్నుకున్నారు. యూనియన్ సభ్యులందరి సమక్షంలో ఏకగ్రీవంగా జరిగిన ఈ ఎన్నికల్లో నూతన బాధ్యతలను ప్రకటించారు.నూతన అధ్యక్షులు గా నల్ల గంగా రెడ్డిఉపాధ్యక్షులు గా గంగాధరి శేఖర్ప్రధాన కార్యదర్శి గా మంగూరం ఎర్రక్యాష్యర్ గా గంగాధరి రాజన్న లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు నల్ల గంగా రెడ్డి మరియు కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ... తమపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించిన యూనియన్ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ట్రాక్టర్ ఓనర్ల, కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటామని, అందరినీ కలుపుకొని యూనియన్ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు.నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యవర్గ సభ్యులకు గ్రామ నాయకులు చల్ల లక్ష్మ ణ్, చల్ల మహేష్ మరియు గ్రామ ప్రముఖులు, ట్రాక్టర్ యూనియన్ సభ్యులు, కార్మికులు పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.



బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరం ముగింపు

విజేతగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన ఉచిత బ్యాడ్మింటన్ వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు ఎంపీడీవో స్వరూప, సర్పంచ్ జీవన్ రెడ్డిలు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎంపీడీవో స్వరూప విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. సీనియర్ బాలుర, బాలికల విభాగాల్లో తొలి ఐదు స్థానాలు సాధించిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకోగా శిక్షణ శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించిన శిక్షకులు, ఫిజికల్ డైరెక్టర్ బూట్ల రాజమల్లయ్యను అధికారులు, తల్లిదండ్రులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నర్సయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త



బాలు యాదిలో...కవితల పోటీలు...

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త







కళాశ్రీ ఈశ్వరమ్మ

సాహిత్య పీఠం అధినేత గుండేటి రాజు, ప్రధాన అడ్మిన్ అయిత అనిత పర్యవేక్షణలో సామాజిక మాధ్యమం వేదికగా స్వర్గీయ పద్మశ్రీ ఎస్.పి. బాల సుబ్రహ్మణ్యం 80 వ జయంతి సందర్భంగా నిర్వహించిన బాలు యాదిలో కవితల పోటీలలో కవులు, కవయిత్రులు దాదాపు 50 మంది పాల్గొన్నారు. ఈ కవితల పోటీల్లో ప్రతిభ కనబర్చిన ప్రథమ విజేత డా. శుభశ్రీ రాజన్, యానం, ద్వితీయ విజేత డా. శ్యామ్ సుందర్, జగిత్యాల, తృతీయ విజేత దికొండ చంద్రకళ హైదరాబాద్ లు గెలుపొందారు. వీరికి పోస్ట్ ద్వారా ప్రశంస పత్రం, మెమోంటో లను పంపించడం జరిగింది. పాల్గొన్న ప్రతిఒక్కరికి అభినంద పత్రాలు కూడా పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన అడ్మిన్స్ మద్దెల సరోజన, లక్కరాజు శ్రీలక్ష్మీ, కటుకం కవిత, పత్తిపాటి రూపలత, అనుశ్రీ, నీరజ చంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ

-ప్రిన్సిపాల్ గోపాల్

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల కొడిమ్యాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం కళాశాల ఆవరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పి. గోపాల్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ బాధ్యత విద్యార్థులపై ఉందని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడం బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. అలాగే కాలుష్య నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బి. భాస్కర్, అధ్యాపకులు కే. వేణు, సిహెచ్ జైపాల్ రెడ్డి, నాంపల్లి, ప్రమోద్ కుమార్, బాలకృష్ణారెడ్డి, జయశీల, అనిల్, తిరుపతి, నర్సయ్య, సుమన్, శ్యాం కుమార్, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

జగిత్యాల ఐ.టి.ఐ, కళాశాలలో జాతీయ అప్రెంటిస్ మేళా

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త

జగిత్యాల పరిసరప్రాంతాల నిరుద్యోగులకు జగిత్యాల జిల్లాలో ఐ టి ఐ ,ఏ టి సి కేంద్రంలో గల ఐ.టి.ఐ పాపైన అభ్యర్థులు, జూలై 2026 పరీక్షలు హాజరు అయ్యే అభ్యర్థులకు" ప్రధాన మంత్రి జాతీయ అప్రెంటీస్ మేళాఖిజరుగుతుందని నిర్వాహకులు తెలిపారు ఈ నెల 8వ తేది సోమవారం,ఉదయం 10 గంటలకు ప్రభుత్వ ఏటిసి నర్సింగపూర్, నిర్వహించడం జరుగు తుందని ఈ ఖిమేళాఖి కు వివిధ కంపని ప్రతినిధులు పాల్గొంటారని.అంప్రెంటిషిప్ చేయగోరు అభ్యర్థులు సరియైన ధృవ పత్రాలతో,అంపెంటిషిప్ రిజిస్ట్రేషన్ కాపీ, ఎస్.ఎస్.సి. మెమో, ఐటిఐ పాస్ సర్టిఫికేటు (ఐటిఐ,కి చెందిన అన్ని ట్రేడులు). ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలతో హాజరు కాగలరని. మరిన్ని వివరాలకు. ఎ.మహేశ్, 9666222621, ఎ.రవి 9885581498 నంబర్లలో ఫోన్ ద్వారా సంప్రదించి ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని ప్రిన్సిపాల్ గంట్యాల రవీందర్ ఓ ప్రకటనలో తెలిపారు.

అభివృద్ధే కనబడటం లేదా...?

-డిప్యూటీ మేయర్ సునీల్ రావు

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:



బీఆర్ఎస్ పార్టీ నాయకులు పది సంవత్సరాలు అధికారంలో ఉండి చేయలేని అభివృద్ధి పనులను ఏడు సంవత్సరాల్లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చేసి చూపించారని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. శుక్రవారం నగరంలో ఏర్పాటు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ పరిదిలో అనేక అభివృద్ధి పనులు జరుగుతూ ఉంటే కళ్ళుండి చూడలేదా, చూసినా కనబడటం లేదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకులు ఎప్పుడు మాట్లాడినా మా ప్రభుత్వం తీసుకొచ్చిన పనులంటూ గొప్పలు చెప్పుకోవడం తప్ప, చేసింది ఏం లేదన్నారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు పనులు చేయకుండా అడ్డుకున్నదెవరని మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు పనులు ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. బండి సంజయ్ నేతృత్వంలో, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కరీంనగర్‌వరంగల్ జాతీయ రహదారి ఏ విధంగా రూపుదిద్దుకుంటుందో కళ్లముందే కనిపిస్తోందని తెలిపారు. గత మూడు సంవత్సరాలుగా పనులు జరుగుతున్నాయని, మరో ఆరు మాసాల్లో ప్రజలకు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. కరీంనగర్‌జగిత్యాల ప్రధాన రహదారి 2,395 కోట్ల రూపాయలతో అన్ని రకాల అనుమతులు తీసుకొని, దాదాపు 300 ఎకరాల భూమి ల్యాండ్ అక్విజిషన్ కింద పూర్తి చేయడం జరిగిందని చెప్పారు. ప్రతిపాదనలు పంపినంత మాత్రాన తమ హయాంలోనే అనుమతులు వచ్చాయి, పనులు ప్రారంభమయ్యాయని చెప్పుకోవడం తగదని అన్నారు. అభివృద్ధిలో ముందుకు పోతుంటే చూసి జీర్ణించుకోలేక చౌకబారు మాటలు మాట్లాతుతున్నారని ధ్వజమెత్తారు.150 కోట్ల రూపాయల తో రైల్వే ఓవర్ బ్రిడ్జ్ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. కరీంనగర్ కు తెచ్చిన యూసిఎఫ్ స్కీంను కూడ తామే తెచ్చామంటరో ఏమో అని ఎద్దేవ చేశారు. కరీంనగర్ నగరంలో విలీన, శివారు గ్రామాల డివిజన్ల సమస్యలు, డంపుయార్డు సమస్యను పరిష్కరించాలనే గొప్ప ఉద్దేశంతో కేంద్రాన్ని మెప్పించి యూసిఎఫ్ స్కీం నిధులు తెచ్చారని కొనియాడారు. సామాజిక బాధ్యత గా సిఎస్ఆర్ స్కీంలో దాదాపు 20 వేల సైకిళ్ళను ప్రభుత్వ పాఠశాలల పేద విద్యార్థులకు అందించిన చరిత్ర బండి సంజయ్ దన్నారు. ఒక వైపు సామాజిక భాధ్యత,మరో వైపు అభివృద్ధి పేరుతో ఏ నాయకులు చేయని విధంగా పనులు చేస్తున్నారని వెల్లడించారు. అభివృద్ధిని ఓర్వలేక, జీర్ణించుకోలేక బీఆర్ఎస్ నాయకులు అవాకులు, చవాకులు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. రాబోవు రోజుల్లో మరెన్నో నిధులు ఏన్నో తెచ్చి గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటారని తెలిపారు. మీడియా సమావేశంలో బీజేపీ కార్పొరేటర్లు,నాయకులు, శ్రేణులు పాల్గొన్నారు..

ప్రతి ఇంటి ముందు ఒక మొక్క నాటి పెంచాలి

చిగురుమామిడి, ప్రభాత వార్త :



చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మార్క రాజ్ కుమార్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరు వారి వారి ఇంటి ముందు ఒక మొక్క నాటి పెంచాలని కోరారు. తడి చెత్త, పొడి చెత్త తో బాటు ఇతర వ్యర్థాలు వేయుటకు ప్రధాన కూడల్లలో ప్రత్యేక టబ్ లను ఏర్పాటు చేయిస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. అనంతరం మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అమృత వర్షిని, ఉపసర్పంచ్ బింగి రాజేంద్రప్రసాద్ వార్డు సభ్యులు శనిగరం రాజయ్య, కనగండ్ల సునీల్, గుడాల ఉమ, బింగి మాధవి స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామ స్థాయి సిబ్బంది గ్రామ ప్రజలందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చిగురుమామిడి మండల కేంద్రం లో సర్పంచ్ ఆకవరం భవాని, ఉపసర్పంచ్ విజయలక్ష్మి, వార్డు సభ్యులు పోతర్ల శివాంజనేయులు, చెరుకు సమ్మయ్య ప్రపంచ పర్యావరణం సందర్భంగా అంగన్వాడీ కేంద్రం ఆవరణం లో మొక్కలు నాటారు.

సర్కారు బడిలో వాలంటీరి పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

-ఎంఈఓ రాపేల్లి శ్రీనివాస్

మానకొండూర్, ప్రభాతవార్త :



మండలంలోని మానకొండూర్, చెంజర్ల, కెల్లేడు, లింగాపూర్, గ్రామాలలోని ప్రాథమిక పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఖాళీగా ఉన్న విద్యా వాలంటీర్ పోస్టులను భర్తీ చేయుటకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మానకొండూర్ ఎంఈఓ రా పెల్లి శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు.విద్యా వాలంటీర్ గా పని చేయుటకు మహిళలు మాత్రమే అర్హులని తెలిపారు.ఇంటర్మీడియట్ లేదా తత్సమాన అర్హత కలిగి ఉండాలి.బ్రిడ్జ్ ప్రాథమిక శిక్షణ లేదా ప్రాథమిక విద్యా కోర్సు శిక్షణ చేసిన వారికి ప్రాధాన్యత అని వారికి గౌరవ వేతనం నెలకు రూ.8 వేలు, ఆయాగా పని చేసే మహిళ కనీస అర్హత 7వ తరగతి ఉత్తీర్ణత అయి ఉండాలన్నారు. వీరికి నెలకు రూ. 6,వేలు గౌరవ వేతనం అందించినట్లు తెలిపారు. నోటిఫికేషన్ నాటికి 18 సంవత్సరాల నుండి 44 సంవత్సరాల లోపు ఉండాలని,స్థానికులకు మాత్రమే ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు.ఎస్సీ,ఎస్టీ, బీసీ,ఈడబ్ల్యూఎస్ వారికి 5 సంవత్సరాల సడలింపుమాజీ సైనిక ఉద్యోగులకు, దివ్యాంగులకు 10 సంవత్సరాల సడలింపు ఉంటుందని పేర్కొన్నారు. ఈనెల 04న నోటిఫికేషన్ విడుదల అయిందని, ఈ నెల 5 నుండి 8 వరకు దరఖాస్తుల స్వీకరణ,9న అర్హుల జాబితా జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ప్రదర్శించబడునని తెలిపారు.దరఖాస్తు చేసుకునేవారు సంబంధిత పత్రాలను జతచేసి సంబంధిత మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఈ నెల 08 సాయంత్రం 5 గంటల లోపు సమర్పించవలెనని ఎంఈఓ తెలిపారు.

మోడల్ స్కూల్ విద్యార్థి మెరిట్ స్కాలర్ షిప్‌కు ఎంపిక

చిగురుమామిడి, ప్రభాత వార్త :



జాతీయ స్థాయి నేషనల్ మీన్స్‌కమ్‌మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ ఎం ఎం ఎస్) పరీక్ష - 2025లో తెలంగాణ ప్రభుత్వ మోడల్ స్కూల్, చిగురుమామిడి మండలం ముల్కనూర్ విద్యార్థిని వి కావ్య శ్రీ అద్భుతమైన ప్రతిభ కనబరిచి స్కాలర్‌షిప్‌కు ఎంపిక కావడం పట్ల పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వ పరీక్షల విభాగం విడుదల చేసిన ఎంపిక జాబితాలో కావ్య శ్రీ పేరు చోటు దక్కింది. ఈ విజయం విద్యార్థిని కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉపాధ్యాయుల మార్గదర్శకత్వానికి నిదర్శనమని పాఠశాల ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు 9వ తరగతి నుండి 12వ తరగతి వరకు సంవత్సరానికి ..12,000 (నెలకు ..1,000 చొప్పున) స్కాలర్‌షిప్ అందించబడుతుంది. ప్రతి సంవత్సరం విద్యా ప్రగతి ఆధారంగా స్కాలర్‌షిప్ పునరుద్ధరించబడుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు.

సర్వాయిపాపన్న మోకుదెబ్బ జిల్లా ఉపాధ్యక్షులుగా ఎగోళం వెంకన్న గౌడ్

తిమ్మాపూర్,ప్రభాత వార్త :

కరీంనగర్ జిల్లా సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంగం జిల్లా ఉపాధ్యక్షులుగా తిమ్మాపూర్ మండలం నెదునూర్ గ్రామానికి చెందిన గీతా వృత్తిదారుడు ఎగోళం వెంకన్న గౌడ్ ను నియమిస్తు నియామక పత్రాన్ని రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జక్కే వీరస్వామిగౌడ్ అందజేశారు.ఈ సందర్భముగా నూతనంగా నియమితులైన వెంకన్న గౌడ్ మాట్లాడుతు సంఘాన్ని గ్రామ స్థాయికి తీసుకెళ్లి సామాన్య గీతా వృత్తి దారునికి న్యాయం జరిగే విదంగా వీరస్వామిగౌడ్ సేవలను అందరికి అందజేస్తానన్నారు. గౌడ సంఘ నేతలకు అందుబాటులో ఉంటు అటు అధికారులతో ఇటు ప్రజా ప్రతినిధులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించటంలో సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము రాష్ట్ర కమిటీ మేరకు సేవ చేస్తామని తెలిపారు. ఈ సంఘానికి ఆకర్షితినై సంగంలో చేరి కరీంనగర్ జిల్లాలో సంఘాన్ని బలోపేతం చేస్తు సేవలు రాష్ట్ర కమిటీ ఆదేశాలు పాటిస్తు సాటి గీతావృత్తి దారులకు సేవలు అందిస్తానని నన్ను నియమించిన అధ్యక్షులు జక్కే వీరస్వామిగౌడ్ కు రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.



కరీంనగర్ వార్త

తేజస్ విద్యార్థులు ఆర్మీ,ఎయిర్ ఫోర్స్‌కు ఎంపిక

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:



కరీంనగర్‌కు తేజస్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తేజస్ శౌర్య 2026 కార్యక్రమంతో జిల్లాకు చెందిన యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు లభించాయని అకాడమీ చైర్మన్ సతీష్ రావు తెలిపారు. శుక్రవారం తేజస్ అకాడమీలో ప్రెస్ మీట్ నిర్వహించి ఆయన వివరాలు వెల్లడించారు...160 మంది అభ్యర్థులు వివిధ రక్షణ దళాల్లో ఉద్యోగాలు సాధించారని చెప్పారు. అకాడమీ నిర్వహించిన శిక్షణా కార్యక్రమాల ఫలితంగానే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. ఈ విజయాలను పురస్కరించుకుని జూన్ 8న కరీంనగర్‌లోని రిక్రూట్‌మెంట్ సెంటర్‌లో తేజస్ శౌర్య 2026 కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు సన్మానం చేయడంతో పాటు వారి తల్లిదండ్రులను ఘనంగా సత్కరించనున్నట్లు వెల్లడించారు. గ్రామీణ యువతకు సరైన మార్గదర్శకత్వం, క్రమశిక్షణతో కూడిన శిక్షణ అందిస్తే రక్షణ రంగంలో ఉన్నత అవకాశాలు సాధించవచ్చన్నారు. యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఇందిరమ్మ చీరల పంపిణి

తిమ్మాపూర్, ప్రభాత వార్త :



కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్ అలుగునూర్ గ్రామ మహిళలకు కార్పొరేటర్ కాల్వ మల్లేశం, పొరండ్ల సింగిల్ విండో చైర్మన్ సింగిరెడ్డి స్వామి రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఇందిరమ్మ చీరలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన బతుకమ్మ చీరల మాదిరిగానే, కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తున్నదని తెలిపారు. డివిజన్ లో దాదాపు 3వేలకు పైగా మంది మహిళలు ఉన్నారనీ, వారందరికీ చీరలు అందించేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. మహిళా సంఘాల సభ్యులు ఆధార్ కార్డు, సంఘాల్లో లేని మహిళలు ఆధార్ కార్డుతో పాటు రేషన్ కార్డు వెంట తెచ్చుకొని చీరను తీసుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ డివిజన్ ప్రెసిడెంట్ సల్ల మహేందర్, సీనియర్ నాయకులు సిల్ల పరశురాములు, దాసం కమలాకర్, లంక రవి, ఎండీ ఫయాజ్, అజ్మత్ అలీ, ఎండి సలీం, సయ్యద్ అఫ్సర్, దీపక్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

గూడూరులో
స్వచ్ఛ గ్రామం కోసం గ్రామసభ

కమలాపూర్: ప్రభాత వార్త.

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం గూడూరులో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా"స్వచ్ఛ గ్రామం – సురక్షితమైన గాలి, నీరు" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ వనజ కళాధర్ ఆధ్వర్యంలో కార్యదర్శి జ్యోతి అధ్యక్షతన జరిగిన ఈ సభలో చెత్త నిర్వహణపై ప్రధానంగా చర్చించారు. కార్యదర్శి జ్యోతి మాట్లాడుతూ, తడి, పొడి, హానికర, మెడికల్ వ్యర్థాలను నాలుగు రకాలుగా వేరు చేసి పంచాయతీ ట్రాక్టర్‌లో వేయాలని సూచించారు."ఇలా చేస్తేనే ఊరు శుభ్రంగా ఉంటుంది, వ్యాధులు తగ్గుతాయి" అని అన్నారు. బదిలీపై వెళ్తున్న ఆమె గూడూరును ఆదర్శ గ్రామంగా తీర్చిద్దాలని కోరారు. నూతన బాధ్యతలు చేపట్టిన కార్యదర్శి స్వప్న రెడ్డి మాట్లాడుతూ, తడి చెత్తను కంపోస్టుగా మార్చుకోవడం, పొడి చెత్తను రీసైక్లింగ్‌కు పంపడం వల్ల ఆదాయం కూడా వస్తుందని చెప్పారు. ప్లాస్టిక్ వాడకం తగ్గించి, ప్రతి ఇంటి ముందు మొక్క నాటాలని పిలుపునిచ్చారు.సర్పంచ్ వనజ కళాధర్ మాట్లాడుతూ, ప్రజల



సహకారంతోనే గూడూరును పరిశుభ్ర గ్రామంగా మార్చగలమని అన్నారు.సభ అనంతరం బదిలీపై వెళ్తున్న జ్యోతికి, కొత్తగా బాధ్యతలు స్వీకరించిన స్వప్న రెడ్డికి సర్పంచ్, వార్డు సభ్యులు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మమత నాగరాజు, వార్డు సభ్యులు పిల్లల రాజు, బయగాని సుమంత్, నడ్డునూరి శివ, బండి నాగరాజు, కన్నూరి శృతి వేణు,బండి సుజాత నవీన్, గాజుల వనమాల నరేష్, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా డిసిసి అధ్యక్షుని
జన్మదిన వేడుకలు

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్. మేడిపల్లి సత్యం పుట్టినరోజు సందర్భంగా జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మోలుగూరి సదయ్య ఆధ్వర్యంలో జమ్మికుంట పాత మజీద్ సర్కిల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్స్ లతో కలిసి కేక్ కట్ చేసి పుట్టినరోజు సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాట్లాడుతూ డాక్టర్ మేడిపల్లి సత్యం విద్యార్థి నాయకునిగా ఉస్మానియా యూనివర్సిటీలో ఎన్నో పోరాటాలు చేసి కాంగ్రెస్ పార్టీ ద్వారా పోటీ చేసి చెప్పదండి ఎమ్మెల్యేగా ఎన్నికై, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా వ్యవహరిస్తున్నారు. వీరి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడాలని వారికి దేవుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని, వారు మరెన్నో ఉన్నంత పదవులు చేపట్టాలని ఈ సందర్భంగా జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ పక్షాన పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు చందా రాజు, దిడ్డి రాము, యట్ల సునీత అశోక్, ఎగేత సుజాత అశోక్, మాచర్ల రాజు, ఒగ్గు రమేష్, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పొనగంటి రవి, జమ్మికుంట మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ గుండెపు సారంగపాణి, యూత్ కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి సజ్జు, యూత్ కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు, ఫిషర్ మెన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పింగి రాకేష్, యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మొహమ్మద్ దౌలత్, యూత్ కాంగ్రెస్ హుజూరాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రోమల రాజకుమార్, జమ్మికుంట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బూడిగే శ్రీకాంత్, సేవాదళ్ జమ్మికుంట మండల అధ్యక్షులు బండి పవన్, సీనియర్ నాయకులు యాగ్గని శ్రీనివాస్, కోలుగురి శ్రీనివాస్, చెంచాల శ్రీనివాస్, బొమ్మకంటి సందీప్, సుధా ఆర్ట్ రవి లతో పాటు పలువురు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం
తల్లి పేరు మీద చెట్లను నాటిన..
బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

జమ్మికుంట,హుజూరాబాద్, ప్రభాతవార్త: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సుపరిపాలన 12 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా, తల్లి పేరు మీద ప్రతి సంవత్సరం చెట్లు నాటాలని ప్రధాని మోడీ పిలుపు మేరకు జమ్మికుంట పట్టణంలోని రామన్నపల్లె ప్రాథమిక పాఠశాలలో బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, సీనియర్ నాయకులు మేడిపల్లి రమేష్ ఆధ్వర్యం లో శుక్రవారం జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి స్థానిక నాయకులతో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి గారు మాట్లాడుతూ పర్యావరణాన్ని, ప్రకృతిని కాపాడుకోవడానికి మన వంతుగా వీలైనన్ని ఎక్కువ మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడం ద్వారా పర్యావరణాన్ని రక్షించవచ్చన్నారు. పర్యావరణ సమస్యలపై ప్రజల్లో అవగాహన పెంచడం, ప్రకృతిని రక్షించేలా ప్రభుత్వాలు, ప్రజలు చర్యలు తీసుకునేలా ప్రోత్సహించడం ద్వారా భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన ఆక్సిజన్ అందుతుందని తెలిపారు. పర్యావరణం అంటే మన చుట్టూ ఉన్న జీవ, అజీవ అంశాల సమాహారం. ఇందులో గాలి, నీరు, నేల, చెట్లు,



జంతువులు, మనుషులు మొదలైనవి ఉంటాయి. పర్యావరణం జీవుల జీవనానికి ఆధారం. పర్యావరణం యొక్క ముఖ్య భాగాలు జీవ అంశాలు – మొక్కలు, జంతువులు, మనుషులు అజీవ అంశాలు – గాలి, నీరు, మట్టి, వెలుగు, ఉష్ణోగ్రత వీటన్నింటినీ కాపాడాలంటే చెట్లను భారీ ఎత్తున నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, సీనియర్ బిజెపి నాయకులు మేడిపల్లి రమేష్, బొనగిరి ప్రణీత్, సింహాద్రి, ఆకుల రాజేందర్, టంగుటూరి రాజ్ కుమార్, కనుమల్ల గణపతి, కైలాసకోటి గణేష్, రాచపల్లి ప్రశాంత్, అడువాల శ్రీధర్, ఆకుల పోచయ్య, శ్రీపర్తి ప్రవీణ్, తుర్పాటి శంకర్, పల్లపు రవి, ఆవుల తిరుపతి యాదవ్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

జమ్మికుంటకు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు
ఇబ్రామ్ శేఖర్ రాక

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో జూన్ 7 ఆదివారం జరుగనున్న సామాజిక పరివర్తన సదస్సుకు బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర రథసారథి ఇబ్రామ్ శేఖర్ ముఖ్య అతిథులుగా, బీఎస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్ బోయిని చంద్రశేఖర్ ముదిరాజ్ విశిష్ట అతిథులుగా హాజరుకానున్నారు.ఈ సంద ర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు మంద సమ్మయ్య మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలోని వినాయక గార్డెన్ లో జరుగుతున్న క్యాడర్ క్యాంపు ఉదయం 9:00 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు జరుగును.టీ టిఫిన్ భోజన వసతి కూడా కలదని తెలిపారు. ఈ కార్యక్రమానికి హుజురాబాద్, కమలాపూర్, వీణవంక, ఇల్లందకుంట, జమ్మికుంట. మండలాల నుండి నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు విద్యార్థులు ఉద్యోగ ఉపాధ్యాయులు, మేధావులు,యువకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో కరీంనగర్ పార్లమెంట్ ఇన్చార్జి దొడ్డె సమ్మయ్య, సీనియర్ నాయకులు మారపల్లి మొగిలయ్య, అసెంబ్లీ ఇన్చార్జి వేల్పుల మల్లేష్, నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు) సీనియర్ నాయకులు ఇదునూరి రమేష్,అసెంబ్లీ ఉపాధ్యక్షులు పెర్క శ్రీనివాస్,అసెంబ్లీ కార్యదర్శి గరిగె చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



హుజూరాబాద్ వార్త



కమలాపూర్ మండలంలో
ప్రీప్రైమరీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

కమలాపూర్: ప్రభాతవార్త.



కమలాపూర్ మండలంలో ప్రీప్రైమరీ తరగతులు మంజూరైన ఎంపీపీఎస్ కమలాపూర్, ఉప్పల్ ఎంపీపీఎస్, ఎస్.సి కాలనీ కమలాపూర్ పాఠశాలల్లో గౌరవ వేతనం ప్రాతిపదికన ఇన్‌స్ట్రక్టర్, ఆయా పోస్టుల భర్తీకి నియామకాలు చేపడుతున్నట్లు మండల విద్యాశాఖ అధికారి కె. శ్రీధర్ తెలిపారు. ఇన్‌స్ట్రక్టర్ పోస్టులకు ఇంటర్మీ డియట్ ఉత్తీర్ణులైన మహిళలు, ఆయా పోస్టులకు 7వ తరగతి ఉత్తీర్ణులైన మహిళలు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. అభ్యర్థుల వయసు 18 నుండి 44 సంవత్సరాల మధ్య ఉండాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు 5 సంవత్సరాలు, దివ్యాంగులకు 10 సంవత్సరాల వయోపరిమితి సడలింపు వర్తిస్తుంది. ఈ పోస్టులకు కేవలం మహిళా అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి.ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత పాఠశాలలో లభించే నిర్ణీత దరఖాస్తు ఫారంలో జూన్ 8, 2026 సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తు సమర్పించాలి. దరఖాస్తుతో పాటు విద్యార్హత ధృవపత్రాలు, జన ధృవీకరణ పత్రం లేదా ఎస్ఎస్సి మెమో, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, నివాస ధృవీకరణ పత్రం, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలను తప్పనిసరిగా జత చేయాలి. అసంపూర్ణ దరఖాస్తులు, గడువు తేదీ తర్వాత అందిన దరఖాస్తులను పరిగణలోకి తీసుకోరని ఎంఈఓ శ్రీధర్ స్పష్టం చేశారు. అర్హత ఉన్న మహిళా అభ్యర్థులు నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

పలు వార్డులలో డ్రైనేజ్ పనులు
పరిశీలించిన మున్సిపల్ చైర్మన్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 6వ,29వ,30వ వార్డులలో డ్రైన్ పనులు, చేతి పంపు రిపేర్ పనులను మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) పరిశీ లించారు. జమ్మికుంట పట్టణ పరిధిలోని 6వ,29వ,30వ వార్డులను సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న వర్షాకాలం దృష్ట్యా డ్రైన్ సమస్యలు ఉండకుండా పేరుకుపోయినటువంటి సిల్టు ను డ్రైన్ నుండి తీస్తున్న పనులను పరిశీలించారు. అనంతరం ప్రస్తుతము ఉన్నటువంటి ఎండాకాలం దృష్ట్యా నీటి కొరతతో ఇబ్బంది పడుతున్నటువంటి పలు వార్డులలో చేతి పంపులు రిపేర్ చేస్తున్నటువంటి పనులను పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి కౌన్సిలర్ మాచర్ల రాజు,శ్రీపతి నరేష్,బోళ్ళ సదానందం తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను పెంచి పర్యావరణాన్ని కాపాడాలి
జిల్లా ఫారెస్ట్ అధికారి శ్రీలత

పైడాపూర్, ప్రభాత వార్త:



మొక్కలను నాటడం ఎంత ముఖ్యమో, వాటిని కాపాడం కూడా అంత ముఖ్యమని, మొక్కలను ప్రతి ఒక్కరూ నాటాలని జిల్లా ఫారెస్ట్ అధికారి శ్రీలత కోరారు. శుక్రవారం మండలంలోని రాయికల్ జలపాతం వద్ద ఫారెస్ట్ అధికారి శ్రీలత మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పర్యావరణాన్ని కాపాడాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్, బీట్ ఆఫీసర్ శ్రీనివాస్, సర్పంచ్ చాడ అఖిల ప్రకాష్ రెడ్డి, వార్డు సభ్యులు, ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

రానున్న భవిష్యత్ తరాల మనుగడకు చెట్లు ఎంతో అవసరం

మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య

పెద్దపల్లి, ప్రభాతవార్త:

రానున్న భవిష్యత్ తరాల మనుగడకు చెట్లు ఎంతో అవసరమని పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య అన్నారు. శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితుల్లో మానవ తప్పిదాల వల్ల పర్యావరణాన్ని విపరీతంగా కలుషితం చేస్తున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దాని ఫలితంగానే తీవ్రమైన ఎండలు, అకాల వర్షాలు కురుస్తూ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలు ప్రశాంతంగా జీవించాలంటే ఇప్పటి నుంచే ప్రకృతిని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మొక్కలు నాటి వాటిని కంటికి రెప్పలా పరిరక్షించాలని పిలుపునిచ్చారు. కేవలం ప్రభుత్వ కార్యాలయాల్లోనే



కాకుండా మన ఇంటి ఆవరణలో, పంట పొలాలలో విరివిగా మొక్కలు నాటడం అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ హరిత కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, అకౌంటెంట్ నాగవేణి, జూనియర్ అసిస్టెంట్లు రమాకాంత్, సురేందర్, హరితహారం ఇంచార్జ్ సదానందం, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద వెల్లడి

పరీక్షల్లో 76.74 శాతం హాజరు నమోదు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: పెద్దపల్లి జిల్లాలో పదవ తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలలో విద్యార్థులు నిబంధనల ప్రకారం పరీక్షలకు హాజరయ్యారని పేర్కొన్నారు. శుక్రవారం నిర్వహించిన పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ తెలుగు పరీక్షకు జిల్లావ్యాప్తంగా మొత్తం 43 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, అందులో 33 మంది విద్యార్థులు



పరీక్షకు హాజరయ్యారని వివరించారు. దీంతో ఈ పరీక్షకు సంబంధించి జిల్లాలో మొత్తం 76.74 శాతం హాజరు నమోదు అయ్యిందని విద్యాశాఖాధికారి స్పష్టం చేశారు. పరీక్షల నిర్వహణకు ముందే అన్ని కేంద్రాల్లో తగిన నిఘా ఏర్పాటు చేశామని, ఇట్టి పరీక్షకు సంబంధించి జిల్లాలో ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని తెలిపారు. పరీక్ష కేంద్రంలో పరీక్షలు అత్యంత ప్రశాంతమైన వాతావరణంలో ముగిశాయని జిల్లా విద్యాశాఖాధికారి జి. శారద ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుని బాధ్యత

అదనపు జిల్లా న్యాయమూర్తి కే. స్వప్న రాణి

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణ దినోత్సవం

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుని బాధ్యత అని అదనపు జిల్లా న్యాయమూర్తి కే. స్వప్న రాణి పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రాంగణంలో పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు జిల్లా న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రకృతి సమతుల్యతను కాపాడటానికి చెట్ల పెంపకం, ప్లాస్టిక్ వినియోగ నియంత్రణ, నీటి సంరక్షణ మరియు పర్యావరణహిత జీవన విధానాలను అలవర్చుకోవడం ఎంతో అవసరమని సూచించారు. పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులు మరియు అటవీ నిర్మూలన వంటి తీవ్రమైన సమస్యలను ఎదుర్కోవడానికి సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కరోనా మహమ్మారి సమయంలో ఆక్సిజన్ దొరకక ప్రతి ఒక్కరం ఎంతగానో ఇబ్బంది పడ్డామని ఈ సందర్భంగా ఆమె గుర్తుచేశారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రకృతి ఉపద్రవాలు



ఏవి వచ్చినా ఎదుర్కొనే విధంగా మనమందరం సిద్ధంగా ఉండాలని హితవు పలికారు. కేవలం మొక్కలను నాటడమే కాకుండా వాటిని రక్షించి సంరక్షించడం కూడా మన అందరి కనీస బాధ్యతని స్పష్టం చేశారు. అనంతరం న్యాయస్థాన ప్రాంగణంలో అందరితో కలిసి మొక్కలు నాటారు. పర్యావరణానికి సంబంధించిన ప్రత్యేక గోడ పత్రికను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఈ అవగాహన సదస్సులో జూనియర్ సివిల్ జడ్జి న. మంజుల, జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ డొంకెన రవీందర్, ప్రభుత్వ న్యాయవాది ఎం. కిషోర్, పెద్దపల్లి బార్ అసోసియేషన్ కార్యదర్శి రాచూరి శ్రీకాంత్, పలువురు న్యాయవాదులు, జిల్లా అటవీశాఖ అధికారులు, ల్యాడ్స్ న్యాయవాదులు మరియు సిబ్బంది, న్యాయసేవాధికార సిబ్బంది, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని గ్రామ సర్పంచ్ తొగరు శ్రీనివాస్ అన్నారు.ఈ మేరకు శుక్రవారం గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యాభివృద్ధికి కృషి చేస్తుందని, ప్రభుత్వ పాఠశాలలోనే అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని,ప్రవేట్ పాఠశాలలో పిల్లలను చేర్పించి తల్లిదండ్రులు ఆర్థికంగా నష్టపోవద్దని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అశోక్ గౌడ్,పెసర లచ్చయ్య,బొజ్జ శ్రీనివాస్,జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు కె.రాగమయి,జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల రాజన్న,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్



సుల్తానాబాద్, ప్రభాతవార్త: పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదులతో కలిసి ఆయన మొక్కలు నాటారు.అనంతరం జడ్జి మాట్లాడుతూ పర్యావరణం మానవాళికి లభించిన అమూల్యమైన సంపద అని, దానిని భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రకృతిని కాపాడితే అది మనల్ని కాపాడుతుందని, సహజ వనరులను సంరక్షించి భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వోడ్నాల రవీందర్, ప్రధాన కార్యదర్శి ఆవునూరి సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ ఆవుల శివకృష్ణ, ఏజీపీ దూడం ఆంజనేయులు, న్యాయవాదులు మాదూరి ఆంజనేయులు, పడాల శ్రీరాములు, జోగుల రమేష్, పెగడ శ్యాంసుందర్, సామల రాజేంద్రప్రసాద్, గుడ్ల వెంకటేష్, మల్యాల కరుణాకర్, ఆకారపు రామకృష్ణారెడ్డి, మాదూరి పృథ్వీ, గండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి వార్త

నేర పరిశోధనలో నైపుణ్యం పెంచుకోవాలి

అడిషనల్ డీసీపీ అడ్మిన్ కె. శ్రీనివాస్

పోలీసు అధికారులకు టెక్ టీమ్ వర్టికల్ అంశంపై ప్రత్యేక శిక్షణ

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



నేర పరిశోధనలో నైపుణ్యం పెంచుకోవాలి అని రామ గుండం అడిషనల్ డీసీపీ అడ్మిన్ కె. శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లకు చెందిన సీఐలు, ఎస్సైలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా నేరాలను త్వరితగతిన ఛేదించేందుకు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు ఈ శిక్షణ ఏర్పాటు చేశారు. టెక్ టీమ్ వర్టికల్ అంశంపై జరిగిన ఈ శిక్షణ కార్యక్రమాన్ని వర్టికల్ ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, సుల్తానాబాద్ ఇన్‌స్పెక్టర్ రంజిత్, సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ అడ్మిన్ కె. శ్రీనివాస్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో కేసుల దర్యాప్తును వేగవంతం చేయడం, కోర్టుల్లో నిందితులకు తగిన శిక్ష పడేలా బలమైన సాక్ష్యాధారాలను సిద్ధం చేయడమే ఈ శిక్షణ ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఈ శిక్షణలో భాగంగా ఆధునిక సైబర్ దర్యాప్తు విధానాలు, ఆన్‌లైన్ మోసాలు, సోషల్ మీడియా నేరాలను సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో గుర్తించే పద్ధతులపై అవగాహన కల్పించారు. మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, సీసీటీవీ ఫుటేజీలను శాస్త్రీయ పద్ధతుల్లో సేకరించి భద్రపరిచే డిజిటల్ సాక్ష్యాల సేకరణ విధానాలను వివరించారు. నేర స్థలంలో లభించే వేలిముద్రలు, డీఎన్ఏ తదితర ఆధారాలను చెక్కుచెదరకుండా సంరక్షించే ఫోరెన్సిక్ సైన్స్ వినియోగంపై తగిన సూచనలు చేశారు. తాజా కొత్త చట్టాలు, నిబంధనలపై సమగ్ర సమాచారాన్ని అందిస్తూ, లోపాలు లేని నాణ్యమైన చార్జిషీట్‌లను రూపొందించి కోర్టు విచారణను వేగవంతం చేసే విధానాలను ఐటీ కోర్ సిబ్బంది ద్వారా అధికారులకు క్షుణ్ణంగా వివరించారు. రోజువారీ విధుల్లో ఎదురయ్యే సాంకేతిక సమస్యలను వేగంగా గుర్తించడం, డిజిటల్ వేదికల ద్వారా సమాచార మార్పిడి, కేసుల దర్యాప్తులో సాంకేతిక సాధనాల ప్రాధాన్యత, సమాచార భద్రత అలాగే సాంకేతిక ఆధారాల పరిరక్షణ వంటి అంశాలపై సిబ్బందికి పూర్తి అవగాహన కల్పించారు. సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో పోలీసు సిబ్బంది కూడా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించడం అత్యంత అవసరమని, ఇటువంటి శిక్షణలు అధికారుల దర్యాప్తు నైపుణ్యాలను, సిబ్బంది సామర్థ్యాలను పెంపొందించి, ప్రజలకు మరింత మెరుగైన, పారదర్శకమైన సేవలు అందించడంలో దోహదపడతాయని తెలిపారు.

ఎన్ఎంఎంఎస్ ఫలితాల్లో మెరిసిన గర్రెపల్లి విద్యార్థులు

నలుగురికి నాలుగేళ్ల పాటు రూ.48 వేల స్కాలర్‌షిప్

విద్యార్థుల విజయంపై ప్రిన్సిపల్ అభినందన

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

ఇటీవల విడుదలైన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్) పరీక్ష ఫలితాల్లో గర్రెపల్లి టీజీ మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ఎనగందుల శ్రీవిద్య, పోతుగంటి సాయి వర్షిత, కుర్మా వెంకట్ ఋషి, ఎం.డి. ఇర్ఫాన్‌లు స్కాలర్‌షిప్‌కు ఎంపికయ్యారు.ఎంపికైన విద్యార్థులకు సంవత్సరానికి రూ.12 వేల చొప్పున నాలుగేళ్ల పాటు మొత్తం రూ.48 వేల స్కాలర్‌షిప్ అందనుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ డా. గోల్డీ బబ్లీర్ కౌర్ విద్యార్థులను అభినందించి, వారి కృషి, పట్టుదల ఫలితంగానే ఈ విజయం సాధ్యమైందన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొని విజేత విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల విద్యార్థుల విజయంపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.



ఇస్రో విమానయాన ప్రయాణ దాతలను ఘన సన్మానం

సన్మానించిన డీఈఓ కె.రాము

మేడిపల్లి:: ప్రభాత వార్త



మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల నుండి ఎస్ఎస్సి మార్చి 2026 ఫలితాలలో టాపర్ లు గా నిలిచిన విద్యార్థులను విమానములో కేరళం తిరువనంతపురం లోని విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ కు మన ఊరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో తీసుకువెళ్లారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచన మేరకు, మేడిపల్లి మండల కాంగ్రెస్ నాయకులు ఏనుగు రమేష్ రెడ్డి, చేపూరి నాగరాజు, బొంగొని రాజా గౌడ్, శేరు నగేష్, తేలు నరేష్ మరియు మన ఊరు ఫౌండేషన్ వల్లంపల్లి (నవీన్ రెడ్డి) ఆర్థిక సహకారంతో చేపట్టిన విద్యార్థుల విజ్ఞాన యాత్రలో భాగంగా ఇస్రో నిర్వహించిన ఆర్హెచ్ 200 సౌండింగ్ రాకెట్ లాంచ్ ను ప్రత్యక్షంగా వీక్షించారు. స్పేస్ సైన్స్ మ్యూజియం ను సందర్శించి భారతీయ స్పేస్ రంగం గురించి తెలుసుకున్నారు. విద్యార్థులు హైదరాబాద్ నుండి తిరువనంతపురం వరకు వారి తొలి విమాన ప్రయాణం చిరకాలం నిలిచిపోయేలా గుర్తుండిపోతుందని ఆనందం వ్యక్తం చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే ఇది ఒక నూతన ఉరవడికి నాంది అని. విద్యార్థులను విమానములో తీసుకువెళ్లి మన యొక్క సైన్స్ రంగం ఏ విధంగా అభివృద్ధి చెందుతుందో ప్రత్యక్షంగా వీక్షించి భవిష్యత్తులో కూడా మంచి ఉన్నత స్థానాలలో ఉండాలని, అలాగే ఇటువంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన మన ఊరు ఫౌండేషన్ నవీన్ రెడ్డి ని, సహకరించిన దాతలు రమేష్ రెడ్డి, నాగరాజు, రాజా గౌడ్, షేరు నగేష్ లను ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఆకుల లక్ష్మీ నరసయ్య , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ హమీద్, మేడిపల్లి సర్పంచ్ మకిలి దాను , మండల మార్కెట్ కమిటీ చైర్మన్ వినోద్ ,ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మార్గం నర్సా రెడ్డి, బలగం రాజేష్, ముస్కెం. జలందర్ గౌడ్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కొండాపూర్‌లో సంపద వనాల పనులపై కలెక్టర్ కార్యాలయ బృందం విచార ణ

ఫిర్యాదులపై క్షేత్రస్థాయి పరిశీల న

మేడిపల్లి, ప్రభాతవార్త

మేడిపెల్లి మండలం కొండాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన దశాబ్ది సంపద వనాల అభివృద్ధి పనుల్లో అవకతవకలు జరిగాయంటూ భారతీయ కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) కొండాపూర్ శాఖ మరియు కొండాపూర్ గ్రామ వికాస ఐక్యవేదిక ప్రజావాణి ద్వారా జగిత్యాల జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా, స్పందించిన కలెక్టర్ కార్యాలయ బృందం గురువారం గ్రామంలో క్షేత్రస్థాయి విచారణ చేపట్టింది. కలెక్టర్ కార్యాలయం నుంచి వచ్చిన దేవేందర్ ఆధ్వర్యంలోని బృందం గ్రామంలోని ఎస్ఆర్ఎస్పి కాలువ సమీపంలో ఏర్పాటు చేసిన రెండు సంపద వనాల ప్రాంతాలను పరిశీలించింది. రికార్డుల్లో నమోదైన మొక్కల సంఖ్యకు, ప్రస్తుతం క్షేత్రస్థాయిలో ఉన్న మొక్కల సంఖ్యకు పొంతన లేదనే అంశంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. నీటి సదుపాయాలు, భూమి లెవలింగ్ పనులు, మొక్కల సంరక్షణ చర్యలు, శిలాఫలకాల ఏర్పాటు తదితర అంశాలను పరిశీలించారు. విచారణ సందర్భంగా ఫిర్యాదుదారులు, గ్రామస్థులు పలు అంశాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. రికార్డుల్లో చూపించిన అనేక మొక్కలు క్షేత్రస్థాయిలో కనిపించడం లేదని, మరికొన్ని సంరక్షణ లేక ఎండిపోయాయని వివరించారు. అధికారులు స్థల పరిస్థితులను పరిశీలించి ఫోటోలు, వీడియోల ద్వారా ఆధారాలను సేకరించారు. అలాగే గ్రామ పంచాయతీ తీర్మానాలు లేదా గ్రామసభ ఆమోదం లేకుండా పనులు ఎలా చేపట్టారనే అంశంపై గ్రామ పంచాయతీ కార్యదర్శిని అధికారులు ప్రశ్నించినట్లు సమాచారం. సంబంధిత రికార్డులను పరిశీలించి అవసరమైన పత్రాలను సేకరిస్తామని తెలిపారు. పరిశీలన అనంతరం సమగ్ర నివేదికను సిద్ధం చేసి సంబంధిత శాఖలకు అందజేస్తామని, విచారణలో వెలుగులోకి వచ్చిన అంశాలను లిఖితపూర్వకంగా నమోదు చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పిట్టల నారాయణ, పెద్దలాపురం గంగారాం, చెరుకూరి రాజేశం, పాలకొండ గంగాధర్, యాగంటి శ్రీనివాస్ గౌడ్, ఊసకొల్ల రామచందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ, ప్రజా ధనంతో చేపట్టే అభివృద్ధి పనుల్లో పూర్తి పారదర్శకత ఉండాలని, ప్రభుత్వ నిధులు సక్రమంగా వినియోగించబడేలా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

పర్యావరణ పరిరక్షణ మన కర్తవ్యం అమ్మ పేర ఓ మొక్క

కోరుట్ల, టౌన్, ప్రభాత వార్త



భారత ప్రధానిగా నరేంద్ర మోదీ పన్నెండు సంవత్సరాల సుపరిపాలన అందించిన సందర్భంగా, భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు, కోరుట్ల పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కల్లూరు రోడ్డు లోని త్రిశక్తి ఆలయం వద్ద మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు మరియు నియోజకవర్గ ఇన్చార్జ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అనూప్ రావు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గద్దె భూమన్న రాష్ట్ర నాయకులు రుద్ర శ్రీనివాస్ హాజరయ్యారు వారు మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు ప్రతి గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయాలని కొనియాడారు ప్రతి ఒక్క కార్యకర్త ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఒక మొక్కను నాటాలని పిలుపునిచ్చారు వృక్షో రక్షతి రక్షితః! ప్రకృతిని దైవంగా భావించే గొప్ప సంస్క ృతి మన భారతదేశానిది. పశ్చాత్తాపం లేని సంస్క ృతికి భిన్నంగా, ప్రకృతిని పూజించే మన సాంస్క ృతిక వారసత్వాన్ని అద్భుతంగా పునరుద్ధరిస్తోంది. ఈ సందర్భంగా జన్మనిచ్చిన తల్లిని, జీవనాధారమైన భూమాతను స్మరిస్తూ మొక్కలు నాటుదామని తెలియజేశారు కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి చెట్లపల్లి సాగర్ ఎర్ర రాజేందర్ జిల్లా నాయకులు సుదవేని మహేష్ గిన్నెల శ్రీకాంత్ మేకల గణేష్ చేటపెల్లి ఓంప్రకాష్ మైదం సత్యనారాయణ ఉప్పులూటీ రాఘవులు రాధారపు సత్యనారాయణ ధర్మా సంతోష్ రాగంశెట్టి సాయి నారవేని విజయ్ బాల్క ప్రేమ్ సాగర్ ఇర్నాల స్వామి కైరంకొండ రాజగంగాధర్, అందుర్తి రమేష్ కుంట నారాయణ, బిజెపి మరియు బీజేవైఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

విద్యుత్ షాక్‌తో గేదె దూడ మృతి..

భీమారం మండలం

లింగంపేట గ్రామంలో విషాద ఘట న

భీమారం ప్రభాత వార్త

జగిత్యాల జిల్లా భీమారం మండలం లింగంపేట గ్రామ పరిధిలోని దేశాయిపేట ప్రధాన రహదారి సమీపంలో ఉన్న సెల్‌ఫోన్ టవర్ విద్యుత్ సరఫరా వ్యవస్థ వద్ద గేదె దూడ విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గంగం నీరజ, ఆనందం రెడ్డి దంపతుల నాలుగేళ్ల వయస్సు గల పెయ్యదూడ మేత కోసం వెళ్లిన సమయంలో టవర్ పరిసర ప్రాంతంలోకి ప్రవేశించి ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. సమాచారం అందుకున్న వెంటనే భీమారం మండల పశువైద్యాధికారి డాక్టర్ బద్దం రాజేందర్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని ఘటనను పరిశీలించారు. అనంతరం పంచనామా నిర్వహించి సంబంధిత వివరాలను నమోదు చేశారు. మృతి చెందిన పెయ్యదూడ మార్కెట్ విలువ సుమారు రూ.45 వేల వరకు ఉంటుందని డాక్టర్ రాజేందర్ రెడ్డి తెలిపారు. ఈ ఘటనతో యజమానులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన టవర్లు, విద్యుత్ సరఫరా వ్యవస్థల వద్ద భద్రతా చర్యలు మరింత పటిష్టంగా ఉండాలని స్థానికులు కోరుతున్నారు.



బడుగు బలహీన వర్గాలు ఆశాజ్యోతి

మేడిపల్లిచొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి అభివృద్ధి ప్రదాత మన అభిమాన నాయకుడు బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి యువ నేత నియోజక వర్గం మెచ్చిన జన సేవకుడు చొప్పదండి శాసన సభ్యులు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం గారి 46వ జన్మదినం సందర్భంగా చొప్పదండి ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయం లో కేక్ కటింగ్ చేసి ఉచిత రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు రక్త దానం చేసి ఎంఎల్ఏ గారి పై వారి అభిమానాన్ని చాటుకున్నారు అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు ఆధ్వర్యం లో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసి మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో మున్సిపల్ చైర్ పర్సన్ వడ్నూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పేరుమండ్ల మానస గంగయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి, కిసాన్ సిల్ జిల్లా అధ్యక్షులు పురం రాజేశం,మండలం లోని వివిధ గ్రామాల సర్పంచులు,మున్సిపల్ కౌన్సిలర్లు,ఉప సర్పంచులు,వార్డ్ సభ్యులు మార్కెట్ కమిటీ పాలక వర్గం,గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు అభిమానులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మోదీ సుపరిపాలన,సంస్థాగత కార్యక్రమన్నీ విజయవంతం చేయండి

: బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్

రామడుగు, ప్రభాతవార్త :



భారతీయ జనతా పార్టీ రామడుగు మండల శాఖ అధ్యక్షుడు మోడీ రవీందర్ ఆధ్వర్యంలో మండల కార్యశాల మండల కేంద్రం లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్ హాజరై మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ 12 స.ల పాలన పూర్తి అయిన సందర్భంగా రాష్ట్ర పార్టీ సూచన మేరకు సుపరిపాలన దినోత్సవ వేడుకలు నిర్వహించాలని ఆయన కోరారు.పార్టీ ఇచ్చిన సూచన ల మేరకు యోగ దినోత్సవం రోజున యోగ డే కార్యక్రమం నిర్వహించాలని,మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించాలని,స్వచ్ భారత్ కార్యక్రమాన్ని మండలంలోని ప్రముఖుల పేర్లు పార్టీ కి ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ఇంఛార్జి బింగి వేణు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పు శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శిలు పోచంపెల్లి నరేష్,గుంట అశోక్,మండల ఉపాధ్యక్షులు మాదం శివ,కాడే నర్సింగమ్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు బద్ధం లక్ష్మారెడ్డి,మండల కార్యవర్గ సభ్యులు వేముల రమేష్,యువ మోర్చా నాయకులు బండారి శ్రీనివాస్, ఏడెవల్లి లక్ష్మణ్,ఐటి సెల్ మండల కన్వీనర్ మాడిశెట్టి జయంత్,ఉప సర్పంచ్ సంఘపలుకల మహేందర్,నాయకులు పురేళ్ల రాజశేఖర్, బూత్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

బిజెపి కార్యకర్తకు ఆర్థిక సహాయం

వరంగల్ జూన్ 5 ప్రభాతవార్త

బీజేపీ కార్యకర్త శివనగర్ కి చెందిన గందె అమర్ మాతృమూర్తి దశదినకర్మ కార్యక్రమంకు అధ్యక్షులు మహమ్మద్ రఫీ, బిజెపి వరంగల్ జిల్లా నాయకులు మెంగని నరేష్ లు పాల్గొని పరమార్శించారు. దశదిన కార్యక్రమం నిమిత్తం బీజేపీ జిల్లా నాయకులు మెంగని నరేష్ బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. అమర్ తల్లి మృతి పట్ల వారు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. అనంతరం వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇస్తూ, దశదినకర్మ ఖర్చుల నిమిత్తం తన వంతుగా బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

మతోన్మాద రాజకీయాలు సమాజానికి హానికరం

- సిపిఐ సీనియర్ నాయకుడు చాడ వెంకటరెడ్డి

వేములవాడ, ప్రభాతవార్త:

మతోన్మాద రాజకీయాలు సమాజానికి హానికరం అని సిపిఐ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి అన్నారు. వేములవాడలోని మహాందీశ్వర బ్యాంకెట్ హాల్‌లో శుక్రవారం ప్రారంభమైరన ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని కరీంనగర్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల జిల్లాల సిపిఐ కౌన్సిల్ సభ్యుల మూడు రోజుల రాజకీయ శిక్షణా శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్ అధ్యక్షతన వహించగా, రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ, జాతీయ, రాష్ట్ర స్థాయి పరిణామాలను అర్థం చేసుకోవడంతోపాటు ప్రజలు ఎదర్కొంటున్న సమస్యలపై అవగాహన పెంపొందించేందుకు రాజకీయ శిక్షణ అవసరమన్నారు. కార్యకర్తలను సమర్థ నాయకులుగా తీర్చిదిద్దడంలో ఇలాంటి శిబిరాలు దోహద పడుతాయన్నారు. దేశంలో రోజు రోజుకు మారుతున్న రాజకీయ, సామాజిక పరిస్థితులను అధ్యయనం చేస్తూ సుక్షిత కమ్యూనిస్ట్‌లుగా తీర్చిదిద్దుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ



కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్, కరీంనగర్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల జిల్లాల సిపిఐ కార్యదర్శులు పంజాల శ్రీనివాస్, తాండ్ర సదానందం, మంద సుదర్శన్, చెన్న విశ్వనాథం, సిరిసిల్ల జిల్లా మాజీ కార్యదర్శి గుంటి వేణు,సిపిఐ వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి కడారి రాములు, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, గోషిక మోహన్, గౌతంగోవర్ధన్, పట్టణ కార్యదర్శి ఎల్లదేవరాజ్, జిల్లా కార్యవర్గ సభ్యులు పంతం రవి, సోమ నాగరాజు, మీసం లక్ష్మణ్, కెవి అనసూయ తదితరులున్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

- వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

- నంది కమాన్ చౌరస్తా వద్ద తనిఖీలు

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ పట్టణ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు తెలిపారు. శుక్రవారం వేములవాడ మున్సిపల్ పరిధిలో అత్యంత వాహనాల రద్దీగా ఉండే నంది కమాన్ చౌరస్తా ప్రాంతాన్ని మున్సిపల్, పోలీసు, ఆర్ అండ్ బి శాఖల అధికారులతో కలిసి ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా చౌరస్తా పరిసరాల్లో ప్రమాదాల నివారణకు, వాహనాల సులభతర రాకపోకలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. క్షేత్ర స్థాయి పరిశీలనలో భాగంగా నంది కమాన్ చౌరస్తా పరిసర ప్రాంతాల్లో రోడ్లపై ఆక్రమణలను చైర్మన్ పుల్కం రాజు గమనించారు. రహదారుల పక్కన ఏర్పాటు చేసిన పండ్ల దుకాణాలు, తోపుడు బండ్లు, ఇతర వ్యాపార సముదాయాల వల్ల వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అలాగే కాలినడకన వెళ్లే భక్తులు, స్థానిక ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారని అధికారుల దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో రహదారులను ఆక్రమించి, వ్యాపారాలు చేస్తున్న నిర్వహకులతో మాట్లాడి భద్రతా కారణాల దృష్టా తక్షణమే ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని, సురక్షిత ప్రయాణానికి సహకరించాలని వ్యాపారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులు, ప్రజల భద్రతే ముఖ్యమని, రోడ్లపై ఆక్రమణలను తొలగించాలని, ట్రాఫిక్ సమస్యల శాశ్వత పరిష్కారానికి, మున్సిపల్, పోలీసు, ఆర్‌అండ్‌బి శాఖల సమన్వయంతో పని చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్ కాశ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ లోకేష్, మారుపాక సర్పంచ్ దొబ్బల మల్లేశం, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులతోపాటు పోలీసు, ఆర్‌అండ్‌బి అధికారులు పాల్గొన్నారు.

వేములవాడలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడలో గణాంక శాఖ ఆధ్వర్యంలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వేను గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వేములవాడ మున్సిపల్ కమిషనర్ లోకేష్‌ను తన కార్యాలయంలో కలిసి సర్వే కరపత్రాలను అందించి, సర్వే ప్రాముఖ్యతను వివరించారు. జాతీయ గణాంక శాఖ 2026 సంవత్సరానికి గాను ప్రజల ఉపాధి, స్థితిగతులపై పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే వేములవాడలో చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సంపత్ రెడ్డి, కార్పొరేటర్ అన్నారం శ్రీనివాస్, మున్సిపల్ వార్డు ఆఫీసర్ రోజా, మున్సిపల్ బిల్ కలెక్టర్ ముంజ రమేష్ గౌడ్, మున్సిపల్ మెప్మా సెక్షన్ సిబ్బంది వరాల శోభా, ఆర్‌పి పోసు మంజూల, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

భీమన్న సేవలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయ మైన శ్రీ భీమేశ్వర స్వామి వారిని చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షుడు మేడిపల్లి సత్యం తన జన్మదినం సందర్భంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ అర్చకులు, వేద పండితులు స్వస్తితో స్వాగతంతో ఆహ్వానం పలికారు. అనంతరం స్వామివారి మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు వేదాశీర్వచనం అందజేసి, తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రొటోకాల్ పర్యవేక్షకులు గౌరీభట్ల శ్రీనివాస్ శర్మ స్వామివారి శేష వస్త్రం, లడ్డూ ప్రసాదాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. జన్మదిన వేడుకల సందర్భంగా స్వామివారి ఆశీస్సులు పొందిన ఆయన రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

ప్రభాతవార్త కోనరావుపేట:

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని పిఏంశ్రీ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు అన్నారు. శుక్రవారం కొనరావుపేట మండల కేంద్రంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వ పాఠశాల పనితీరును విద్యార్థుల తల్లిదండ్రులకువివరించారు.ఉన్నత లక్ష్యాలు కలిగిన నాణ్యమైన విద్యను అందిస్తున్నాయన్నారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్ కుమార్ ,భాస్కర్.సంజీవ్ రాము.వెంకటేష్ ,శృతి లు పాల్గొన్నారు,



వేములవాడ వార్త

ప్రభుత్వ పాఠశాల సత్తా

జాతీయ స్కాలర్‌షిప్‌లో ఐదుగురి విజయం

వేములవాడ రూరల్ ప్రభాత వార్త:



వేములవాడ రూరల్ మండలంలోని హనుమా జీపేట పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు మరోసారి తమ ప్రతిభను చాటుతూ జాతీయ స్థాయి స్కాల ర్‌షిప్ పరీక్షలో విజయపతాకం ఎగుర వేశారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించే నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష ఫలితాల్లో పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు అర్హత సాధించడం విశేషం.పాఠశాలకు చెందిన తపస్వి, భవ్య శ్రీ, నైమిశా, శ్రీవల్లి, ధరణి స్కాలర్‌షిప్‌కు ఎంపికయ్యారు. వీరికి ప్రతి సంవత్సరం రూ.12,000 చొప్పున నాలుగు సంవత్సరాల పాటు మొత్తం రూ.48,000 ఆర్థిక సహాయం అందనుంది. ఈ స్కాలర్‌షిప్ వారి ఉన్నత విద్యాభ్యాసానికి ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు మరింత ఉన్నత లక్ష్యాల సాధనకు ప్రోత్సాహాన్ని అందించనుంది.ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా సరైన మార్గదర్శకత్వం, కృషి, పట్టుదలతో జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో సత్తా చాటగలరని హనుమాజీపేట విద్యార్థులు మరోసారి నిరూపించారు. వరుసగా విద్యా రంగంలో పాఠశాల సాధిస్తున్న విజయాలు స్థానికంగా ప్రశంసలు అందుకుంటున్నాయి.ఈ సందర్భంగా పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ హనుమాజీపేట ప్రధానోపాధ్యాయులు చిట్నేని శ్రీకాంత్‌రావు విద్యార్థులను అభినందిస్తూ, వారి విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు కూడా ప్రతిభ, పట్టుదలతో జాతీయ స్థాయిలో రాణించగలరని ఈ ఫలితాలు మరోసారి నిరూపించాయని పేర్కొన్నారు.గ్రామ సర్పంచ్ జంకే మధు విద్యార్థుల విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ, పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.

ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలి

- మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

వేములవాడ, ప్రభాతవార్త:



పర్యావరణ హితానికై ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు సూచించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో వైస్ చైర్మన్, కమిషనర్, కౌన్సిలర్లు, అధికారులతో కలిసి ఆయన మొక్కలు నాటారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, హరిత వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరాల శేఖర్, మున్సిపల్ కమిషనర్ లోకేష్, మేనేజర్ సంపత్ రెడ్డి, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

యువ క్రీడాకారుల ప్రోత్సాహానికి ముందుకు వచ్చిన యువ పారిశ్రామిక వేత్త శ్రవణ్ రెడ్డి

హెచ్‌సిఏ బిడ్‌ను దక్కించుకున్న మంథని వాసి

మంథని ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో యువ క్రీడాకారులను వెలుగులోకి తీసుకురావడానికి తొలిసారిగా హెచ్ సి ఏ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన టీజీ టి20 క్రికెట్ పోటీల యాజమాన్య హక్కులను మంథని కి చెందిన యువ పారిశ్రామిక వేత్త ముస్కుల శ్రవణ్ రెడ్డి దక్కించుకున్నారు. ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపిఎల్) తరహాలో తెలంగాణ క్రికెటర్లను ప్రత్యేకంగా ప్రోత్సహించాలని సంకల్పించింది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ఆయా జిల్లాల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారి ద్వారా టీజీ టి20 ఆడించి వారి ప్రతిభను వెలికి తీసి వారికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కే విధంగా టీజీ టి20 యాజమాన్యం చూస్తుంది. దీనిలో భాగంగా ఇటీవల యాజమాన్య హక్కుల కోసం హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ బిడ్లను ఆహ్వానించగా జిల్లాల వారీగా బిడ్డులు దాఖలు చేసిన యాజమాన్యాలను ప్రకటించింది. టీజీ టి 20 తొలి ఎడిషన్ లో తెలంగాణకు చెందిన ఎనిమిది జట్లు పాల్గొన్నాయి. ఈ 8 జట్టులో వరంగల్ జిల్లా జట్టుకు ప్రాంచైజీని బెయిన్ గ్లోబల్ రిసోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ. 6.55 కోట్ల తో దక్కించుకుంది. ఈ సంస్థకు మంథని కి చెందిన దివంగత కాంగ్రెస్ నేత ముస్కుల నారాయణరెడ్డి తనయుడు ముస్కుల శ్రవణ్ రెడ్డి, జూపల్లి వరుణ్ (లేవోనోర్ గ్రూప్) ప్రతినిధ్యం హక్కులను దక్కించుకున్నారు . ఈ జట్టుకు ఆరెంజ్ కలర్ జెర్సీని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కేటాయించింది. వరంగల్ ఉమ్మడి జిల్లాలోని క్రికెటర్లను ప్రోత్సహించేందుకు త్వరలోనే ఎంపిక ప్రక్రియ ప్రారంభించనున్నట్లు తెలిపారు. టీజీ టి 20లో అద్భుత ప్రతిభ కనబర్చిన క్రికెటర్లకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించనుంది. ముస్కుల శ్రవణ్ రెడ్డి పెద్దపల్లి జిల్లా మంథని వాసి కావడం గమనార్హం. ఆయన తండ్రి దివంగత ముస్కుల నారాయణ రెడ్డి సుదీర్ఘ కాలం కాంగ్రెస్ పార్టీకి సేవలందించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో స్థిరపడిన ముస్కుల శ్రవణ్ రెడ్డి క్రికెటర్లను ప్రోత్సహించాలని లక్ష్యంతో టీజీ టి 20 తొలి ఎడిషన్‌లోకి వారు



ప్రవేశించారు.

యువ క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యం
యువ పారిశ్రామికవేత్త ముస్కుల శ్రవణ్ రెడ్డి

తెలంగాణ రాష్ట్రంలో క్రీడాకారులకు కొదవలేదని గ్రామీణ ప్రాంతానికి చెందిన యువ క్రీడాకారులను క్రికెట్ రంగంలో ప్రోత్సహించి వారికి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలు కల్పించే విధంగా చూడడమే తమ సంస్థ లక్ష్యమని యువ పారిశ్రామికవేత్త హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ వరంగల్ జిల్లా యాజమాన్య హక్కులను దక్కించుకున్న ముస్కుల శ్రవణ్ రెడ్డి తెలిపారు. మంథని కి చెందిన దివంగత కాంగ్రెస్ నేత ముస్కుల నారాయణరెడ్డి తనయుడు శ్రవణ్ రెడ్డి చిన్నతనం నుండే వ్యాపారం పట్ల మక్కువతో రియల్ ఎస్టేట్ రంగంలో అడుగుపెట్టిన అతను క్రమక్రమంగా అభివృద్ధి చెందుతూ పారిశ్రామికవేత్తగా ఎదిగారు. ఎదిగిన కొద్ది పొదగాలని సిద్ధాంతంతో ఉన్న శ్రవణ్ రెడ్డి ఎంతోమందికి సహాయ సహకారాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన ఖిప్రభాతవార్తఖితో మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వారిని ముందుకు తీసుకెళ్లే విధంగా తమ సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. అదేవిధంగా మంథని ప్రాంతానికి చెందిన క్రీడాకారులనుకు తమ వంతుగా ప్రోత్సాహం అందించే విధంగా చూస్తామన్నారు. క్రీడాకారుల ప్రోత్సాహం అందించే ప్రక్రియలో రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు సహాయ సహకారాలు తీసుకుంటామని ఆయన తెలిపారు. తనను తన కుటుంబాన్ని ఆదరిస్తున్న మంథని ప్రాంత ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు

మేడిపల్లి భూములను ఇండస్ట్రియల్ పార్క్ కు అప్పగిస్తున్నాం

పంటలు ఎవరు వేయవద్దు

గ్రామ సభలో మంథని ఆర్డీవో కాసబోయిన సురేష్

రామగిరి ప్రభాతవార్త రామగిరి మండలంలోని రామగిరి ఖిల్లా కు సంబంధించి మేడి పల్లి శివారు లోని భూములను ఇండస్ట్రియల్ పార్క్ కు అప్పగిస్తున్నామని మంథని ఆర్డీవో కాసబోయిన సురేష్ అన్నారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు అధ్యక్షతన గ్రామసభ జరగగా,ఆర్డీవో సురేష్, తాహసిల్దార్ పర్నంది.సుమన్ హాజరయ్యారు. మేడిపల్లి శివారులో 80 శాతం భూమిని తీసుకోవడం జరిగిందని, ఎకరానికి రూ.25 లక్షలు చొప్పున నష్టపరిహారం చెల్లించామని తెలిపారు. 200 ఎకరాలకు పైగా పట్టా, ప్రభుత్వ భూములు తీసుకుంటున్నామని తెలిపారు. 9 మంది రైతుల భూములు వివాదాస్పదంగా ఉండగా వాటి పరిష్కారం కొరకు గ్రామసభలు ఆర్డీవో సురేష్, తాహసిల్దార్ సుమను రైతులతో మాట్లాడారు. త్వరలో మిగతా భూములలో రైతులకు నష్ట పరిహారం చెల్లిస్తామన్నారు. ఎవరు కూడా బాధపడవద్దని అన్ని భూముల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. గ్రామాభివృద్ధి కొరకు సర్పంచ్



పల్లె ప్రతిమ పివి రావు రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారని మంత్రి శ్రీధర్ బాబు, కలెక్టర్ కోయ శ్రీహర్షణ దృష్టికి తీసుకువెళ్లి, నిధులు మంజూరయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. రైతుల రుణమాఫీ, రెండు గుంటల భూమి, పావులా వడ్డీకి 10 లక్షల రుణం, ఇతరత్ర సమస్యలు రైతులు అడగగా, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఆర్.ఐ కె.మహేష్, గడ్డం రవిశంకర్, సర్వేయర్ నాగండ్ల రాధిక, జీపీఓ పెర్క. వెంకటేశ్వర్లు,సెక్రటరీ గంగుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

భూ నిర్వాసితులకు మెరుగైన పరిహారం కోసం లోక్ అదాలత్

రామగిరి ప్రభాతవార్త



సింగరేణి రామగుండం3 ఏరియాలోని ఓసిపి2 ఉపరితల గని విస్తరణ కోసం 2015 లో సింగరేణి అక్కేపల్లి, లద్నాపూర్, రచ్చపల్లి గ్రామాలలో భూసేకరణ కోసం అవార్డు ఇవ్వడం జరిగింది. అట్టి అవార్డులో మెరుగైన పరిహారం రాలేదని రైతులు హైకోర్టుకు వెళ్లడం జరిగింది.హైకోర్టు ఆదేశాల మేరకు మెరుగైన పరిహారం చెల్లింపు విషయమై శుక్రవారం స్థానిక సి ఎన్ సి ఓ ఏ క్లబ్ నందు లోక్ అదాలత్ ద్వారా సమస్య పరిష్కరించడం కోసం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి అక్కేపల్లి, లద్నాపూర్, రచ్చపల్లి గ్రామాల నుండి సుమారు 200 మంది రైతులు, గ్రామ సర్పంచులు, 9 మంది న్యాయవాదులు హాజరై మెరుగైన పరిహారం చెల్లింపు పై చర్చించారు.ఇట్టి కార్యక్రమానికి కమిటీ చైర్మన్, ఎస్టేట్స్ విభాగం జనరల్ మేనేజర్ టీ. లక్ష్మీపతి గౌడ్ వ్యవహరించారు.వారు మాట్లాడుతూ హైకోర్టు ఆదేశాల ప్రకారం భూ నిర్వాసితులకు మెరుగైన పరిహారం సమస్య పరిష్కారం కోసం లోక్ అదాలత్ స్టీరింగ్ కమిటీ నిర్వహిస్తున్నామని, భూ నిర్వాసితులు సహృదయంతో ఆలోచించి సమస్యను పరిశీలించుకునే విధంగా చూడాలని కోరారు.కార్యక్రమంలో రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, ఫైనాన్స్ విభాగం జనరల్ మేనేజర్ పి. శ్రీనివాసులు, ఎస్ఓ టుజియం యం.రామ్మోహన్, లా విభాగం డీజీఎం శిరీష రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె. రాజశేఖర్, ఫైనాన్స్ డీజీఎం సిజే సురేఖ, ఎస్టేట్స్ అధికారులు తేజావత్ హీర్యా, శ్రీనివాస్, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి రామగుండం3 ఏరియాలోని ఓసిపి2 ఉపరితల గని విస్తరణ కోసం 2015 లో సింగరేణి అక్కేపల్లి, లద్నాపూర్, రచ్చపల్లి గ్రామాలలో భూసేకరణ కోసం అవార్డు ఇవ్వడం జరిగింది. అట్టి అవార్డులో మెరుగైన పరిహారం రాలేదని రైతులు హైకోర్టుకు వెళ్లడం జరిగింది.హైకోర్టు ఆదేశాల మేరకు మెరుగైన పరిహారం చెల్లింపు విషయమై శుక్రవారం స్థానిక సి ఎన్ సి ఓ ఏ క్లబ్ నందు లోక్ అదాలత్ ద్వారా సమస్య పరిష్కరించడం కోసం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి అక్కేపల్లి, లద్నాపూర్, రచ్చపల్లి గ్రామాల నుండి సుమారు 200 మంది రైతులు, గ్రామ సర్పంచులు, 9 మంది న్యాయవాదులు హాజరై మెరుగైన పరిహారం చెల్లింపు పై చర్చించారు.ఇట్టి కార్యక్రమానికి కమిటీ చైర్మన్, ఎస్టేట్స్ విభాగం జనరల్ మేనేజర్ టీ. లక్ష్మీపతి గౌడ్ వ్యవహరించారు.వారు మాట్లాడుతూ హైకోర్టు ఆదేశాల ప్రకారం భూ నిర్వాసితులకు మెరుగైన పరిహారం సమస్య పరిష్కారం కోసం లోక్ అదాలత్ స్టీరింగ్ కమిటీ నిర్వహిస్తున్నామని, భూ నిర్వాసితులు సహృదయంతో ఆలోచించి సమస్యను పరిశీలించుకునే విధంగా చూడాలని కోరారు.కార్యక్రమంలో రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, ఫైనాన్స్ విభాగం జనరల్ మేనేజర్ పి. శ్రీనివాసులు, ఎస్ఓ టుజియం యం.రామ్మోహన్, లా విభాగం డీజీఎం శిరీష రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె. రాజశేఖర్, ఫైనాన్స్ డీజీఎం సిజే సురేఖ, ఎస్టేట్స్ అధికారులు తేజావత్ హీర్యా, శ్రీనివాస్, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

మంథని వార్త



భూ నిర్వాసితులకు మెరుగైన పరిహారం కోసం లోక్ అదాలత్

రామగిరి ప్రభాతవార్త:



సింగరేణి రామగుండం3 ఏరియాలోని ఓసిపి2 ఉపరితల గని విస్తరణ కోసం 2015 లో సింగరేణి అక్కేపల్లి, లద్నాపూర్, రచ్చపల్లి గ్రామాలలో భూసేకరణ కోసం అవార్డు ఇవ్వడం జరిగింది. అట్టి అవార్డులో మెరుగైన పరిహారం రాలేదని రైతులు హైకోర్టుకు వెళ్లడం జరిగింది.హైకోర్టు ఆదేశాల మేరకు మెరుగైన పరిహారం చెల్లింపు విషయమై శుక్రవారం స్థానిక సి ఎన్ సి ఓ ఏ క్లబ్ నందు లోక్ అదాలత్ ద్వారా సమస్య పరిష్కరించడం కోసం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి అక్కేపల్లి, లద్నాపూర్, రచ్చపల్లి గ్రామాల నుండి సుమారు 200 మంది రైతులు, గ్రామ సర్పంచులు, 9 మంది న్యాయవాదులు హాజరై మెరుగైన పరిహారం చెల్లింపు పై చర్చించారు.ఇట్టి కార్యక్రమానికి కమిటీ చైర్మన్, ఎస్టేట్స్ విభాగం జనరల్ మేనేజర్ టీ. లక్ష్మీపతి గౌడ్ వ్యవహరించారు.వారు మాట్లాడుతూ హైకోర్టు ఆదేశాల ప్రకారం భూ నిర్వాసితులకు మెరుగైన పరిహారం సమస్య పరిష్కారం కోసం లోక్ అదాలత్ స్టీరింగ్ కమిటీ నిర్వహిస్తున్నామని, భూ నిర్వాసితులు సహృదయంతో ఆలోచించి సమస్యను పరిశీలించుకునే విధంగా చూడాలని కోరారు.కార్యక్రమంలో రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, ఫైనాన్స్ విభాగం జనరల్ మేనేజర్ పి. శ్రీనివాసులు, ఎస్ఓ టుజియం యం.రామ్మోహన్, లా విభాగం డీజీఎం శిరీష రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె. రాజశేఖర్, ఫైనాన్స్ డీజీఎం సిజే సురేఖ, ఎస్టేట్స్ అధికారులు తేజావత్ హీర్యా, శ్రీనివాస్, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

పురుగు మందుల వాడకం తగ్గించాలి

కేవీకే శాస్త్రవేత్త వినోద్ కుమార్

హరిపురంలో రైతులకు అవగాహన కార్యక్రమం

ముత్తారం, ప్రభాతవార్త:

పురుగు మందుల వాడకం తగ్గించాలని కేవీకే శాస్త్రవేత్త వినోద్ కుమార్ తెలిపారు. శుక్రవారం ముత్తారం మండలంలోని హరిపురం గ్రామంలో కేతి బచావో అభియాన్ అవగాహన కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా రైతులకు వ్యవసాయం గురించి సలహాలు సూచనలు ఇచ్చారు. కేవీకే శాస్త్రవేత్త మాట్లాడుతూ అధిక ఎరువులు పురుగు మందుల వాడకం వలన కలిగే నష్టాలను వివరిస్తూ నేల యొక్క ఆరోగ్యాన్ని కాపాడడానికి ఎటువంటి చర్యలు చేయాలో వివరించారు. అదే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు మాట్లాడుతూ రాబోయే వాన కాలంలో తుఫాను కారణంగా ఏర్పడే వాతావరణ మార్పులకు అనుగుణంగా ఆరుతడి పంటలను వేయాలని రైతులకు సూచించారు. నీటి వసతి ఉన్న రైతులు వరిలో స్వల్ప కాలిక రకాలను మాత్రమే ఎన్నుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శశిధర్, గ్రామ సర్పంచ్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండల కేంద్రంలో లక్కాకుల అనూష శ్రీనివాస్ దంపతుల కుమార్తె తమన్విత నూతన వస్త్రాలంకరణ వేడుక శుక్రవారం జరిగింది. ఈ వేడుకలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నూనె కుమార్, బి ఆర్ ఎస్ నాయకులు అల్వోజు రవీంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.



మతోన్మాద రాజకీయాలు సమాజానికి హానికరం

- సిపిఐ సీనియర్ నాయకుడు చాడ వెంకటరెడ్డి

వేములవాడ, ప్రభాతవార్త:

మతోన్మాద రాజకీయాలు సమాజానికి హానికరం అని సిపిఐ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి అన్నారు. వేములవాడలోని మహాందీశ్వర బ్యాంకెట్ హాల్‌లో శుక్రవారం ప్రారంభమైరన ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని కరీంనగర్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల జిల్లాల సిపిఐ కౌన్సిల్ సభ్యుల మూడు రోజుల రాజకీయ శిక్షణా శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్ అధ్యక్షతన వహించగా, రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ, జాతీయ, రాష్ట్ర స్థాయి పరిణామాలను అర్థం చేసుకోవడంతోపాటు ప్రజలు ఎదర్కొంటున్న సమస్యలపై అవగాహన పెంపొందించేందుకు రాజకీయ శిక్షణ అవసరమన్నారు. కార్యకర్తలను సమర్థ నాయకులుగా తీర్చిదిద్దడంలో ఇలాంటి శిబిరాలు దోహద పడుతాయన్నారు. దేశంలో రోజు రోజుకు మారుతున్న రాజకీయ, సామాజిక పరిస్థితులను అధ్యయనం చేస్తూ సుక్షిత కమ్యూనిస్ట్‌లుగా తీర్చిదిద్దుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ



కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్, కరీంనగర్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల జిల్లాల సిపిఐ కార్యదర్శులు పంజాల శ్రీనివాస్, తాండ్ర సదానందం, మంద సుదర్శన్, చెన్న విశ్వనాథం, సిరిసిల్ల జిల్లా మాజీ కార్యదర్శి గుంటి వేణు,సిపిఐ వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి కడారి రాములు, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, గోషిక మోహన్, గౌతంగోవర్ధన్, పట్టణ కార్యదర్శి ఎల్లదేవరాజ్, జిల్లా కార్యవర్గ సభ్యులు పంతం రవి, సోమ నాగరాజు, మీసం లక్ష్మణ్, కెవి అనసూయ తదితరులున్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

- వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

- నంది కమాన్ చౌరస్తా వద్ద తనిఖీలు

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ పట్టణ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు తెలిపారు. శుక్రవారం వేములవాడ మున్సిపల్ పరిధిలో అత్యంత వాహనాల రద్దీగా ఉండే నంది కమాన్ చౌరస్తా ప్రాంతాన్ని మున్సిపల్, పోలీసు, ఆర్ అండ్ బి శాఖల అధికారులతో కలిసి ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా చౌరస్తా పరిసరాల్లో ప్రమాదాల నివారణకు, వాహనాల సులభతర రాకపోకలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. క్షేత్ర స్థాయి పరిశీలనలో భాగంగా నంది కమాన్ చౌరస్తా పరిసర ప్రాంతాల్లో రోడ్లపై ఆక్రమణలను చైర్మన్ పుల్కం రాజు గమనించారు. రహదారుల పక్కన ఏర్పాటు చేసిన పండ్ల దుకాణాలు, తోపుడు బండ్లు, ఇతర వ్యాపార సముదాయాల వల్ల వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అలాగే కాలినడకన వెళ్లే భక్తులు, స్థానిక ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారని అధికారుల దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో రహదారులను ఆక్రమించి, వ్యాపారాలు చేస్తున్న నిర్వహకులతో మాట్లాడి భద్రతా కారణాల దృష్టా తక్షణమే ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని, సురక్షిత ప్రయాణానికి సహకరించాలని వ్యాపారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులు, ప్రజల భద్రతే ముఖ్యమని, రోడ్లపై ఆక్రమణలను తొలగించాలని, ట్రాఫిక్ సమస్యల శాశ్వత పరిష్కారానికి, మున్సిపల్, పోలీసు, ఆర్‌అండ్‌బి శాఖల సమన్వయంతో పని చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్ కాశ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ లోకేష్, మారుపాక సర్పంచ్ దొబ్బల మల్లేశం, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులతోపాటు పోలీసు, ఆర్‌అండ్‌బి అధికారులు పాల్గొన్నారు.

వేములవాడలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడలో గణాంక శాఖ ఆధ్వర్యంలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వేను గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వేములవాడ మున్సిపల్ కమిషనర్ లోకేష్‌ను తన కార్యాలయంలో కలిసి సర్వే కరపత్రాలను అందించి, సర్వే ప్రాముఖ్యతను వివరించారు. జాతీయ గణాంక శాఖ 2026 సంవత్సరానికి గాను ప్రజల ఉపాధి, స్థితిగతులపై పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే వేములవాడలో చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సంపత్ రెడ్డి, కార్పొరేటర్ అన్నారం శ్రీనివాస్, మున్సిపల్ వార్డు ఆఫీసర్ రోజా, మున్సిపల్ బిల్ కలెక్టర్ ముంజ రమేష్ గౌడ్, మున్సిపల్ మెప్మా సెక్షన్ సిబ్బంది వరాల శోభా, ఆర్‌పి పోసు మంజూల, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

భీమన్న సేవలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయ మైన శ్రీ భీమేశ్వర స్వామి వారిని చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షుడు మేడిపల్లి సత్యం తన జన్మదినం సందర్భంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ అర్చకులు, వేద పండితులు స్వస్తితో స్వాగతంతో ఆహ్వానం పలికారు. అనంతరం స్వామివారి మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు వేదాశీర్వచనం అందజేసి, తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రొటోకాల్ పర్యవేక్షకులు గౌరీభట్ల శ్రీనివాస్ శర్మ స్వామివారి శేష వస్త్రం, లడ్డూ ప్రసాదాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. జన్మదిన వేడుకల సందర్భంగా స్వామివారి ఆశీస్సులు పొందిన ఆయన రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

ప్రభాతవార్త కోనరావుపేట:

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని పిఏంశ్రీ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు అన్నారు. శుక్రవారం కొనరావుపేట మండల కేంద్రంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వ పాఠశాల పనితీరును విద్యార్థుల తల్లిదండ్రులకువివరించారు.ఉన్నత లక్ష్యాలు కలిగిన నాణ్యమైన విద్యను అందిస్తున్నాయన్నారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్ కుమార్ ,భాస్కర్.సంజీవ్ రాము.వెంకటేష్ ,శృతి లు పాల్గొన్నారు,



వేములవాడ వార్త

ప్రభుత్వ పాఠశాల సత్తా

జాతీయ స్కాలర్‌షిప్‌లో ఐదుగురి విజయం

వేములవాడ రూరల్ ప్రభాత వార్త:



వేములవాడ రూరల్ మండలంలోని హనుమా జీపేట పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు మరోసారి తమ ప్రతిభను చాటుతూ జాతీయ స్థాయి స్కాల ర్‌షిప్ పరీక్షలో విజయపతాకం ఎగుర వేశారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించే నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష ఫలితాల్లో పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు అర్హత సాధించడం విశేషం.పాఠశాలకు చెందిన తపస్వి, భవ్య శ్రీ, నైమిశా, శ్రీవల్లి, ధరణి స్కాలర్‌షిప్‌కు ఎంపికయ్యారు. వీరికి ప్రతి సంవత్సరం రూ.12,000 చొప్పున నాలుగు సంవత్సరాల పాటు మొత్తం రూ.48,000 ఆర్థిక సహాయం అందనుంది. ఈ స్కాలర్‌షిప్ వారి ఉన్నత విద్యాభ్యాసానికి ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు మరింత ఉన్నత లక్ష్యాల సాధనకు ప్రోత్సాహాన్ని అందించనుంది.ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా సరైన మార్గదర్శకత్వం, కృషి, పట్టుదలతో జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో సత్తా చాటగలరని హనుమాజీపేట విద్యార్థులు మరోసారి నిరూపించారు. వరుసగా విద్యా రంగంలో పాఠశాల సాధిస్తున్న విజయాలు స్థానికంగా ప్రశంసలు అందుకుంటున్నాయి.ఈ సందర్భంగా పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ హనుమాజీపేట ప్రధానోపాధ్యాయులు చిట్నేని శ్రీకాంత్‌రావు విద్యార్థులను అభినందిస్తూ, వారి విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు కూడా ప్రతిభ, పట్టుదలతో జాతీయ స్థాయిలో రాణించగలరని ఈ ఫలితాలు మరోసారి నిరూపించాయని పేర్కొన్నారు.గ్రామ సర్పంచ్ జంకే మధు విద్యార్థుల విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ, పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.

ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలి

- మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

వేములవాడ, ప్రభాతవార్త:



పర్యావరణ హితానికై ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు సూచించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో వైస్ చైర్మన్, కమిషనర్, కౌన్సిలర్లు, అధికారులతో కలిసి ఆయన మొక్కలు నాటారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, హరిత వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరాల శేఖర్, మున్సిపల్ కమిషనర్ లోకేష్, మేనేజర్ సంపత్ రెడ్డి, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పేదరికం తెచ్చిన శాపం... కన్నబిడ్డను చూసుకోలేని దైన్యం

- కన్నవారి కలలకై సుదూర తీరాలకు..
- విధి ఆడిన వింత నాటకం.. మెట్రో స్టేషన్‌లో ప్రమాదం
- ఆసుపత్రి బెడ్డుపై మృత్యువుతో పోరాటం
- క్యాబ్ డ్రైవర్ తండ్రి ఆరాటం..కదిలించే దైన్య స్థితి
- చేతికి అందని పాస్ పోర్టు.. కంటికి అందని కన్నబిడ్డ
- గతంలో తండ్రికి ప్రమాదం.. ఇప్పుడు కూతురికి కష్టం
- ఆదుకోవాలని కలెక్టర్, ఎమ్మెల్యేలకు వినతి
- దాతలు, అమెరికా తెలుగువారు స్పందించాలని వేడుకోలు





ముత్తారం, ప్రభాతవార్త:



పేదరికం తెచ్చిన శాపం... కన్నబిడ్డను చూసుకోలేని దైన్యం చుట్టుముట్టింది. మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఒక నిరుపేద కుటుంబానికి వచ్చిన కష్టం ప్రతి ఒక్కరినీ కదిలించింది. కన్నకూతురు సుదూర తీరాలలో ప్రమాదానికి గురై ఆసుపత్రి బెడ్డుపై ప్రాణాలకై కొట్టుమిట్టాడుతుంటే, కనీసం వెళ్లి చూసే వీలు లేక ఆ తల్లిదండ్రులు అనుభవిస్తున్న మానసిక క్షోభ వర్ణనాతీతంగా మారింది. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన ప్రస్తుతం మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని నస్పూర్ నాగార్జున కాలనీ నివాసముంటున్న లగిశెట్టి శ్రీనివాస్ సునీత దంపతుల పెద్ద కుమార్తె స్పందన (22) చెన్నై నగరంలో బీటెక్ చదువు పూర్తి చేసుకుని, ఉన్నత ఆశలతో ఎమ్మెస్ కోసం అమెరికా దేశానికి వెళ్ళింది. అక్కడ చికాగో నగరానికి సమీపంలో గల ఇల్లినాయిస్ రాష్ట్రంలోని ఎల్మ్ హర్స్ట్ విశ్వవిద్యాలయంలో ఎమ్మెస్ రెండో సంవత్సరం చదువు సాగిస్తోంది. అయితే విధి ఆడిన వింత నాటకంలో కళాశాల ముగించుకుని మెట్రో రైలు ద్వారా తన గదికి చేరుకునే క్రమంలో మెట్రో స్టేషన్ పైభాగం నుండి ప్రమాదవశాత్తు కిందపడి తీవ్రంగా గాయపడింది. భారత కాలమానం ప్రకారం మే 31వ తేదీన దాదాపు 25 అడుగుల ఎత్తు నుండి ఆమె కింద పడిపోయినట్లు స్నేహితులు వెల్లడించారు. ఈ ప్రమాదం వల్ల ఆమె తల, పక్కటెముకలు, వెన్నెముకకు తీవ్రమైన గాయాలయ్యి కోమాలో ఉంది. నస్పూర్ ప్రాంతంలో నివసిస్తున్న శ్రీనివాస్ క్యాబ్ డ్రైవర్‌గా జీవనం సాగిస్తూ తన ఇద్దరు కుమార్తెలను ఎంతో కష్టపడి చదివిస్తున్నారు. కన్నవారి కలలను నిజం చేయాలనే ఏకైక లక్ష్యంతో అమెరికా వెళ్లిన స్పందన ఇలా ఆసుపత్రి పాలుకావడంతో ఆ కుటుంబం కుప్పకూలిపోయింది. ప్రస్తుతం ఆమె ఇల్లినాయిస్ రాష్ట్రంలోని పార్క్ రిడ్జ్‌లో గల అడ్వకేట్ లూథరన్ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. తమ వద్ద పాస్ పోర్టు, వీసా లేవని, అక్కడికి వెళ్లే ఆర్థిక స్తోమత కూడా లేకపోవడంతో ఆసుపత్రిలో ఉన్న బిడ్డను చూసుకోలేక విలవిలలాడుతున్నారు.గతంలో జరిగిన ఒక ప్రమాదం వల్ల శ్రీనివాస్ చేతికి, కాలికి తీవ్ర గాయాలై చేయి సరిగ్గా పనిచేయడం లేదు. ఈ కష్టకాలంలో తమకు సహాయం చేయాలని కలెక్టర్ కుమార్ దీపక్‌ను కలిసి వేడుకున్నారు. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు తమకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పాస్ పోర్టు కొరకు దరఖాస్తు చేసుకున్నప్పటికీ వీసా కొరకు ఎంత సమయం పడుతుందో తెలియడం లేదు. తమ దైన్య స్థితిని గమనించి ప్రభుత్వం, దాతలు, అమెరికాలోని తెలుగువారు స్పందించి తమ బిడ్డ జీవితాన్ని రక్షించాలని దీనంగా వేడుకున్నారు. సహాయం చేయదలచిన దాతలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్ బి ఐ) అకౌంట్ నెంబర్: 62349791131 (లగిశెట్టి శ్రీనివాస్), ఐ ఎఫ్ ఎస్ సి: ఎస్ బి ఐ ఎన్ 0020923, బ్రాంచ్: పి ఎస్ బి నస్పూర్ (20923), ఫోన్‌పే లేదా గూగుల్ పే ద్వారా సహాయం చేయదలచిన వారు 9885772827 (లగిశెట్టి శ్రీనివాస్) నెంబర్‌కు సహాయం చేయాలని స్పందన తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

నేరాల నివారణతో పాటు నేరాలను త్వరితగతిన ఛేదించాలి

-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి నేరాల నివారణకు ప్రాధాన్యత ఇస్తూనే, జరిగిన నేరాలను త్వరితగతిన ఛేదించి బాధితులకు న్యాయం అందించే విధంగా పోలీస్ అధికారులు, సిబ్బంది పనిచేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన నెలవారీ క్రైమ్ మీటింగ్‌లో ఆయన పోలీస్ అధికారులతో సమావేశమై వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు.గత నెలలో నమోదైన నేరాలపై సమగ్రంగా చర్చించిన ఎస్పీ అశోక్ కుమార్ సమస్యలను క్షేతస్థాయిలో గుర్తించి నేరాల నివారణకు ప్రాధాన్యత ఇస్తూనే, జరిగిన నేరాలను త్వరితగతిన ఛేదించి బాధితులకు న్యాయం అందించే విధంగా పోలీస్ అధికారులు, సిబ్బంది పనిచేయాలని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ గారు సూచించారు.ఈరోజు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన నెలవారీ క్రైమ్ మీటింగ్‌లో ఆయన పోలీస్ అధికారులతో సమావేశమై వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు.గత నెలలో నమోదైన నేరాలపై సమగ్రంగా చర్చించిన ఎస్పీ గారు, పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి వాటి సంఖ్యను తగ్గించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా పోక్సో, గ్రేవ్, నాన్‌గ్రేవ్, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి కోర్టుల్లో చార్జ్‌షీట్లు సకాలంలో దాఖలు చేయాలని సూచించారు.మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ వారికి నాణ్యమైన, సత్వర సేవలు అందించాల్సిన బాధ్యత పోలీస్ శాఖపై ఉందని పేర్కొన్నారు. అలాగే జిల్లాల మరియు రాష్ట్ర సరిహద్దుల నుంచి వచ్చే గంజాయి సరఫరా మార్గాలను గుర్తించి కీలక వ్యక్తులపై కేసులు నమోదు చేసి అక్రమ రవాణాను కట్టడి చేయాలని ఆదేశించారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక"లో భాగంగా గ్రామాల్లో నిర్వహించే గ్రామ సభలను ఎలాంటి అంతరాయం లేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.నేరాల నివారణకు ప్రత్యేక చర్యలు సొసైటీ ఫర్ పబ్లిక్ సేఫ్టీ కార్యక్రమంలో భాగంగా ప్రతి పట్టణం, కాలనీ, గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు ప్రాధాన్యతను ప్రజలకు, వ్యాపారులకు వివరించాలని సూచించారు. దొంగతనాల నివారణకు ప్రతి సర్కిల్ పరిధిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు.భూవివాదాలు, పాత కక్షలతో నేరాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి బైండోవర్ చేయాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై అవసరమైతే కొత్తగా రౌడీషీట్లు ఓపెన్ చేయాలని సూచించారు.ఇటీవల జరిగిన బక్రీద్, హనుమాన్ జయంతి వేడుకలు ప్రశాంతంగా జరగడానికి పోలీస్ అధికారులు, సిబ్బంది చేసిన కృషి అభినందనీయమని ఎస్పీ గారు తెలిపారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ శ్రీ చేతన్ నితిన్ ఐపీఎస్, ఎస్‌బీ డీఎస్పీ వెంకటరమణ, డీఎస్పీలు పురుషోత్తం రెడ్డి, రాములు, ఇన్‌స్పెక్టర్లు మరియు ఎస్.ఐలు పాల్గొన్నారు, పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి వాటి సంఖ్యను తగ్గించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా పోక్సో, గ్రేవ్, నాన్‌గ్రేవ్, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి కోర్టుల్లో చార్జ్‌షీట్లు సకాలంలో దాఖలు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ శ్రీ చేతన్ నితిన్ ఐపీఎస్, ఎస్‌బీ డీఎస్పీ వెంకటరమణ, డీఎస్పీలు పురుషోత్తం రెడ్డి, రాములు, ఇన్‌స్పెక్టర్లు మరియు ఎస్.ఐలు పాల్గొన్నారు.



కొండగట్టు అంజన్నను దర్శించుకున్న
ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

మల్యాల /ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారిని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తన జన్మదిన సందర్భంగా శుక్ర వారం తన అనుచరులతో కలిసి దర్శించు కున్నారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యేకు ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వా గతం పలికారు. అనంతరం స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని మొక్కుకున్నారు,. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆలయ ప్రధాన అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వచనం అందించి, శేషవస్త్రం కప్పి, తీర్థ ప్రసాదాలు, లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ,జన్మదిన సందర్భంగా స్వామి వారి దర్శనం చేసుకోవడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో ఆలయ సూపరిండెంట్ సునీల్ ,చంద్రశేఖర్ ,టెంపుల్ ఇన్స్పెక్టర్ అశోక్ ,ప్రధాన అర్చకులు రామకృష్ణ, జితేందర్ ,ఉప ప్రధాన అర్చకులు చిరంజీవి,మారుతి ప్రసాద్ ,ముఖ్య అర్చకులు లక్ష్మణ్ ప్రసాద్ , అభిలాష్ తో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సీఐడీ రైడ్స్
-మైనింగ్ ఆఫీసుల్లో రికార్డుల జల్లెడ

కరీంనగర్, ప్రభాతవార్త:





తెలంగాణ వ్యాప్తంగా సంచ లనం సృష్టిస్తున్న మైనింగ్ అక్రమాలపై సీఐడీ అధికారులు దర్యాప్తును ముమ్మరం చేశారు. అందులో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సీఐడీ ప్రత్యేక బృందాలు క్షేతస్థాయి పరిశీలనలో నిమగ్నమయ్యాయి. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని మైనింగ్ కార్యాలయంలో గత రెండు రోజులుగా అధికారులు నిశ్శబ్దంగా సోదాలు జరుపు తున్నట్లు సమాచారం. కరీం నగర్‌లో పాటు రాష్ట్ర వ్యాప్తంగా పలు కీలక ప్రాంతాల్లో ఈ తనిఖీలు ఏకకాలంలో కొనసా గుతుండటం మైనింగ్ మాఫి యాలో వణుకు పుట్టిస్తోన్నట్లు తెలుస్తోంది.. ముఖ్యంగా కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లోని గ్రానైట్ క్వారీల్లో గత 12 ఏళ్లుగా జరిగిన అన్ని రకాల లావా దేవీలపై అధికారులు లోతుగా ఆరా తీస్తున్నట్లు సమాచారం. ఆయా జిల్లాల మైన్స్ అసిస్టెంట్ డైరెక్టర్ కార్యాలయాలకు స్వయంగా వెళ్లిన సీఐడీ బృందాలు.. మైనింగ్ కార్యకలాపాలకు సంబంధించిన కీలక రికార్డులను, ఫైళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది..అక్కడి అధికారులను అడిగి మరికొన్ని అంతర్గత వివరాలను సేకరించినట్లు సమాచారం.. కేవలం కార్యాలయాలకే పరిమితం కాకుండా, స్వయంగా కొన్ని క్వారీలను సందర్శించి క్షేత్రస్థాయిలో అక్రమాల తీవ్రతను అంచనా వేస్తున్నారు.అనుమతి (లీజు) పొందిన ప్రాంతాన్ని దాటి, పక్కనే ఉన్న ప్రభుత్వ భూములను లేదా ఇతర ప్రాంతాలను ఆక్రమించి మైనింగ్ చేశారా అనే విషయాలపై సృష్టి పెట్టినట్లు తెలుస్తోంది..తవ్వి తీసిన గ్రానైట్‌కు ప్రభుత్వానికి చెల్లించాల్సిన అసలు రాయల్టీ ఎంత... చెల్లించింది ఎంత..ఎక్కడైనా పన్ను ఎగవేత జరిగిందా అనే కోణాల్లో దర్యాప్తు జరుగుతున్నట్లు వినికిడి.ఇటీవల రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రానైట్, మైనింగ్ క్వారీల్లో జరుగుతున్న అక్రమాలపై ఘాటుగా స్పందించారు. మైనింగ్ లోటుపాట్లపై, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వారిపై సీఐడీ విచారణ జరిపిస్తామని ఆయన సభలో స్పష్టమైన ప్రకటన చేశారు. సీఎం ఆదేశాల సారాంశంగానే ఇప్పుడు కరీంనగర్ జిల్లాలో ఈ మెరుపు దాడులు, విచారణలు మొదలైనట్లు జిల్లా రాజకీయ, పారిశ్రామిక వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది.త్వరలోనే ఈ విచారణకు సంబంధించిన మరిన్ని నిజాలు, అక్రమార్కుల పేర్లు బయటకు వచ్చే అవకాశముందని తెలుస్తోంది.

రుద్రభూమి గదుల నిర్మాణానికి భూమి పూజ

మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్)

జమ్మికుంట, హుజూరాబాద్, ప్రభాతవార్త: హుజూరాబాద్ నియోజకవర్గం లోని జమ్మికుంట పట్టణ పరిధిలోని ఆబాది జమ్మికుంట రోడ్ లో గల హిందూ స్మశాన వాటికలో దహన సంస్కారాలు నిర్వహించుకునే వారికి సౌకర్యార్థం గదులు నిర్మాణానికి శుక్రవారం మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) భూమి పూజ నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వైశ్యుల స్మశాన వాటికగా ఉన్నటువంటి ఈ రుద్రభూమి జమ్మికుంట పట్టణంలో పెరుగుతున్న జనాభాకు అనుకూలంగా ఉన్నటువంటి స్మశాన వాటికను వైశ్యులందరు కలిసి పట్టణ ప్రజల సౌకర్యార్థం అందరికీ ఉపయోగపడేలా చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. హిందూ కుటుంబాలలో పుట్టినరోజుకు, మృతి చెందిన రోజుకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాము.. జమ్మికుంట పట్టణంలో నివసిస్తున్న వారిలో ఎక్కడో దూర ప్రాంతాల నుండి జమ్మికుంట పట్టణానికి బ్రతుకు తెరువుకై వలస వచ్చిన వారిలో కిరాయి ఉంటున్నటువంటి నివాసాలలో వారి కుటుంబ సభ్యులు ఎవరైనా మరణించినట్లయితే దహన సంస్కారాల కోసం వారి ఇంటి వద్ద ఉండనివ్వకపోగా వారు స్మశాన



వాటికలో వారి యొక్క కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నారు. కనుక అందరికీ ఉపయోగపడేలా వారి యొక్క కార్యక్రమాలన్నీ నిర్వహించుకునేందుకు వీలు ఉండే విధంగా ఈ యొక్క రుద్రభూమిలో నాలుగు గదుల నిర్మాణం కోసం వైశ్య పెద్దలు అందరు కలిసి ముందుకు వచ్చినందుకు వారికి ధన్యవాదములు తెలిపారు. మన జమ్మికుంట పట్టణం నుండి ఎందరో ఉన్నత విద్యను అభ్యసించి ఇతర దేశాలలో వెళ్లి జీవనం కొనసాగిస్తున్నటువంటి వారు కూడా ముందుకు వచ్చి ఇట్టి కార్యక్రమంకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని, ఇంకా ఎవరైనా దాతలు ముందుకు వచ్చి వారి యొక్క సహాయ సహకారాలు ఈ గదుల నిర్మాణానికి అందించాలని తెలిపారు. మున్సిపల్ పక్షాన నేను కూడా ఒక లక్ష రూపాయలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, కౌన్సిలర్లు చందా రాజు, ఒగ్గు రమేష్, వైశ్య పుర ప్రముఖులు బచ్చు వీరలింగం, ముక్క శివ కుమార్, అయిత యుగంధర్, ముక్క శ్రీనివాస్, రావికంటి బాబయ్య ల, వెనిశెట్టి ప్రకాష్, మల్లికార్జున్, వ్యాపారస్తులు పలువురు పాల్గొన్నారు.

మత్తుకు దూరంగా, మైదానానికి దగ్గరగా

-గూడూరులో జిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎస్సై మధు.

కమలాపూర్: ప్రభాత వార్త. కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో గాజుల రమేష్ (చిన్న) స్పాన్సర్షిప్‌తో నిర్వహిస్తున్న జిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్‌ను స్థానిక ఎస్.ఐ మధు ప్రారంభించారు. యువతను డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల బారి నుండి దూరం చేయాలనే లక్ష్యంతో "డ్రగ్స్ వద్దు - గ్రౌండ్ ముద్దు" అనే కార్యక్రమంలో భాగంగా ఈ టోర్నమెంట్‌ను ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయమని ఆయన అన్నారు. ఎస్.ఐ మధు మాట్లాడుతూ, "ఈరోజు కొంతమంది యువత సులభమైన ఆనందం కోసం డ్రగ్స్ బారిన పడి తమ జీవితాలను, కుటుంబాలను నాశనం చేసుకుంటున్నారు. ఒకసారి ఈ మత్తుకు అలవాటు పడితే బయటపడడం కష్టం. కానీ క్రీడలు మనకు క్రమశిక్షణ, ఓర్పు, ఆరోగ్యం ఇస్తాయి. మైదానంలో చెమటోడ్చిన యువకుడు ఎప్పుడూ తప్పు దారి పట్టడు. అందుకే ఈ టోర్నమెంట్ కేవలం వినోదం కోసం కాదు, యువతకు సరైన దారి చూపించే వేదిక" అని మధు చెప్పారు. క్రీడల వల్ల కలిగే ప్రయో జనాలను వివరిస్తూ, "క్రికెట్ ఆడడం వల్ల శారీరక దృఢత్వం పెరుగుతుంది, మానసిక ఒత్తిడి తగ్గుతుంది, జట్టు స్ఫూర్తి అలవడుతుంది. మీరు ఆడి గెలిచిన ప్రతి మ్యాచ్ మీ ఊరికి, మీ తల్లిదండ్రులకు గర్వకారణం అవుతుంది. క్రీడల్లో రాణించిన ఎంతో మంది యువకులు ఈరోజు రాష్ట్ర, జాతీయ స్థాయిలో మనకు గర్వంగా నిలుస్తున్నారు. మీరు కూడా అదే స్థాయికి



ఎదగలరు" అని ప్రోత్సహించారు. అసాంఘిక కార్యక్రమాల గురించి ఆయన హెచ్చరిస్తూ, "ఎక్కడైనా, ఎప్పుడైనా అసాంఘిక కార్య కలాపాలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి. మీ ఊరిని మాదకద్రవ్య రహిత గ్రామంగా మార్చే బాధ్యత మీ అందరిపైనా ఉంది. యువత మారితే ఊరు మారుతుంది, ఊరు మారితే దేశం మారుతుంది" అని సూచించారు. గాజుల రమేష్ (చిన్న) మాట్లాడుతూ, యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం, డ్రగ్స్ నిర్మూలనకు ఊరంతా కలిసి పని చేయడమే తన ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, క్రీడాకారులు పెద్దఎత్తున పాల్గొని, డ్రగ్స్‌కు దూరంగా ఉండి క్రీడల్లో రాణిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

ఘనంగా ఏక్ పేడ్ మాకే నామ్ కార్యక్రమం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం హుజురాబాద్ పట్టణంలో బిజెపి నాయకులు ఏక్ పేడ్ మాకే నామ్ కార్యక్రమం (తల్లి పేరు మీద మొక్కలు) చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రధాని మోదీ పిలుపు మేరకు తాము తల్లి పేరు పై మొక్కలు నాటినట్లు వారు తెలిపారు. మొక్కలు నాటడం వల్ల పర్యావరణం బాగవుతుందని అన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, హరిత వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, తూముల శ్రీనివాస్, మాజీ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, నాయకులు నరాల రాజశేఖర్, తిప్పబత్తిని రాజు, అంకటి వాసు, బొరగాల సారయ్య, ఆవుల సదయ్య, కోలుగురి అనిల్, నీలం రవీందర్, పురాణం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

టీచర్లు, ఆయాల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం..!

ఎంఈఓ శ్రీనివాస్



జమ్మికుంటహుజురాబాద్, ప్రభాత వార్త: హుజురాబాద్ మండలంలోని నాలుగు ప్రభుత్వ పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులు ఏర్పాటు చేయడం జరిగిందని, వాటిలో పని చేయడానికి టీచర్లు, ఆయాల కోసం అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని హుజురాబాద్ ఎంఈఓ విడపు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ మండలం సింగాపూర్ ఎంపిపిఎస్, కాట్రపల్లి ఎంపి యుపిఎస్, ఇందిరానగర్ కొత్తపల్లి ఎంపి యుపిఎస్, ఇప్పల నర్సింగాపూర్ ఎంపి యుపిఎస్ లకు ప్రీ ప్రైమరీ పాఠశాలలు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఆయా పాఠశాలల్లో బోధకురాలుగా, ఆయాలుగా ఉద్యోగాలకు అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. దరఖాస్తులు ఐదవ తేది నుండి 8వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని, బోధకులకు గౌరవ వేతనం 8,000, ఆయాలకు 6,000, 18 సంవత్సరాల పై బడిన మహిళలు బోధకురాలుకైతే ఇంటర్మీడియట్ ఆయాలకు ఏడవ తరగతి ఎంఆర్సి లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. 9వ తేదిన మండల స్థాయి కమిటీ పరిశీలన అనంతరం జిల్లా కార్యాలయంకు సమర్పిస్తామని, స్థానికులకు ప్రాధాన్యత ఉంటుందని, ఆసక్తి కలిగిన, తగిన అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

స్కాలర్షిప్‌కు ఎంపికైన ఐదుగురు విద్యార్థులు

వీణవంక, ప్రభాత వార్త:

2005..26 విద్యా సంవత్సరానికి జాతీయ మెరిట్ స్కాలర్ కు నిర్వహించిన పరీక్షలో వీణవంక మండలము లోనీ ఎలబాక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు ఎంపికయ్యారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి వట్టిపల్లి పావని,స్కూల్ అసిస్టెంట్ కడవేరుగు సత్యం శుక్రవారం తెలిపారు.విద్యార్థుల ఎంపికకు ఉపాధ్యా యుల, విద్యార్థుల కఠోర శ్రమకు నిదర్శమని వారు అన్నారు.ఈ స్కాలర్ ఎంపికైన విద్యార్థులకు ఐదు సంవత్సరాల పాటు ఒక్కొక సంవత్సరానికి 12000 వేల చొప్పున కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని,ఎంపికైన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణినీచ్చిన ఉపాధ్యాయ బృందానికి మండల విద్యాధికారి ఎస్ శోభా రాణి,ప్రధానోపాధ్యాయురాలు గ్రామ సర్పంచ్ సరోజన రాజారాం తో వార్డ్ సభ్యులు,గ్రామస్థులు అభినందించారు.

ఎమ్మెల్యే సత్యంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ప్రధాన కార్యదర్శి

వీణవంక, ప్రభాత వార్త:



చొప్పదండి ఎమ్మెల్యే,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం జన్మదినాన్ని పురస్కరించుకొని మండలములోని కిష్టం పేట గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వావిలీల సత్యనారాయణ శుక్ర వారం మంత్రుల తో పాటు పలు ప్రారంభోత్సవాలకు విచేసిన ఎమ్మెల్యే సత్యం ను కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపాడు.

మొక్కలు నాటిన మహికో ప్రతినిధులు.

వీణవంక, ప్రభాత వార్త:



ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం వీణవంక మండలం లోని బేతిగల్ గ్రామములో పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా గ్రామస్థుల సమక్షంలో మహికో కంపెనీ ప్రతినిధులు మొక్కలు నాటారు.కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటడమే కాకుండా,వాటిని పరిరక్షించుకునేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.మొక్కలు పెరిగి పెద్దవైన తర్వాత భావి తరాలకు స్వచ్ఛమైన గాలి,వాతావరణ సమతుల్యాన్ని అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మాహికో కంపెనీ టి పి ఎం దేవేందర్,ఆర్గనైజర్ అమరేందర్ రెడ్డి,సూపర్వైజర్ రజనీకాంత్ ,గ్రామస్థులు పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత

చైర్ పర్సన్ సుహాసిని



జమ్మికుంటహుజురాబాద్, ప్రభాత వార్త: మొక్కలను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని అన్నారు. శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో ఆమె మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కలు నాటడం, పర్యావరణాన్ని కాపాడటం మన విధి అని, భవిష్యత్తు తరాలకు అదే మనం ఇచ్చే గొప్ప నిధి అని అన్నారు. 17వ వార్డు కౌన్సిలర్ ఎండి. ఖాలిక్ హుస్సేన్ మాట్లాడుతూ మొక్కలు నాటే కార్యక్రమం మొక్కుబడిగా కాకుండా బాధ్యతగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ బి. కిషన్, ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ పోలు వినయ్, రాజయ్య, సాయి, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి పరిరక్షణే జీవకోటి ప్రాణ రక్ష

ఎన్ టి పి సి ,ప్రభాతవార్త:



ప్రకృతిని సంరక్షించడం ద్వారా మాత్రమే భావితరాలకు సురక్షితమైన భవిష్యత్తును అందించగలమని విశ్వభారతి విద్యాసంస్థల వ్యవస్థాపక చైర్మన్ బంధారపు యాదగిరి గౌడ్ పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ గాంధీ స్మారక నిధి, నేషనల్ యూత్ ప్రాజెక్ట్, నిఫా, ఏక్తా పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో జ్యోతినగర్ ఎన్టీపీసీలోని విశ్వభారతి విద్యాసంస్థల ప్రాంగణంలో శుక్రవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బంధారపు యాదగిరి గౌడ్ మాట్లాడుతూ, పెరుగుతున్న కాలుష్యం, అటవీ నిర్మూలన, సహజ వనరుల దుర్వినియోగం కారణంగా పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు. భూమిపై ఉష్ణోగ్రతలు పెరగడం, వాతావరణ మార్పులు, జీవవైవిధ్యం క్షీణించడం వంటి పరిణామాలు మానవాళికి తీవ్ర హెచ్చరికలుగా మారాయని పేర్కొన్నారు.ప్రకృతి విధ్వంసం వల్ల కేవలం మనుషులే కాకుండా పశుపక్ష్యాదులు, వన్యప్రాణులు కూడా మనుగడ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయని తెలిపారు. అడవులు క్షీ ణించడంతో వన్యప్రాణులు గ్రామాలు, పట్టణాల్లోకి వస్తున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయని, ఇది ప్రకృతి సమతుల్యత దెబ్బతిన్నదానికి నిదర్శనమని అన్నారు. మనిషి స్వార్థపూరిత చర్యలతో ప్రకృతి సంపదను నాశనం చేస్తుండటం ఆందోళనకరమని పేర్కొన్నారు.పర్యావరణ పరిరక్షణను ప్రతి కుటుంబం తమ బాధ్యతగా స్వీకరించాలని, ప్రతి ఇంటి వద్ద కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని ఆయన పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని పెంచి పెద్ద చెట్లుగా తీర్చిదిద్దినప్పుడే పర్యావరణ పరిరక్షణకు నిజమైన అర్థం ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బంధారపు తిరుపతి గౌడ్, ప్రిన్సిపాల్ బంధారపు ప్రవీణ్ కుమార్ గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం పాల్గొన్న వారికి పర్యావరణ అవగాహనకు సంబంధించిన పుస్తకాలు, మొక్కలను పంపిణీ చేశారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి పచ్చదన పరిరక్షణకు సంకల్పం వ్యక్తం చేశారు. విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే ప్రేరణాత్మక గీతాలను కూడా నేర్పించారు.ప్రకృతిని కాపాడితేనే జీవకోటి మనుగడ సాధ్యమనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థులు, ఉపాధ్యాయుల్లో పర్యావరణ చైతన్యాన్ని పెంపొందించింది.

కొడిమ్యాలలో ఎమ్మెల్యే సత్యం జన్మదిన వేడుకలు

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ, చొప్పదండి నియోజకవర్గ అభివృద్ధిలో తనదైన ముద్ర వేస్తున్న ఎమ్మెల్యే సత్యం మరింత కాలం ప్రజాసేవ చేయాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్పంచ్ ల ఫోరమ్ ఉపాధ్యక్షులు గడ్డం జీవన్ రెడ్డి, మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు కడారి మల్లేశం, వ్యవసాయ మార్కెట్ ఉపాధ్యక్షులు కొండూరి రాజేష్, సర్పంచ్ లు నేరెళ్ల మహేష్, శ్రీనివాస్ రెడ్డి, అంజయ్య, పీట్ల శేఖర్, వినోద్, శ్రీకాంత్, భరత్ , ఉపసర్పంచ్ గుర్రం నర్సయ్య, శ్రీనివాస్ రెడ్డి, హుస్సేన్, మ్యాకల మల్లేశం, జమాల్పురి రాజేందర్, నసిరోద్దీన్, గాజుల అజయ్, పర్లపల్లి ప్రసాద్, రాఘవరెడ్డి, మల్లారపు రమేష్, లింగాల అజయ్, ప్రసాద్, బొక్కెన కిషన్, రాజమల్లు, గుర్రం ప్రవీణ్, నర్సయ్య, గౌతమ్ రెడ్డి, మంద శ్రీను, తదితర నాయకులు పాల్గొన్నారు.



రాష్ట్ర స్థాయి యూత్ బాస్కెట్ బాల్ పోటీలకు జగిత్యాల క్రీడాకారులు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త..



భూపాలపల్లిలో ఈ నెల 5 నుండి 7 వరకు జరిగే రాష్ట్ర స్థాయి యూత్ బాస్కెట్ బాల్ పోటీలకు జగిత్యాల కు చెందిన బాలికల విభాగంలో సుధాన్వి, సంజన, సహస్ర,హారిక, శైలజ, లు. బాలుర విభాగంలో అక్షి త్ సాయి శ్రీగ్నేష్,హేమంత్,లు ఎంపికైనట్లు రాష్ట్ర బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు డాక్టర్ వేణుగోపాల్రెడ్డి, తెలిపారు.వీరు ఇటీవల ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి ఎంపిక పోటీలలో ప్రతిభా కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన క్రీడా కారులను కౌన్సిలర్ అరవ లక్షీ ్మ, పిడి లు, సీనియర్ క్రీడాకారులు అభినందించారు.

లక్ష్మీపూర్‌లో ఘనంగా గ్రామసభ

స్వచ్ఛ గావ్- సురక్షి త జలవాయు'కు శ్రీకారం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ లక్షీ ్మపూర్ గ్రామంలో స్వచ్ఛ గావ్-సురక్షి త జలవాయు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా గ్రామసభ నిర్వహించారు.గ్రామ ప్రథమ పౌరులు, సర్పంచ్ అధ్యక్షతన జరిగిన ఈ సభకు గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు,వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు,ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ఈ సందర్భంగా సభను ఉద్దేశించి అధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ గ్రామాన్ని పచ్చదనం,పరిశుభ్రతతో ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.ప్లాస్టిక్ రహిత గ్రామంగా మార్చడంతో పాటు,తడి పొడి చెత్తను వేరుచేసి పంచాయతీ సిబ్బందికి అందించాలని కోరారు. భూగర్భ జలాలు పెంపొందించేందుకు ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని,వరిసరాల పరిశుభ్రతతోనే అంటువ్యాధులకు అడ్డుకట్ట వేయవచ్చని స్పష్టం చేశారు.ఈ సభలో రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ ఉమాసాగర్ పాల్గొని గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణ,చట్టాలపై అవగాహన కల్పించారు.మండల పరిషత్ అధికారి పంచాయతీ నిధుల వినియోగం,స్వచ్ఛత పనుల పురోగతిని వివరించగా,వ్యవసాయ విస్తరణాధికారి ప్రస్తుత వాతావరణ మార్పులకు అనుగుణంగా రైతులు అనుసరించాల్సిన ఆధునిక సాగు పద్ధతులు,లాభసాటి పంటల గురించి రైతులకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు,స్థానిక ప్రజాప్రతినిధులు,పెద్ద సంఖ్యలో రైతులు,స్వశక్తి సంఘాల మహిళలు,ఆశా అంగన్‌వాడీ కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.గ్రామాభివృద్ధికి శ్రమించి లక్ష్మీపూర్‌ను అగ్రగామిగా నిలుపుతామని ఈ సందర్భంగా గ్రామస్తులు తీర్మానించారు.

పల్లెల్లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

మానకొండూర్,ప్రభాతవార్త :

మానకొండూరు మండలంలోని వివిధ గ్రామాలలో శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆయా గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచుల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ మొక్కను నాటాలని నాటిన మొక్కను సంరక్షించాలని తెలిపారు. పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు మండల సర్పంచ్ల పోరం అధ్యక్షుడు పెంచాల కిషన్ రావు, మద్దికుంట సర్పంచ్ బుర్ర శ్రీధర్ గౌడ్, ఎడ్ల సత్యనారాయణ, పాడల సత్యనారాయణ, పార్నంది కిషన్, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు మండల అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

వైద్యుల బదిలీల్లో జీవో 38 అమలు చేయాలి

ప్రభుత్వ వైద్యుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:

వైద్యుల బదిలీల ప్రక్రియలో ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం. 38లో పేర్కొన్న నిబంధనలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం (టీజీజీడీఏ) జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన టీజీజీడీఏ సమావేశంలో ఆయన మాట్లాడుతూ,ఒక రోజు నిరసన తెలుపుతూ వైద్యసేవలు అందించామని, ప్రస్తుతం కొనసాగుతున్న బదిలీల ప్రక్రియలో పారదర్శకత లోపిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. జీవో 38లో పొందుపరిచిన అన్ని ప్రమాణాలను కచ్చితంగా అమలు చేస్తూ వైద్యులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.ముఖ్యంగా భార్యాభర్తలు ఒకే ప్రాంతంలో లేదా సమీప ప్రాంతాల్లో విధులు నిర్వహించేలా కల్పించే స్పౌస్ ప్రాధాన్యతతో పాటు ఇతర ప్రత్యేక ప్రాధాన్యతా ప్రమాణాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని ఆయన సూచించారు. వైద్యులు సమర్పించిన వినతిపత్రాలను పరిశీలించి అర్హులైన వారికి తక్షణమే బదిలీలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే ప్రభుత్వం గుర్తింపు పొందిన తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం నాయకులకు బదిలీల నుంచి మినహాయింపు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. జీవో 38 నిబంధనలను పూర్తిస్థాయిలో అమలు చేసే వరకు రాష్ట్ర సంఘం పదాధికారులు ఎవరూ బదిలీలకు సంబంధించిన ఆప్షన్ ఫారాలను సమర్పించవద్దని సమావేశంలో తీర్మానించినట్లు వెల్లడించారు.వైద్యుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని, అవసరమైతే వైద్యసేవలను నిలిపివేసేందుకు కూడా వెనుకాడబోమని డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి హెచ్చరించారు.ఈ సమావేశంలో టీజీజీడీఏ జిల్లా కోశాధికారి డాక్టర్ జి. నవీన్‌తో పాటు టీవీవీపీ, మెడికల్ కాలేజీ, డైరెక్టర్ ఆఫ్ హెల్త్ పరిధిలోని వైద్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ స్కూల్ విద్యార్థులు

'ఎన్ఎమ్ఎమ్ఎస్'కు తుంగూరు పాఠశాల నుండి ఇద్దరి ఎంపిక

బీర్ పూర్ ప్రభాత వార్త



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తుంగూరు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా రాణిస్తున్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు సరైన మార్గదర్శకత్వం లభిస్తే విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించగలరని తుంగూరు జడ్పీహెచ్ఎస్ మరోసారి నిరూపించింది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ 2025) ఫలితాలలో ఈ పాఠశాలకు చెందిన బేరా మోక్షగ్న, అట్కాపురం అంజలి అనే ఇద్దరు విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి స్కాలర్‌షిప్‌కు ఎంపికయ్యారు. వీరికి 9వ తరగతి నుండి ఇంటర్ వరకు నాలుగేళ్ల పాటు ఏడాదికి 12 వేల చొప్పున (మొత్తం 48, వేలు) ఆర్థిక సహాయం అందుతుంది. గ్రామీణ ప్రాంత విద్యార్థుల ఉన్నత చదువులకు ఈ ఆర్థిక భరోసా ఎంతో ఊతాన్ని ఇస్తుందని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.సాధారణ బోధనతో పాటు, విద్యార్థులను ఈ పోటీ పరీక్షకు సిద్ధం చేయడంలో ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం చేసిన కృషి అమోఘం. వారు పరీక్షా సరళిపై ప్రత్యేక శిక్షణ ఇచ్చి విద్యార్థులను నిరంతరం ప్రోత్సహించారు. దీనికి తోడు, తుంగూరు గ్రామానికి చెందిన యువకుడు నురా వినోద్ విద్యార్థులకు ఉచితంగా స్టడీ గైడ్స్ అందజేసి వారి విజయానికి తన వంతు సహకారం అందించారు. ఇలాంటి యువకుల ప్రోత్సాహం ఉంటే విద్యార్థులు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఉపాధ్యాయులు ఈ సందర్భంగా కొనియాడారు.జాతీయ స్థాయి స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను గ్రామ సర్పంచ్ రాజగోపాల్ రావు, హెచ్ఎం భాస్కర్ రెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం పాఠశాలలో ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల కఠోర శ్రమ, తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల సమర్థవంతమైన మార్గదర్శకత్వం కలిసికట్టుగా పనిచేయడం వల్లే ఈ అరుదైన విజయం సాధ్యమైందని సర్పంచ్ మరియు హెచ్ఎం పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో తుంగూరు పాఠశాల నుండి మరిన్ని విజయాలు సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దుతామని పాఠశాల ఉపాధ్యాయులు ధీమా వ్యక్తం చేశారు.

ఇందిరమ్మ ఇంటి పథకంతో పేదల సొంతింటి కల నెరవేరుస్తున్న ప్రజా ప్రభుత్వం



ముత్తారం, ప్రభాతవార్త: ఇందిరమ్మ ఇంటి పథకంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదల సొంతింటి కల నెరవేరుస్తుందని మాజీ జడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు అన్నారు. ముత్తారం మండల కేంద్రంలో గుడికందుల అంజలి రాజు ఇందిరమ్మ ఇంటి భూమి పూజా, దర్వాజ ఎత్తే కార్యక్రమాన్ని శుక్రవారం జరిగింది. ఈ వేడుకలో మాజీ జడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు పద్మ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి శ్రీధర్‌బాబు నాయకత్వంలో మంథని నియోజక వర్గంలోని ప్రతి అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇంటి పథకాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ బొల్లినేని బుచ్చం రావు, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షుడు కోల విజయ్, వార్డు సభ్యుడు కుక్కల చందు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ చారి, అల్లం రాజేశం తదితరులు పాల్గొన్నారు.

ప్రీ ప్రైమరీ పోస్టుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

మంథని ప్రభాతవార్త:

మంథని మండలంలో ఎంపీపీఎస్ గౌతమి నగర్ పాఠశాలకు ఇటీవల మంజూరైన ప్రీ ప్రైమరీ తరగతులకు గాను ఆయాలు మరియు ఇన్స్ ట్రక్టర్ పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి దాసరి లక్షి మ్మ తెలిపారు. పది నెలల గౌరవ వేతనం లభించే ఈ పోస్టులలో ఇన్స్ ట్రక్టర్ పోస్టుకు ఇంటర్మీడియట్ లేదా తత్సమాన విద్యార్హత మరియు ఆయా పోస్ట్ కు ఏడవ తరగతి అర్హతగా ఉంటుందని, వీటికి 18 నుండి 44 సంవత్సరాల వయసు ఉన్నవారు అర్హులని, ప్రభుత్వ నిబంధనల మేరకు వివిధ సామాజిక వర్గాలకు వయసు సడలింపు ఉంటుందని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఇట్టి పోస్టులకు తమ దరఖాస్తులను జెడ్పిహెచ్ ఎస్ (బాయ్స్)మంథని పాఠశాల యందు ఈనెల 9వ తేదీలోగా సమర్పించాలని పేర్కొన్నారు.

అంగన్వాడి విద్యార్థులకు దుస్తులు పంపిణీ

మంథని ప్రభాతవార్త:



మంథని పట్టణంలోని 10,11, 16వ అంగన్వాడి కేంద్రంలో ని విద్యార్థులకు శుక్రవారం మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ దుస్తులు పంపిణీ చేశారు.అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు చిన్నారులు వచ్చే విధంగా సిబ్బంది కృషి చేయాలన్నారు. చిన్నారులు ఎదుగుదలకు అవసరమైన పౌష్టికాహారాన్ని అందించే అంగన్వాడి కేంద్రాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పెంటరి రాజు ,ఎల్లెంకి వంశీధర్, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

చేస్తున్నారు.

అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య

రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం చందనాపూర్ గ్రామానికి చెందిన పొన్నం సారయ్య గౌడ్(55) సంవత్సరాలు అనే కౌలు రైతు శుక్రవారం ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య పాల్పడ్డాడు. మృతుడు సారయ్య తనకున్న కొద్ది పొలంతో పాటు ఇతరుల పొలాలు కౌలుకు తీసుకొని వ్యవసాయం సాగు చేసుకుంటూ ఉండేవాడు. ఆశించిన పంట దిగుబడి రాకపోగా తెచ్చిన అప్పులు పెరిగిపోవడంతో బాధపడుతూ ఉండేవాడు, ఇంట్లో తన భార్య ఉపాధి పనులకు వెళ్లడంతో ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతునికి భార్య ముగ్గురు కుమారులు కాగా కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. అప్పుల బాధతో మృతి చెందిన కౌలు రైతు సారయ్య గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని గ్రామ సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్, గ్రామస్తులు కోరుతున్నారు.

వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్

మంథని ప్రభాతవార్త:



మంథని మున్సిపాలిటీ పరిధిలోని పోచమ్మవాడలో అమృత్ 2.0 నిధులతో నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆయన వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సంబంధిత అధికారులు మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్ పబ్లిక్ హెల్త్ డిపార్ట్‌మెంట్ ఈఈ సంపత్ రావు , డీఈఈ నరసింహ స్వామి, మంథని ఎంఏఈ మోనిక నిర్మాణ స్థలానికి తీసుకువచ్చి పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే రెండు రోజులలో నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు నీటి కొరత లేకుండా చూడటం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. మంథని ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు మున్సిపాలిటీ కట్టుబడి ఉందని, వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.అలాగే మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో మంథని పట్టణంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, మంథనిని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తాం

మంథని మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్

మంథని ప్రభాతవార్త :



మంథని మున్సిపల్ పరిధిలోని ప్రజల సమస్యల పరిష్కారం కోసం మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో తాము నిరంతరం కృషి చేస్తామని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీలో పరిధి లోని 1, 2, 3 వార్డుల వార్డు సభ నిర్వహించారు. మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఘన వ్యర్థాల (చెత్త) నిర్వహణ నియమాలు, ఇంకుడు గుంతల నిర్మాణం, రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మొక్కల పెంపకం ద్వారా పర్యావరణ పరిరక్షణ, త్రాగునీటి నిర్వహణ, మత్తు పదార్థాల నివారణ, రోడ్లు మరియు వీధి దీపాల నిర్వహణ తదితర అంశాలపై వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు.అనంతరం వార్డు ప్రజల సమస్యలను తెలుసుకొని వారి నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం అని పురస్కరించుకొని కళాశాల మైదానంలో ఆయన మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ పాలకవర్గ సభ్యులు కుర్ర లింగయ్య, నూకల కమల్, మద్దికట్ల స్రవంతి, లైశెట్టి రజిత, పెంటరి రాజేందర్, ఎల్లెంకి వంశీధర్, తానిల్దార్ అరిఫోద్దిన్, ఏఎస్ఐ మల్లయ్య,మెప్మా సి ఓ లావణ్య, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చీకురాయి క్లస్టర్ ఎఈఓ బదిలీ

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:

పెద్దపల్లి మండలం చీకురాయి రైతు వేదిక క్లస్టర్ పరిధి వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) తాళ్లపల్లి వినయ్ కుమార్ బదిలీ అయ్యారు. ప్రస్తుత సాధారణ బదిలీల్లో భాగంగా ఆయన పాలితం క్లస్టర్‌కు ఏఈఓగా బదిలీపై వెళ్లారు. గత 8 సంవత్సరాల పాటు ఇక్కడ ఆయన ఏఈఓగా విధులు నిర్వహించారు. తనకు సహకరించిన ప్రజాప్రతినిధులు, అధికారులకు, రైతులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఆదర్శ పాఠశాల విద్యార్థులకు జాతీయ ఉపకార వేతనాలు

తెలంగాణ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కేసరి సంతోష్ కుమార్

ముత్తారం, ప్రభాతవార్త:

ఆదర్శ పాఠశాల విద్యార్థులకు జాతీయ ఉపకార వేతనాలు అందనున్నాయని తెలంగాణ ఆదర్శ పాఠశాల టీజీఎంఎస్ ప్రిన్సిపాల్ కేసరి సంతోష్ కుమార్ తెలిపారు. ముత్తారం మండల కేంద్రంలోని దర్యాపూర్ తెలంగాణ ఆదర్శ పాఠశాల నుండి లద్నాపూర్ కు చెందిన చిప్ప విజ్ఞ సాయి, గాజుల పల్లి కి చెందిన వేల్పుల శ్రీనిధి కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎనఎంఎంఎస్ జాతీయ స్థాయి స్కాలర్షిప్‌కు ఎంపిక అయ్యారు. 2025 నవంబర్ నెలలో జరిగిన పరీక్షల ఫలితాలు విడుదల కావడంతో 8వ తరగతి విద్యార్థులు జాతీయ ఉపకార వేతన పరీక్షలలో మంచి ప్రతిభ కనబరిచి ఎంపికైనట్లు వివరించారు. తెలంగాణ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే ప్రతిభ గల విద్యార్థులను మరింత ప్రోత్సహించే ఉద్దేశ్యంతో కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ వారు ఎంపికైన విద్యార్థులకు ప్రతి సంవత్సరం 12000 ఉపకార వేతనం విద్యార్థుల ఇంటర్ వరకు అందజేస్తారని చెప్పారు. దర్యాపూర్ ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఎంపిక కావడం పట్ల ఎంపీడీఓ సురేష్, ఎంఈఓ హరిప్రసాద్, దర్యాపూర్ సర్పంచ్ రాపెల్లి రాజయ్య, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

ఎంపీడీవో శైలజ రాణి

రామగిరి ప్రభాతవార్త



పర్యావరణం సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీడీవో శైలజా రాణి అన్నారు. రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గ్రామసభ నిర్వహించ గా ముఖ్యఅతిథిగా ఎంపీడీవో శైలజ రాణి హాజరై మొక్కలు నాటారు. ఏక్ పెడ్ మాకే నామ్ కార్యక్రమం కింద అన్ని గ్రామ పంచాయతీలలో తల్లి పేరు మీద ఆయా గ్రామ సర్పంచులు, మరియు హాజరైన అధికారులు మొక్కలు నాటి పర్యావరణం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వాతావరణ మార్పులు పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టేందుకు చెట్ల పెంపకం ఎంతో అవసరమని ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందేశాన్ని గ్రామ ప్రజలకు చేరవేస్తూ భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణనని అందించేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడేందుకు అందరు బాగా స్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీడి సత్యనారాయణ , ఎంపీఓ సమ్మిరెడ్డి, ఏపీఎం పద్మ , సర్పంచులు పుల్లేల భాగ్యలక్షి మ్మ కొమురయ్య, పల్లె ప్రతిమ పివి రావు, కొండవేన దివ్య సుధాకర్, సుంకరి. మహేందర్, కొండ మంజుల శ్రీనివాస్, చిందం మహేష్ ,మంతెన చంటి, వనం రామచంద్రరావు , ఇల్లందుల సంజీవ్, రోడ్డ మోనిక కుమార్, కన్నూరి రవీందర్, ముస్కుల నరేందర్ రెడ్డి, తాండ్ర యమున శ్రీనివాస్, వీరగోని రమాదేవి శ్రీనివాస్, ఉప సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సత్యనారాయణ ను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణ వాణినగర్ కి చెందిన రాపర్తి సత్యనారాయణ హైదరాబాద్ లో ఏఐజి హాస్పిటల్ లో అనారోగ్యం తో చికిత్స పొందుతూ ఉండగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని సంబంధిత వైద్యులను అడిగి తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదులతో కలిసి ఆయన మొక్కలు నాటారు. అనంతరం జడ్జి మాట్లాడుతూ పర్యావరణం మానవాళికి లభించిన అమూల్యమైన సంపద అని, దానిని భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రకృతిని కాపాడితే అది మనల్ని కాపాడుతుందని, సహజ వనరులను సంరక్షి ంచి భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వోడ్నాల రవీందర్, ప్రధాన కార్యదర్శి ఆవునూరి సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ ఆవుల శివకృష్ణ, ఏజీపీ దూడం ఆంజనేయులు, న్యాయవాదులు మాడూరి ఆంజనేయులు, పడాల శ్రీరాములు, జోగుల రమేష్, పెగడ శ్యాంసుందర్, సామల రాజేంద్రప్రసాద్, గుడ్ల వెంకటేష్, మల్యాల కరుణాకర్, ఆకారపు రామకృష్ణారెడ్డి, మాదూరి పృథ్వీ, గండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉప సర్పంచ్ సంఘం రాష్ట్ర అధ్యక్షునికి సన్మానం

కాల్వశ్రీరాంపూర్. .ప్రభాత వార్త:



ఉప సర్పంచ్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొట్ల కార్తిక్ కాల్వ శ్రీరాంపూర్ కు రాగ శుక్రవారం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, ఏఎంసీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డిలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వేణసదయ్య, ఉప సర్పంచ్లు గోలి సుధాకర్, మెడి ఆశోక్ గౌడ్, ధర్మల రవి, ఆముదాల స్వామి ,అనిల్ ,ఏఎంసీ వైస్ చైర్మన్ రాజమల్లు, మాజీ సర్పంచ్ మాదాసు సతీష్ తదితరులు ఉన్నారు.

కరెంట్ స్తంబానికి ఉరివేసుకొని ఆత్మహత్య

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

గోదావరిఖని జవహర్ నగర్‌లోని నవోదయ కాలనీకి చెందిన మామిడి రవీందర్ (45) కరెంట్ స్తంబానికి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడట్లు గోదావరిఖని వన్‌టౌన్ ఓలీసులు తెలిపారు. ఆటో నడుపుకుంటూ జీవిస్తున్న రవీందర్ గత కొద్ది కాలముగా తాగుడుకు బానిసై ఇంట్లో తరచూ గొడవ పడుతూ డబ్బుల కోసం భార్యతో, కొడుకుతో గొడవ పడుతూ ఉండేవాడు. శుక్రవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో బాగా తాగి వచ్చి ఆటో రిపేరు కొరకు డబ్బులు కావాలని ఇంట్లో గొడవపడి బయటికి వెళ్లిపోయాడు. స్నేహితుడు సాగర్ల కార్తీక్ ఫోన్ ద్వారా మామిడి రవీందర్ జవహర్లాల్ నెహ్రూ స్టేడియం కమాన్ పక్కన గల కరెంటు స్తంభానికి ఉరివేసుకొని ఉన్నాడని తెలుపగా వెంటనే అక్కడి చేరుకున్న కుమారుడు మామిడి శ్రావణ్ కుమార్ చూసి దింపగా చనిపోయి ఉన్నాడు. కొడుకు శ్రావణ్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పారిశుద్ధ్య కార్మికులకు పండ్ల పంపిణీ

గోదావరిఖని, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ బోర్డు మాజీ చైర్మన్, ఆర్యవైశ్య ప్రముఖుడు కోలేటి దామోదర్ జన్మదిన వేడుకలను శుక్రవారం స్థానిక 8 వ కాలనీ షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు పండ్లను పంపిణీ చేశారు. సమాజ సేవా కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో అనంతుల రాజు, చిట్టుమల్ల రాజేందర్, రాచర్ల సత్యనారాయణ, చిట్టుమల్ల వినయ్, కోలేటి సంపత్, సంకిస సంపత్ కుమార్, కైలాస సాంబమూర్తి, చిట్టుమల్ల సాయి మణిదీప్, సంకిస సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుని బాధ్యత

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం తేలుకుంట గ్రామంలో పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుని బాధ్యత అని గ్రామ ఉపసర్పంచ్ దావు సంపత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గ్రామంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ సంపత్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి సమతుల్యతను కాపాడటానికి చెట్ల పెంపకం, ప్లాస్టిక్ వినియోగ నియంత్రణ, నీటి సంరక్షణ, పర్యావరణహిత జీవన విధానాలను అలవర్చుకోవడం ఎంతో అవసరమని సూచించారు. పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులు, అటవీ నిర్మూలన వంటి తీవ్రమైన సమస్యలను ఎదుర్కోవడానికి సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రకృతి ఉపద్రవాలు ఏవి వచ్చినా ఎదుర్కొనే విధంగా మనమందరం సిద్ధంగా ఉండాలని హితవు పలికారు. కేవలం మొక్కలను నాటడమే కాకుండా వాటిని రక్షించి సంరక్షించడం కూడా మన అందరి కనీస బాధ్యతని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు, పంచాయతీ కార్యదర్శి సతీష్, మహిళలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉప సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర అధ్యక్షులు

ఓదెల,ప్రభాతవార్త:



ఓదెల మండలం మడక గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన ఉప సర్పంచ్ కొట నిరంజన్ రెడ్డి ఇంటికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి ఇద్దరు చిన్నపిల్లలకి ఉప సర్పంచ్ అందరం కలిసి కుటుంబానికి అండగా ఉంటామని భరోసాగా నిలుస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నా ఉప సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బోట్ల కార్తీక్ నిరంజన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆవల ప్రసాద్, పిఎసిఎస్ చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి , పెద్దపల్లి జిల్లా వైస్ ప్రెసిడెంట్ మేడి ఆశోక్ , కాల్వ శ్రీరాంపూర్ మండల ఫోరం అధ్యక్షుడు గోలి సుధాకర్ , వివిధ గ్రామాల ఉపసర్పంచ్ లు, ప్రవీణ్, అనిల్, రవి, హరీష్, స్వామి, తదితరు పాల్గొన్నారు.

ఘనంగా వీడ్కోలు సమావేశం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ సర్వీస్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక జిల్లా కేంద్రంలో బదిలీపై వెళుతున్న, కొత్తగా విధుల్లో చేరిన పశువైద్యాధికారుల ఆత్మీయ వీడ్కోలు, స్వాగత సభ అత్యంత వైభవంగా జరిగింది. ఇటీవల జరిగిన సాధారణ బదిలీలలో భాగంగా జిల్లా నుండి ఇతర జిల్లాలకు బదిలీ అయిన పశువైద్యులకు సాదర వీడ్కోలు పలుకుతూ, నూతనంగా జిల్లాకు బదిలీపై వచ్చిన అసిస్టెంట్ డైరెక్టర్లు, వెటర్నరీ వైద్యులకు అసోసియేషన్ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ బి. ప్రకాష్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి డాక్టర్ ఆడెపు భాస్కర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ డాక్టర్ కిషోర్, రాష్ట్ర వెటర్నరీ డాక్టర్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు డాక్టర్ బద్దం రాజేందర్ రెడ్డి హాజరయ్యారు. జిల్లా వెటర్నరీ డాక్టర్ల అసోసియేషన్ అధ్యక్షురాలు డాక్టర్ కొమ్మెర మనీషా పటేల్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ గొల్లె ఆశోక్ ల సారథ్యంలో జరిగిన ఈ సభలో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు డాక్టర్ డి. హిమజ, డాక్టర్ సునీల్, డాక్టర్ రాకేష్ తో పాటు జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన పశువైద్యాధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జేబీసీసీఐని వెంటనే ఏర్పాటు చేయాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:

కోల్ ఇండియా పరిధిలో కార్మికుల వేతన సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలంటే జాయింట్ బైపార్టైట్ కమిటీ ఫర్ కోల్ ఇండస్ట్రీ (జేబీసీసీఐ)ను తక్షణమే ఏర్పాటు చేయాలని భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) జాతీయ నాయకుడు కొత్తకాపు లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. కోల్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో శుక్రవారం కోల్‌కతాలో జరిగిన అపెక్స్ జాయింట్ కన్సల్టేటివ్ కమిటీ (అపెక్స్ జేసీసీ) సమావేశంలో ఆయన ఈ అంశాన్ని యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు. కార్మికుల వేతన ఒప్పంద చర్చలు ఆలస్యం కాకుండా ఉండాలంటే ముందుగా జేబీసీసీఐ ఏర్పాటు అవసరమని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కొత్త లేబర్ కోడ్స్ అమలులో కోల్ ఇండియా యాజమాన్యం ప్రదర్శిస్తున్న అత్యవసర ధోరణిని ఆయన వ్యతిరేకించారు. కార్మికుల హక్కులు, సంక్షేమం, ఉద్యోగ భద్రతకు సంబంధించిన అంశాలపై కార్మిక సంఘాలతో సమగ్ర చర్చలు జరపకుండా లేబర్ కోడ్స్ అమలు చేయడం సమంజసం కాదన్నారు. ఈ అంశంలో సమావేశానికి హాజరైన ఇతర జాతీయ కార్మిక సంఘాల ప్రతినిధులు కూడా తమ అభిప్రాయాలను వ్యక్తం చేసి యాజమాన్యం వైఖరిపై అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఇతర ప్రభుత్వ రంగ సంస్థలు సైతం లేబర్ కోడ్స్ అమలులో తొందరపడడం లేదని, కోల్ ఇండియా కూడా అన్ని వర్గాలతో సంప్రదింపులు పూర్తి చేసిన తరువాతే తదుపరి చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో లేబర్ కోడ్స్‌కు సంబంధించిన పలు అంశాలపై యాజమాన్యం, కార్మిక సంఘాల ప్రతినిధుల మధ్య విస్తృత చర్చలు జరిగినట్లు తెలిపారు. కార్మికుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని నిర్ణయాలు తీసుకోవాలని, పరిశ్రమ అభివృద్ధి-కార్మిక సంక్షేమం రెండూ సమానంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ వివరాలను సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్) అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య ఒక ప్రకటనలో వెల్లడించారు.

నగర నీటి అవసరాలపై ఫోకస్

కొత్త జలాశయాల నిర్మాణానికి స్థలాల పరిశీలన చేసిన మేయర్ మహంకాళి స్వామి

గోదావరిఖని ,ప్రభాతవార్త:

నగరంలో తాగునీటి సరఫరాను మరింత పటిష్టం చేసేందుకు చేపట్టనున్న కొత్త ఉపరితల జలాశయాల (ఓహెచ్ఎస్ఆర్) నిర్మాణ పనులకు సంబంధించి నగర మేయర్ మహంకాళి స్వామి శుక్రవారం విస్తృత స్థాయి స్థల పరిశీలన నిర్వహించారు. మునిసిపల్, పబ్లిక్ హెల్త్ ఇంజినీరింగ్ శాఖల అధికారులతో కలిసి వివిధ ప్రాంతాలను సందర్శించి, జలాశయాల నిర్మాణానికి అనుకూలమైన స్థలాలను పరిశీలించారు. సి.ఎస్.పి కాలనీ, నర్సింగ్ కళాశాల పరిసరాలు, సప్తగిరి కాలనీ, రమేష్‌నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించిన మేయర్, ఆయా ప్రాంతాల్లో నీటి అవసరాలు, జనాభా పెరుగుదల, భవిష్యత్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని అధికారులతో చర్చించారు. నగరంలోని అన్ని ప్రాంతాలకు సమానంగా, నిరంతరాయంగా తాగునీరు అందేలా మెలిక వసతులను అభివృద్ధి చేయాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడం ద్వారా సరఫరా వ్యవస్థపై ఒత్తిడి తగ్గడంతో పాటు భవిష్యత్ అవసరాలను సమర్థవంతంగా ఎదుర్కొనే అవకాశం ఉంటుందని మేయర్ అభిప్రాయపడ్డారు. స్థల పరిశీలన అనంతరం సాంకేతిక అంశాలపై నివేదికలు సిద్ధం చేసి తదుపరి చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇటీవల బాధ్యతలు చేపట్టిన సూపరింటెండింగ్ ఇంజినీర్ గంగాధర్, పబ్లిక్ హెల్త్ ఈఈ సంపత్ కుమార్, డీఈ కుమారస్వామి, ఏఈ మనోజ్, నగరపాలక సంస్థ ఏఈ మీర్, ఏసీపీ శ్రీహరి, టీపీఎస్ నవీన్ తదితర అధికారులు పాల్గొన్నారు. నగర విస్తరణకు అనుగుణంగా తాగునీటి మెలిక సదుపాయాల అభివృద్ధిపై నగర పాలక సంస్థ ప్రత్యేక దృష్టి సారిస్తున్న నేపథ్యంలో ఈ స్థల పరిశీలనకు ప్రాధాన్యత ఏర్పడింది.

పీసీసీ అధ్యక్షున్ని సన్మానించిన సీనియర్ కాంగ్రెస్ నేత కోటి

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త: కరీంనగర్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరైన టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ గౌడ్, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూర్ శాసనసభ్యులు సత్యనారాయణ, హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్ బాబు లకు స్వాగతం పలికి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీల అభివృద్ధికి నిధులు సమకూర్చి, అభివృద్ధికి కృషి చేయాలని కోరగా, వారు సానుకూలంగా స్పందించినట్లు కోటి తెలిపారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.